నవతెలంగాణ

1

సమగ్ర తెలుగు దినపత్రిక

జయశంకర్

ములుగు - భూపాలపల్లి

ఆదివారం | అక్టోబర్ 08 ,2023 | www.navatelangana.com

బీఆర్ఎస్‌లో చేరిన చెల్పూర్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు

నవతెలంగాణ-గణపురం



గణపురం మండలం చెల్పూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జెట్టి కనక రాజు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి శనివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి సమక్షంలో భార త రాష్ట్ర సమితిలో చేరారు. ఈ మేరకు ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో నాయకులు, తది తరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

నవతెలంగాణ-గణపురం



గణపురం మండలం సీతారాంపూర్ గ్రామానికి చెందిన ఓర్సు ప్రశాంత్‌కు శనివారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మి నరసింహారావు పంపిణీ చేశారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి ఆదేశాల మేరకు బాధితుడు ప్రశాంత్‌కు రూ.46000 చెక్కును అందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామంచ భద్రయ్య, ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి మండల అధికారప్రతినిధి మోతె కరుణాకర్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు వైనాల వెంకటేష్, నాయకులు గంధం ఓదాకర్, మినుగు అశోక్, సలుపల రవి, యాకుబ్ కృష్ణ,రామచంద్రు, గుండు సుభాష్, ఆశదాపు సునీల్, సనాపూరి రాకేష్, హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ లైన్‌మెన్ శ్రీనివాస్ అవినీతి లీలలు

గుట్టు చప్పుడు కాకుండా 13 పోల్స్. ఒక ట్రాన్స్ఫార్మర్ బిగింపు

పనీష్‌మెంట్ కింద అదిలాబాద్‌కు బదిలీ

పలువురు అధికారులకు మెమోలు

ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వైనం

నవతెలంగాణ-గణపురం

విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఒక లైన్మెన్ అవినీతి లీలలు బయటపడుతున్నాయి. ఏకంగా గుట్టు చప్పుడు కాకుండా 13 పోల్స్ దానికి సంబంధించిన మెన్ వైర్ ఒక ట్రాన్స్ఫార్మర్ ను బిగించిన వైనం చేల్పూర్ గ్రామంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తెలిసిన వివరాల ప్రకారం మండలంలోని చేల్పూర్ శివారు మాధవరావుపల్లి కాలనీ సమీపం నూతనంగా ఏర్పడిన రామప్ప కాలనీ ఎదురుగా రోడ్డుకు అర కిలోమీటర్ దూరంలో ఒక వ్యక్తి నూతనంగా ఇంటిని నిర్మించుకున్నారు. ఆ ఇంటికి కరెంటు రావాలంటే 13 పోల్స్ ఒక ట్రాన్స్ఫార్మర్ కావలసి ఉంది. ఆ ఇంటి యజమాని చేల్పూర్ లైన్మెన్ శ్రీనివాస్ ను సంప్రదించారు. దీంతో అప్పటి ఏ ఈ శ్రీనివాస్ వద్దకు తీసుకువెళ్లగా అధికారికంగా 13 పోల్స్ .వైరు. ట్రాన్స్ఫార్మర్. కు దాదాపు నాలుగు లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని డిడి తీయాలని అప్పటి ఏ ఈ చెప్పడంతో ఆ ఇంటి యజమాని ఇంత డబ్బులు పెట్టుకోలేనని చెప్పడంతో లైన్మెన్ శ్రీనివాస్ ఒక ఉపాయం ఆలోచించాడు. అప్పటికే ఆ సమయంలో పనిచేస్తున్న ఏఈ శ్రీనివాస్ బదిలీ కావడం కొత్తగా వచ్చిన ఏ ఈ వెంకటరమణ బాధ్యతలు చేపట్టాడు కొత్తగా వచ్చిన ఆయనకు మండలం గురించి ఏమి తెలియక పోవడంతో అది ఆసరా చేసుకున్న లైన్మెన్ శ్రీనివాస్ ఆ ఇంటి యజమాని వద్దకు వెళ్లి 4 లక్షలు అవసరం లేదు బయట తక్కువ రేటుకు దొరుకుతాయని దానికి కావలసిన డబ్బులు తీసుకొని 13 పోల్స్. దానికి కావలసిన వైరు. ఒక ట్రాన్స్ఫార్మర్ ను తెప్పించి పనులను చాక చాక్యంగా చేయించాడు. ఈ క్రమంలో ఆ ఇంటికి సర్వీస్ మీటర్ పెట్టవలసి ఉండగా దాని డిడి ఇంటి యజమానితో కట్టించి మీటర్ కూడా బిగించాడు. ఒక ఇంటికి మీటర్ కావాలంటే ముందుగా సబ్ ఇంజనీర్ పర్మిషన్ అనంతరం లైన్మెన్ కు అప్పగిస్తాడు. ఈ క్రమంలో ఎవరి పర్మిషన్ లేకుండానే లైన్మెన్ శ్రీనివాస్ మీటర్ బిగించాడు. ఈ విషయంగా విద్యుత్ శాఖ అధికారుల కు తెలియడంతో దీనిపై ఎంక్వయిరీ చేశారు. ఎలాంటి పర్మిషన్ లేకుండానే ఆ ఇంటికి కావలసిన పోల్స్ వేసి విద్యుత్తు బిగించాడని తెలియడంతో ఉన్నత స్థాయి అధికారులు గణపురం మండలంలో పనిచేసే విద్యుత్ శాఖ అధికారులకు మెమోలు జారీ చేశారు. ఈ విషయంగా విజిలెన్స్ విచారణ జరగగా లైన్మెన్ శ్రీనివాస్ చేసిన పని అని తెలియడంతో మూడు రోజుల క్రితం శ్రీనివాస్ ను ఆదిలాబాద్ జిల్లాకు బదిలీ చేశారు ఎంక్వయిరీ అయిన తర్వాత సస్పెండ్ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

కాంట్రాక్టర్ లైన్‌మెన్‌లే కారణం

13 పోల్సు మెయిన్ వైరు ట్రాన్స్ఫార్మర్ బిగించిన విషయంలో చేల్పూర్ గ్రామానికి చెందిన విద్యుత్ శాఖ కాంట్రాక్టర్. లైన్మెన్ శ్రీనివాస్. ఇద్దరు కలిసి ఈ తతరగాన్ని నడిపించినట్లు తెలుస్తుంది. దీనికి అన్ మ్యాన్ విజేందర్ ఈ అవినీతిలో పాలు పంచుకున్నట్లు విశ్వాసనీయ సమాచారం. ఈ భారీ అవినీతిలో మండలంలో పనిచేసే మరికొంతమంది అధికారులు హస్తం ఉన్నట్లు తెలిసింది.

కాళేశ్వర ముక్తీశ్వరస్వామి దేవస్థానంలో ధర్మకర్తల మండలి సమావేశం



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం కాలేశ్వరం ధర్మకర్తలమండలి సమావేశం శనివారం లింగంపల్లి శ్రీనివాసరావు చైర్మన్ అధ్యక్షతన సర్వసభ్య సాధారణ సమావేశము ఏర్పాటు చేసి తీర్మాణాలు చేయడం జరిగింది. 15వ తేదీ నుండి 23వ తేదీ వరకు ఈ దేవస్థానంలో జరుగు శ్రీదేవి నవరాత్రుల సందర్భంగా వివిధ ఏర్పాట్ల గురించి చర్చించారు. అందులో ముఖ్యంగా నవరాత్రులు తొమ్మిది రోజులలో ఐదు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుట 17వ తేదీన 17 సామూహిక నవగ్రహ నక్షత్ర శాంతి దుర్గా హెూమం నిర్వహించుట. దేవస్థానం యొక్క సింగరేణి వసతి గృహమును కలరింగ్ ఇతర అభివృద్ధి పనులు చేసి భక్తులకు మేలైన వసతి సౌకర్యం ఏర్పాటు చేయుట, దేవస్థానంలో ప్రస్తుతం నూనె మరియు నెయ్యి తో ప్రసాదం తయారు చేసి భక్తులకు విక్రయించబడుచున్నందున నవంబర్ నుండి పూర్తిగా నెయ్యితో లడ్డు ప్రసాదం తయారు చేసి మహా ప్రసాదం విక్రయించుట. సద్దుల బతుకమ్మ రోజున దేవస్థానం వద్ద బతుకమ్మలు ఆడుటకు కావలసిన ఏర్పాట్లు చేయుటతో పాటు సాంప్రదాయ పద్ధతిలో బతుకమ్మ అలంకరణ చేసిన వారిలో ఇద్దరికీ ప్రథమ, ద్వితీయ బహుమతులు ఇచ్చుటకు నిర్ణయించి తీర్మాణాలు చేశారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి శ్రీనివాసరావు చైర్మన్, ఎస్.మహేష్ కార్యనిర్వాహణాధికారి, ధర్మకర్తలు:- కలికోట దేవేందర్, అడప సమ్మయ్య , కుంభం పద్మ, కామిడీ రామ్ రెడ్డి, త్రిపురారి కృష్ణమూర్తి శర్మ, అర్చక స్వాములు పాల్గొన్నారు

పోలింగ్ స్టేషన్లలో సౌకర్యాలు కల్పించాలి: కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

పోలింగ్ కేంద్రాలలో విద్యుత్తు, టాయిలెట్లు, మంచినీరు, ఫర్నిచర్, రాంపు వసతులు వంటి కనీస వసతులు కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్నికల నిర్వహణ పై ఏ ఈ ఆర్ ఓలు, ఇంజనీరింగ్ అధకారులు తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో విద్యుత్తు, టాయిలెట్లు, మంచినీరు, ఫర్నిచర్, రాంపు వసతులు వంటి కనీస వసతులు పూర్తి అయ్యేలా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళినిపకడ్బందీ గా అమలు చేయాలని,ఎన్నికల విధుల్లో ఉండే సిబ్బంది అందరూ కమిషన్ ఆధీనంలో పని చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. నోటిఫికేషన్ వెలువడిన వెంటనే ప్రవర్తన నియమావళి అమలులోకి వస్తుందని కాబట్టి ఎలక్షన్ ప్రశాంతంగా ముగిసేందుకు సిబ్బంది పనిచేయాలని సూచించారు.



ఎన్నికల సిబ్బంది సమన్వయంతో సమస్యలు తలెత్తకుండా సజావుగా విధులు నిర్వహించాలని అన్నారు. ఎన్నికల అధికారులు ఎన్నికల మార్గదర్శకాలను సంపూర్ణం గా అధ్యయనం చేయాలి అని అన్నారు. ఎన్నికల రిపోర్టులు సకాలంలో సమర్పించేలా పనితీరు పెంపొందించుకోవాలని సూచించారు

ప్రజలే మా బలం బలగం: కాకులమర్రి లక్ష్మణ్ బాబు



నవతెలంగాణ-మంగపేట

బిఆర్ఎస్ పార్టీకి అసలైన బలం, బలగం ఈ రాష్ట్ర ప్రజలేనని ఆ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు అన్నారు. శనివారం మండలంలోని మల్లూరు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల శాఖ అధ్యక్షుడు కుడుముల లక్ష్మీ నారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి లక్ష్మణ్ బాబు, ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, జడ్పి చైర్మన్ బడే నాగజ్యోతిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తలనుద్దేశించి లక్ష్మణ్ బాబు మాట్లాడారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టని ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టింది కేవలం కేసిఆర్ మాత్రమేనని అన్నారు. దళితబంధు, గహలక్ష్మి వంటి పథకాలు కొందరికే వస్తాయని ప్రతి పక్ష పార్టీలు చేస్తున్న విష ప్రచారాలు నమ్మ వద్దని చెప్పారు. విడతల వారిగా ప్రతి పేదవాడికి అన్ని సంక్షేమ పథకాలు అందించడమే బిఆర్ఎస్ లక్ష్యమన్నారు. రాష్ట్రంలో నిర్మించిన బారి నీటి ప్రాజెక్టులు, రైతు బంధు, కేసీఆర్ కిట్, పాఠశాల పిల్లలకు టిఫిన్స్, కళ్యాణ లక్ష్మీ, గొర్రెల పంపిణీ, మత్స్య సంపద ఇరవై నాలుగు గంటల విద్యుత్, రైతులకు ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాలు పొందుతున్న ప్రతి వారికి బిఆర్ఎస్ పరిపాలన విధానాలు తెలుసునన్నారు. కేసీఆర్ చేస్తున్న అభివద్ధి పార్టీలకు అతీతంగా ప్రతి పౌరునికి అందుతున్నాయని వెల్లడించారు.

బిల్ట్ పున: ప్రారంభానికి ప్రయత్నం

ఈ ప్రాంత యువతకు ప్రధాన ఉపాధి మార్గం బిల్ట్ కంపెనీ అని నష్టాలతో మూతపడ్డ ఆ కంపెనీని తెరిపించేందుకు బిఆర్ఎస్ అహర్నిశలు కషి చేస్తోందన్నారు. ఈ ప్రాంత యువత ఉపాధి కోసం వలసలు వెళ్లకుండా ఉండేందుకు అతి త్వరలో బిల్ట్ తెరుచుకునేల చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లా కేంద్రమైన ములుగు తరువాత అత్యధిక ఓటింగ్ కలిగిన మండలం మంగపేటనేనని కావున ఈ ప్రాంత ప్రజలు బడే నాగజ్యోతిని ఈ మారు అత్యధిక మెజారిటీతో గెలిపించుకుని ఈ ప్రాంత అభివద్ధికి బాటలు వేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మెట్టు శ్రీనివాస్, కాకులమర్రి ప్రదీప్ రావు, వత్సవాయి శ్రీధర్ వర్మ, పచ్చ శేషగిరిరావు, సిద్దశెట్టి వైకుంఠం, వ్యవసాయ సహకార సంగం చైర్మన్ తోట రమేష్, పొందేం కష్ణప్రసాద్, సిద్ధంశెట్టి లక్ష్మణరావు, బట్టర్ శెట్టి గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

వలస కార్మికుని కుమారుడు ఫైర్ కానిస్టేబుల్‌గా ఎంపిక

నవతెలంగాణ-మల్హర్ రావు



నిరుపేద కుటుంబానికి చెందిన వలస కార్మికులు మంజుల సంతోషి-కళ్యాణ్ కుమార్ దంపతులు పెద్ద కుమారుడు మంజుల దుర్గాప్రసాద్ ఇటీవల వెలువడిన కానిస్టేబుల్స్ ఫలితాల్లో ఫైర్ కానిస్టేబుల్ గా ఎంపికయ్యాడు. ఈ దంపతుల స్వగ్రామం కరీంనగర్ జిల్లాలోని కమాన్ పూర్ గ్రామం.వీరు ఐదేళ్ల క్రితం జీవనోపాధి కోసం మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి వచ్చి కాపురం బ్లాక్-1 ఓసిపిలో డోజర్ ఆపరేటర్ కాంట్రాక్టు కార్మికునిగా పనిచేస్తున్నాడు.

ఎమ్మెల్యే శ్రీధర్ బాబు ప్రోత్సాహంతోనే ఉద్యోగం సాధించా

తన కుటుంబం మొదటి నుంచి నిరుపేద కుటుంబం కావడంతో ప్రయివేటుగా కోచింగ్ తీసుకునే స్తోమత లేక మంథని డివిజన్ కేంద్రములో మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు ఏర్పాటు చేసిన మన ఊరు మన కోచింగ్ సెంటర్లో ప్రోత్సాహం ఇవ్వడంతో కష్టపడి చదివి కానిస్టేబుల్ గా ఎంపికైనట్లుగా దుర్గాప్రసాద్ చెప్పారు.మంథని ఎమ్మెల్యే 75 రోజులపాటు శిక్షణ ఏర్పాటు చేసి.కోచింగ్ తోపాటు ప్రతిరోజూ పౌష్టికాహారం అందజేసిన ఎమ్మెల్యే శ్రీదర్ బాబుకు ప్రత్యేక కతజ్ఞతలు భవిష్యత్ లో బాగా కష్టపడి ఎస్సైగా విజయం సాధిస్తానన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటుకు సహకరించాలి

నవతెలంగాణ-కాటారం



కాటారం మండలం గుమ్మాలపల్లి గ్రామంలో శనివారం ఎస్సై అభినవ్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు పై అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎస్సై అభినవ్ మాట్లాడుతూ గ్రామాల్లో దొంగతనాలు నివారించేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. గ్రామంలో ఏవైనా గొడవలు జరిగినప్పుడు సీసీ కెమెరా ఆధారంగా కేసు నమోదు చేయవ చ్చునని తెలిపారు. రాత్రి సమయాల్లో ఏవైనా దొంగతనాలు జరిగితే సీసీ కెమెరాలు ఆధారంగా దొంగను పట్టుకోవచ్చునని పేర్కొన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రజలు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ , పోలీస్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా కిట్లు ఎవరికో..?

నవతెలంగాణ-మల్హర్ రావు

క్రీడా ప్రాంగణాలకు కిట్ల పంపిణీ ప్రహసనంగా మారింది. మండలంలోని 15 గ్రామాల్లో ఇప్పటికే దాదాపు 10 గ్రామాల్లో స్పోర్ట్స్ కిట్లు అందజేశారు.అయితే లేని క్రీడా ప్రాంగణాలకు క్రిడా కిట్లు ఇవ్వడం చర్చనీయంగా మారింది. పల్లెప్రగతిలో భాగంగా ఏడాది క్రితం ప్రభుత్వం గ్రామాల్లో క్రిడాప్రాంగణాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడమే ఆలస్యం,అధికారులు హడావుడిగా ఏర్పాటు ప్రయత్నించారు.ఉన్నతాధికారులు ఆదేశాలతో దాదాపు మండలంలో అన్ని గ్రామాల్లో బోర్డులు తగలించి సరిపెట్టారనే విమర్శలు వినిపిస్తున్నాయి.కొన్ని గ్రామాల్లో కనీసం 500 గజాలు కూడా లేని స్థలాలను మైదానాలుగా చిత్రీకరించి మమ అనిపించారు.ఒక్కొక్క ప్రాంగణానికి రూ.2 లక్షలకు పైగా ప్రభుత్వం నిధులు విడుదల చేసింది.సాధారణంగా ఎకరం స్థలంలో ఏర్పాటు చేయాలని నిబంధన ఉంది.కానీ ఎక్కడ ఆస్థాయిలో కనిపించదు.మైదానంలో జిమ్ బార్ లతోపాటు వాలీబాల్,ఖోఖో,కోర్టులు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది.అధికారుల లెక్కల్లో భాగంగా ఖాళీ స్థలాలను మైదానాలుగా మార్చడం కొన్ని గ్రామాల్లో సమస్యగా మారింది.ఆటలు పక్కన పెడితే ఆకతాయిలు అక్కడ అడ్డాగా మార్చుకున్నారు.క్రిడా ప్రాంగణాల పరిస్థితి ఇలా ఉందంటే తాజాగా ప్రభుత్వం అందిస్తోన్న స్పోర్ట్స్ కిట్లు ఇవ్వడం చర్చకు దారితీస్తుంది. క్రికెట్, ఖోఖో,కబడ్డీ, వాలీబాల్ తదితర ఆటలకు సంబంధించిన 15 రకాల వస్తువులు 70 స్పోర్ట్స్ టి షర్ట్స్ తో కూడిన ఈ కిట్లు ఇప్పుడు పక్కదారి పడతాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.

కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలు చించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-కాటారం

కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలు చించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కాటారం కాంగ్రెస్ నాయకులు అన్నారు. కాటారం మండలం గంగారం ఎక్స్ రోడ్ వద్ద శనివారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు వేమునూరీ ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ పంతకాని సమ్మయ్య మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి ఓటమి తప్పదని భయంతోనే కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలు చింపివేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ స్కీం ల ఫ్లెక్సీలను కొంతమంది చించి వేయడం దారుణమని అన్నారు. ప్రజల అభిమానాన్ని చురగొనాలి తప్ప నీచ రాజకీయాలకు పాల్పడవద్దని బిఆర్ఎస్ పార్టీ నాయకులకు సూచించారు. ధర్నా అనంతరం ఆరు గ్యారెంటీ స్కీముల ఫ్లెక్సీలు చింపి వేసిన నిందితులను గుర్తించి వారిపై కేసు నమోదు చేయాలని పోలీసులను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు అంగజాల అశోక్ కుమార్, బాసాని రఘువీర్,జాడి మహేశ్వరి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చీమల సందీప్, కడారి విక్రమ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రమేష్, డిసిసి ఉపాధ్యక్షులు గద్దె సమ్మిరెడ్డి, చెట్ల తిరుపతిరెడ్డి, నవీన్ రావు, కొట్టే ప్రభాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కేటీపీపీ లో 11 మంది ఇంజనీరింగ్ అధికారుల అరెస్టుకు రంగం సిద్ధం..?

దొంగతనం ఘటనలో

ఒక పెద్ద సారు హస్తం ఉన్నట్లు సమాచారం?

నవతెలంగాణ-గణపురం

కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టులోని యంత్ర పరికరాల చోరీ కేసులో ఇంజనీరింగ్ అధికారుల గుండెల్లో రైలు పరిగెడుతున్నాయి నేడో రేపో 11 మంది ఇంజనీరింగ్ అధికారులను అరెస్టు చేసేందుకు రంగం సిద్ధం చేసినట్లు సమాచారం. కాగా విద్యుత్ కేంద్రంలో పనిచేస్తున్న ఒక పెద్ద సారు హస్తం ఉన్నట్లు సమాచారం. కాగా ఆ పెద్ద సారు ఈ కేసు నుండి తప్పించుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.. కేటీపీపీలోని స్టోర్ రూమ్స్ లో జూన్ మొదటి వారంలో చోరీ జరిగింది. ప్రాజెక్టుకు వినియోగించే టర్బైన్ విడి భాగాలు, బాయిలర్, జనరేటర్, బేరింగ్స్, కాపర్, వాల్స్ లాంటి సుమారు రూ.82లక్షల విలువైన పరికరాలు మాయమయ్యాయి. దీనిపై ఇంజనీరింగ్ అధికారులు జూన్ 7న పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలోనే జెన్కో విజిలెన్స్ అధికారులు, డైరెక్టర్లు కేటీపీపీకి చేరుకుని వివరాలు తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో ఇద్దరు సీఐలు, ఒక డీఎస్పీ అధికారితో ఏర్పడిన ప్రత్యేక బందం దర్యాప్తు చేపట్టింది. విచారణ చేపట్టగా అవినీతి బాగోతం ఒకొక్కటి వెలుగు లోకి వస్తోంది. ఈ క్రమంలో కేటీపీపీకి వెల్డింగ్, కట్టింగ్ పనులు చేసే కల్యాణి ఇంజనీరింగ్ వర్క్స్ చెందిన కాంట్రాక్టర్ ఠాగూర్ వద్ద కొన్ని సామాన్లు లభ్యమయ్యాయి. దీంతో ఆయన్ను పోలీసులు 15 రోజుల క్రితం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఇదే కేసులో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్(ఏడీఈ) డి.కిరణ్ కుమార్ ను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు పంపారు. కాగా పోలీసుల విచారణలో మరి కొంతమంది ఇంజనీరింగ్ అధికారులు ఉన్నట్లు సమాచారం. 82 లక్షల రూపాయల దొంగతనం కేసులో సీరియస్ గా తీసుకున్న పోలీసులు జెన్కో అధికారులను సీరియస్ గా విచారిస్తున్నారు. ఈ క్రమంలో మరికొంతమంది ఇంజనీర్లను అరెస్టు చేసే అవకాశం ఉంది. కాగా 11 మంది ఇంజనీరింగ్ అధికారులను అరెస్టు చేసేందుకు రంగం సిద్ధం అయినట్లు తెలిసింది. నేడో రేపో వారిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపనున్నట్లు సమాచారం.

రావణవధ ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా గండ్రకోట కుమార్



నవతెలంగాణ- ములుగు

ములుగు జిల్లా కేంద్రంలో విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో రావణాసుర వద ఉత్సవ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఉత్సవ సమితి అధ్యక్షులు గండ్రకోట కుమార్ తెలిపారు. శనివారం రోజున జిల్లా కేంద్రంలోని బొడ్రాయి వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అనంతరం కుమార్ మాట్లాడుతూ గత 17 సంవత్సరాలుగా రావణాసుర వద కార్యక్రమాన్ని ములుగు జిల్లా కేంద్రంగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాన్ని నిర్వహించడానికి నూతన కార్యవర్గంతో పాటు పదివేల రూపాయల చందాతో శాశ్వత సభ్యత్వాన్ని ఇస్తూ ఉత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతికగా నిర్వహించుకోనే రావణాసురవద కార్యక్రమానికి జిల్లాలోని నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో వచ్చే ప్రజలకు అనుకూలంగా అన్ని రకాల ఏర్పాట్లు చేయనున్నాట్లు తెలిపారు. హిందూ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబిస్తూ అనాతిగా వస్తున్న ఉత్సవ కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. హిందూ ఇతిహాసమైన రామాయణములో ఎంతటి బలవంతుడైనను చెడు స్వభావం కలిగి ఉంటే ఓటమి తప్పదు, ధర్మం ఎప్పటికైనా గెలుస్తుందని తెలిపే కార్యక్రమం ఈ రావణసుర వద అని అన్నారు. ఎంత గొప్ప మేధావి అయినా ధర్మాన్ని పాటించక పోతే అన్ని వ్యర్థమే అనేదానికి రావణుడు ఒక ఉదాహరణ అని చెప్పుకోవచ్చునని తెలిపారు.

రావణాసురవధ ఉత్సవ నూతన కమిటీ ఎన్నిక

అధ్యక్షులు గండ్రకోట కుమార్, ప్రధాన కార్యదర్శి బాణాల రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు రాసమల్ల శివాజీ, ఓడ రాజు, గాదం దేవేందర్, గాదె రాజు, గుండెబోయిన రమేష్, ఇమ్మడి రాకేష్ యాదవ్, మాదరి జనార్ధన్, కార్యదర్శులు శీలమంతుల నరసింహచారి, సహాయ కార్యదర్శులు జక్కుల రేవంత్ యాదవ్, రాయంచు నాగరాజు, బైకానీ రాజశేఖర్, భూమ నరేష్, గాజ అజయ్, అచ్చునూరి కిషన్, కార్యక్రమ కన్వీనర్ నగరపు రమేష్, కో కన్వీనర్ దొంతి రెడ్డి రాకేష్ రెడ్డి, కార్యక్రమ ఇంచార్జ్ కొత్త సురేందర్, కోశాధికారి వ్యవస్థా ప్రముఖ్ చెలిమల్ల రాజేందర్ అడ్వకేట్, కోశాధికారి సానికోమ్ము శ్రీనాథ్ రెడ్డి, సహకోశాధికారి పాడియా చంటి, పబ్లిసిటీ ఇన్చార్జి నూనె శ్రీనాథ్, , బొమ్మగాని ప్రభాకర్, మీడియా ఇంచార్జ్ ముకులోతు శరత్, కుంచం రమేష్, కార్యవర్గ సభ్యులు మెడుగుల మమన్ యాదవ్, తమ్మిశెట్టి అరుణ్, గంధం విజేందర్, జక్కుల కుమార్ యాదవ్, కనుకుల అవినాష్, భూక్య శంకర్ నాయక్, జర్పుల పవన్ లాల్ నాయక్, చిందం చందు, మొగిలిచర్ల రమేష్, లకావత్ రాజ్ కుమార్, తదితరులను ఎన్నుకున్నారు.

సింగరేణి క్వార్టర్స్ లో స్వచ్ఛత 3.0

నవతెలంగాణ -కోల్ బెల్ట్

కేంద్ర ప్రభుత్వ కోల్ మినిస్ట్రీ వారి ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా అక్టోబర్ 2వ తేదీ నుండి 30 వరకు స్వచ్ఛత 3.0 ఘనంగా నిర్వహించడానికి సంస్థ సిద్ధమైంది. అందులో భాగంగా శనివారం సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో జయశంకర్ జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీ ఎండీ క్వార్టర్స్ పరిసర ప్రాంతాలలో స్వచ్ఛత 3.0 కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బి .శ్యాం ప్రసాద్ డివైపిఎం హాజరైనారు. కార్యక్రమంలో భాగంగా మొదట కాలనీవాసులు , సింగరేణి సేవా సమితి సభ్యులు కలిసి స్వచ్ఛత పక్వాడ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. అనంతరం సేవా సమితి సభ్యులు , అధికారులు, కాలనీవాసులందరూ కలిసి అక్కడ ఉన్న చెత్త చెదారాన్ని ,పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను శుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవా సెక్రటరీ జి లక్ష్మీ , కందికట్ల ప్రవీణ్ సేవా సమితి కోఆర్డినేటర్ , సీనియర్ సేవా సభ్యులు కవిత, అరుణ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
వరంగల్
ఆదివారం | అక్టోబర్ 08, 2023 | www.navatelangana.com

మహాధర్నా విజయవంతానికి సహకరించాలి



నవతెలంగాణ-మట్టెవాడ

ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరుతూ ఈ నెల 9 న హైదరాబాద్ కోటిలోని డైరెక్టరేట్ ఆఫ్ హెల్త్ కార్యాలయం ముందు మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సందర్భంగా విజయవంతానికి వచ్చే నేషనల్ హెల్త్ స్కీమ్ మిషన్‌లో పనిచేసే ఆరోగ్య సిబ్బందికి సెలవును మంజూరు చేయాలని కోరుతూ ఎన్‌హెచ్‌ఎం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ రామ రాజేష్ కన్నా ఆధ్వర్యంలో శనివారం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రి సూపరిండెంట్ వల్పదాసు చంద్రశేఖర్, వరంగల్ హనుమకొండ జిల్లాల వైద్య అధికారులు కాజీపేట వెంకటరమణ, సాంబశివరావులకు వినతి పత్రులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్హెచ్ఎం ఉద్యోగులు సంపత్‌కుమార్, మురళి, పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

అసిస్టెంట్ కుక్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ కుక్ ఉద్యోగానికి దరఖాస్తులు కోరుతున్నట్లు పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి సిహెచ్ సత్యనారాయణ రావు, నోడల్ అధికారి గాయపు లింగారెడ్డి లు ఒక ప్రకటనలో తెలిపారు.దరఖాస్తు చేసే అభ్యర్థులు ఇదే మండలానికి చెందిన మహిళ అయి ఉండాలని, వయస్సు 18 సం. నుండి 45 సం. మధ్య ఉండాలని తెలిపారు.కనీస విద్యార్హత 7వ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలని తెలిపారు.ఆసక్తి కలిగిన అభ్యర్థులు సంబంధిత పత్రాలతో తేదీ 8 నుండి 12 వరకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల లోపు పర్వతగిరి మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు రెండు పాస్ ఫోటోలు, ఏడవ తరగతి ఉత్తీర్ణతా పత్రము, కులము, నివాసము పత్రాలను సమర్పించవలసిందిగా తెలిపారు. మరిన్ని వివరాల కొరకు కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ నాజియా సల్మా ను (7680946704) సంప్రదించవలసినదిగా తెలిపారు.

ఆశా వర్కర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

- సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశల బిక్షాటన



నవతెలంగాణ-మట్టెవాడ

ఆశాలకు కనీస వేతనం రూ.18వేలు అందించాలని సీఐటీయూ వరంగల్ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి డిమాండ్ చేశారు. వరంగల్ జిల్లా సిఐటియూ ఆధ్వర్యంలో 13వ రోజు సమ్మె సందర్భంగా ఆశా వర్కర్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని వరంగల్ బట్టల బజార్ నుండి బీట్ బజార్ వరకు భిక్షాటన చేసి వినూత్న నిరసనను చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆశావర్కర్స్ కు కనీస వేతనాలు రూ.18వేలు ఇవ్వాలని, ఈఎస్ఐ, పిఎఫ్‌సౌకర్యం కల్పించాలని, హెల్త్‌కార్డులు, ప్రమాద బీమా సౌకర్యం రూ.5లక్షలు ఇవ్వాలనే డిమాండ్లతో సమ్మె చేస్తున్నారనీ అయినా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్స్ కు కనీస వేతనాలు అమలు చేయకుండా అతి తక్కువ వేతనం రూ.9750 ఇస్తున్నారని అన్నారు. అదిపనికి తగ్గఫలితం ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేస్తుందన్నారు. డబ్ల్యూహెచ్ఓ ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ గ్లోబల్ లీడర్స్ అని ఆశ వర్కర్లకు అవార్డు ప్రకటించడం జరిగిందనీ పేదలకు సేవలు అందిస్తున్న ఆశలకు నేటికీ ఫిక్స్ వేతనం ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం మీన వేషాలు లెక్కబెడుతూ ఆశాలకు అన్యాయం చేస్తుందనీ అన్నారు. ఇంత పని చేస్తున్న ఆశలకు కేవలం రూ.9750లు మాత్రమే పారితోషికం రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందనిఅవి కూడా అందరికీ రావడం లేదనీ అన్నారు. ఆశలకు పనికి తగ్గ ఫలితం నెలకు రూ.18 వేలు పెంచి ఫిక్స్ వేతనము ఇవ్వాలని రాష్ట్ర ఆశా వర్కర్ల తరుపున ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూన్నా మని లేని ఎడల రాబోయే రోజులలో పెద్ద ఎత్తున ఈ సమ్మెను ఉధతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఆశ వర్కర్స్ లీడర్లు రాణి, వజ్ర, పద్మ, వనమాల,శ్రీదేవి రాధిక, సునీత పూల రాజేశ్వరి, సిఐటియూ నాయకులు ఎండి సాజియా, గున్నాల ప్రభాకర్ ఉపేందర్, సరిత యాకూబ్ పాషా, రాఘవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమ్మె రద్దు

నవతెలంగాణ-వరంగల్

అక్టోబర్ 8 నుంచి జరగాల్సిన మున్సిపల్ కార్మికుల సమ్మె రద్దు చేస్తున్నామని కార్మిక సంఘం నాయకులు ఒక ప్రకటనలో పిలుపునిచ్చా రు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ అక్టోబర్ 3న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగిన మున్సిపల్ కార్మికుల మహాధర్నా కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఆంధ్రప్రదేశ్లో ఇస్తున్నట్లు రూ.21 వేల కనీస వేతనం ఇవ్వాలని, ఇతర డిమాండ్ల పరిష్కారం కోసం అక్టోబర్ 8 నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మెకు వెళ్లాలని ప్రకటిం చడం జరిగింది. ఈ సమ్మె నోటీసుకి స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం కేటీఆర్ ఆదేశం మేరకు అక్టోబర్ 9న సీడీఎంఏ చర్చలకు ఆహ్వానించడం జరిగింది. అందువల్ల అక్టోబర్ 8,9 చర్చలు జరుగుతున్నందున సమ్మెను 10వ తేదీకి వాయిదా వేయడం జరిగిందన్నారు. ప్రభుత్వము మున్సిపల్ నాయకులతో చర్చలుజరిపి జయప్రదం చేయాలని, సమస్యలను పరిష్కరించాలని, సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేసి చర్చలు విఫలమైతే సమ్మెకు వరంగల్ కార్పొరేషన్ మున్సిపల్ పారిశుధ్య కార్మికులంతా సమ్మెకు సిద్ధంగా ఉండాలని, 8,9 తేదీలలో నిరసన కార్యక్ర మాలు చేయాలని సిఐటియు టిఎంఆర్పిఎస్ మున్సిపల్ జేఏసీలు పిలుపుని వ్వడం జరుగుతుం దని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు టి ఉప్పలయ్య, టిఎంఆర్పిఎస్ నాయకులు బోట్ల బిక్షపతి, మున్సిపల్ జేఏసీ వేల్పుల ధర్మరాజు, ఐఎన్‌టియుసి నాయకులు పుల్ల రమేష్ పాల్గొన్నారు.

నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిళి





నవతెలంగాణ-నర్సంపేట

నర్సంపేట వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గాన్ని రాష్ట్ర ప్రభుత్వం నియామకం చేసింది. ఈమేరకు జీవో నెం.463ను విడుదల చేసింది. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా దుగ్గొండి మండలం రేకంపల్లి గ్రామానికి చెందిన పొన్నం మొగిళి, నల్లబెల్లి మండలం రంగాపురం గ్రామానికి చెందిన పాలెపు రాజేశ్వరావు మరో 16 మందిని డైరెక్టర్‌లను నియమాకం చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. డైరెక్టర్‌లుగా పెరుమండ్ల ప్రభాకర్ రెడ్డి, మాదాసి కుమారస్వామి, తోటకూరి రాజు, వాసం కరుణ, వల్లాల కరుణాకర్, మోర్తాల రామారావు, బోడ కల్పన, ఎస్‌కే. షరీఫ్, జేరుపోతుల వెంకటేశ్వర్లు, పెండెం వెంకటేశ్వర్లును ఎంపిక చేయగా వ్యాపారవర్గం నుంచి ఏడాకుల మల్లారెడ్డి, దొడ్డ రవీందర్, అధికారుల విభాగం నుంచి చెన్నారావుపేట పీఏసీఎస్ చైర్మన్, జిల్లా మార్కెటింగ్ అధికారి, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ గ్రికల్చర్,మున్సిపాలిటీ చైర్మన్‌లను నియమాకం చేస్తున్నట్లు మార్కెటింగ్ శాఖ అధికారులు ఈ జీవో ద్వారా తెలిపారు. దాదాపు యేడేండ్ల తర్వాత మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని భర్తీ చేశారు. నూతన పాలకవర్గం ఎంపిక పట్ల బీఆర్ఎస్ శ్రేణులు హర్షం వెలుబుచ్చారు.

మాజీ జెడ్పీటీసీకి కొండా సురేఖ నివాళి



నవతెలంగాణ-గీసుగొండ

మండలంలోని ఎలుకుర్తి గ్రామానికి చెందిన మాజీ జెడ్పీటీసీ సూరం రంగారెడ్డి కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు శనివారం మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కొండా సురేఖ ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆమె వెంట ఎంపిపి బీమగాని సౌజన్య,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏజీఎఫ్ ఆధ్వర్యంలో క్రీడా సామాగ్రి పంపిణీ

నవతెలంగాణ-పర్వతగిరి

ఆరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం పర్వతగిరి మండలంలోని అన్నారం షరీఫ్ గ్రామంలో క్రికెట్ కిట్స్ మరియు వాలీ బాల్ కిట్లను పర్వత గిరి సొసైటీ చైర్మన్ మనోజ్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మునుకుంట్ల యశోద బాబు, ఉప సర్పంచ్ మదన్ మోహన్, గ్రామ శాఖ అధ్యక్షుడు బూర యాకయ్య, మాజీ సర్పంచ్ జడల కృష్ణ, సీనియర్ నాయకులు బూర శ్యామ్, భాషు మియా,ఎస్కే మైబెల్లి, బోలేశావలి, మండల యూత్ ప్రెసిడెంట్ గూడ నరేందర్ వర్మ, మండల సోషల్ మీడియా కన్వీనర్ బోట్ల మధు, మండల కోశాధికారి దబ్బటి నరేష్ స్థానిక నాయకులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్ పర్యటనపై మిశ్రమ స్పందన

- 9న తొర్రూరు, పరకాల, భూపాలపల్లికి మళ్లీ మంత్రి కేటీఆర్ రాక



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

గ్రేటర్ వరంగల్ నగరంలోని వరంగల్ పశ్చిమ, వరంగల్ తూర్పు నియోజకవర్గాల్లో బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ పర్యటనలో మిశ్రమ స్పందన కనిపించింది. రూ.900కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను మంత్రి కేటీఆర్ చేశారు. రెండు నియోజకవర్గాల్లో బహిరంగసభల్లో మంత్రి కేటీఆర్ ప్రసంగించారు. ప్రజల్లో నుండి మాత్రం స్పందన కరువైంది. రొటీన్ ప్రసంగాలు కావడం ఒకటైతే, కొత్త అంశాలు ఏమి లేకపోవడంతో మంత్రి ప్రసంగాలు ప్రజలను ఆకట్టుకోలేక పోయాయి. వరంగల్ పశ్చిమలో ఒక మోస్తారులో ప్రజలు సభకు హాజరయ్యారు. తూర్పు నియోజకవర్గంలో ప్రజలు హాజరైనా మంత్రి కేటీఆర్ ప్రసంగానికిస్పందన కరువైంది. కళాకారులు చప్పట్లు కొట్టాలని కోరినా స్పందించకపోవడం గమనార్హం. ఈ నేపథ్యంలో ఈనెల 9న మంత్రి కేటీఆర్ పా లకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు, పరకాల, భూపాలపల్లి మున్సిపాలిటీల్లో పలు కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసి బహిరంగసభల్లో మాట్లాడనున్నారు. మంత్రి కేటీఆర్ మహబూబాబాద్, హన్మ కొండ, భూపాలపల్లి జిల్లాల్లో పర్యటన చేయనుండడంతో భారీబందోబస్తు ఏర్పాట్లు జరుగుతున్నాయి. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి అన్నిఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్లుసైతం ఏర్పాట్లను పర్యవేక్షించి సన్నాహక సమావేశాలను నిర్వహించారు.

బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటి, పురపాలక, పరిశ్రమలశాఖ మంత్రి కేటీఆర్ ఈనెల 9న మహబూబాబాద్, హన్మకొండ, భూపాలపల్లి జిల్లాల్లో పర్యటించనున్నారు. శుక్రవారం మంత్రి కేటీఆర్ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ పశ్చిమ, వరంగల్ తూర్పు నియోజకవర్గాల్లో సుడిగాలి పర్యటన చేశారు. పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి సంబంధించి హన్మకొండ కుడా మైదానంలో ఏర్పాటు చేసిన సభలో చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్‌ను గెలిపించాలని కోరారు. సభకు పార్టీ శ్రేణులు ఆశించినస్థాయిలో ప్రజలు హాజరు కాలేదు. ప్రైవేటు పాఠశాలలు, కాలేజీల బస్సులను ఏర్పాటు చేసి తరలించారు. మంత్రి కేటీఆర్ ప్రసంగం రొటీన్‌గా వుండడంతో ప్రజలను ఆకట్టుకోలేకపోయింది.

మంత్రి కేటీఆర్ పర్యటన ఉదయం 9.30 గంటలకు ప్రారంభం కావాల్సి వుండగా, 10.40 గంటలకు ప్రారంభమైంది. మడికొండలో ఏర్పాటు చేసిన క్వాడ్రంట్ సాఫ్ట్‌వేర్ కంపెనీ ప్రారంభోత్సవానికి ఎక్కువ సమయం పట్టింది. ఇది తూర్పు నియోజకవర్గం పర్యటనపై తీవ్ర ప్రభావం చూపింది. పర్యటన యావత్తు హడావుడిగా సాగింది. షెడ్యూల్‌కు భిన్నంగా కార్యక్రమాలు ముందున్నవి వెనుక, వెనుకున్నవి ముందు జరిగాయి. దీంతో అధికారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

'తూర్పు'లో స్పందన కరువు

వరంగల్ తూర్పునియోజకవర్గంలో జరిగిన బహిరంగ సభకు ప్రజల నుండి స్పందన కరువైంది. ప్రజలు పెద్దసంఖ్యలో హాజరైనా వారిని కళాకారులు సైతం ఆకట్టుకో లేకపోయారు. కళాకారుల ఆటా, పాటకు సైతం ప్రజలు స్పందించక పోవడం గమనార్హం. మంత్రి కేటీఆర్ ప్రసంగం సైతం ప్రజలు పట్టించుకోలేదనిపించింది. నరేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. మంత్రి కేటీఆర్ పర్యటన పార్టీ శ్రేణుల్లో జోష్ నింపేదిగా లేకపోవ డం చర్చనీయాంశంగా మారింది.

కాంగ్రెస్‌పై దృష్టిసారించిన కేటీఆర్

బహిరంగసభల్లో మంత్రి కేటీఆర్ కాంగ్రెస్ పార్టీని విమర్శించడంపైనే దృష్టిసారించినట్లు కనిపించింది. గత 55 ఏండ్లుగా తెలంగాణను పీల్చి పిప్పి చేసింది కాంగ్రెస్ అని ఆరోపించారు. తెలంగాణ విషయంలో ముందు నుండి కాంగ్రెస్ పార్టీ స్వార్థపూరితంగా వ్యవహరించిందన్నారు. ఎన్నికల సందర్భంలో ఆగమాగం కాకుండా సంక్షేమ ఫలాలను అందించిన బిఆర్ఎస్‌కు ఓటు వేయాలని పిలుపునిచ్చారు.

పోలీసుల ముందు చూపు

మంత్రికేటీఆర్ పర్యటనను అడ్డుకునే అవకాశాలున్నాయని భావించిన వరంగల్ పోలీసుకమిషనర్ ఏవీ.రంగనాథ్ ఆందోళనలు చేస్తున్న సంస్థలు, నాయకులను పిలిచి వినతిపత్రాలు ఇవ్వడానికి అవకాశం కల్పిస్తామని, పర్యటనను అడ్డుకోవద్దని కోరారు. దీంతో ఆయా సంస్థలు, నాయకులు పోలీసు కమిషనర్ సూచన మేరకు మడికొండ ఐటిపార్క్‌కు వచ్చారు. మంత్రి కేటీఆర్‌కు కెయు జాక్ నాయకులు, ఆశావర్కర్ల సమస్యలపై సిఐటియు, మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై సీఐటీయూ నేతలు వినతిపత్రాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కేయూ జాక్‌నేతలకు త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని హామీనిచ్చారు. ఆశావర్కర్ల సమస్యలపై మాత్రం మంత్రి కేటీఆర్ అసహనం వ్యక్తం చేసి కార్మిక సంఘాల నేతలపట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడంతో వారు అసంతృప్తి వ్యక్తంచేశారు. మంత్రి కేటీఆర్ పర్యటనకు ఆటంకాలు కలుగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంలో పోలీసు అధికారులు సఫలమయ్యారు.

9న తొర్రూరు, పరకాల, భూపాలపల్లికి కేటీఆర్

ఈనెల 9న పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు, హన్మకొండ జిల్లాలోని పరకాల నియోజకవర్గ కేంద్రం, భూపాలపల్లి జిల్లాకేంద్రంలో మంత్రి కేటీఆర్ పర్యటించనున్నారు. ఈ మేరకు ఆయా ప్రాంతాల్లో ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు సన్నాహక సమావేశాలను నిర్వహించి పర్యటన విజయవంతానికి తీసుకోవాల్సిన చర్యలను అధికారులకు వివరించారు. ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో త్వరలోనే ఎన్నికల షెడ్యూల్ విడుదలవుతుందని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా అన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు బహిరంగసభలు పెట్టి విజయావకాశాలను మెరుగుపరుచుకోవాలని భావిస్తున్నారు.

ఎంజీఎంలో ప్రజలకు ఎంఆర్ఐ సేవలు : ఎర్రబెల్లి ఎర్రబెల్లి

నవతెలంగాణ-మట్టెవాడ

గత కొన్ని రోజులుగా వరంగల్ ఎంజిఎం ఆసుపత్రిలో మూతపడ్డ ఎమ్మార్ఐ సేవలు పున:ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పేర్కొన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఎమ్మార్ఐ స్కానింగ్ సెంటర్‌ను శనివారం మంత్రి ఎర్రబెల్లి ప్రారంభించారు. టైప్-1, 2 మధుమేహ ప్రత్యేక క్లినిక్‌ను శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్‌లు ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రూ.10.60 కోట్లతో ఎంజీఎంలో ఏర్పాటుచేసిన న్యూస్ అత్యాధునిక రహిత ఎంఆర్ ఐ, హీలియం, స్కానింగ్ కేంద్రం దక్షిణ భారతదేశంలో మొదటిదనీ, మన దేశంలోనే ఇది మూడో కేంద్ర మని ఆయన తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో మెరుగైన వైద్యసేవలు అందిస్తూ దేశవ్యాప్తంగా ఆరోగ్య సూచికల్లో తెలంగాణ మూడవ స్థానానికి చేరుకుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల పడకల దగ్గర నుంచి మెడిసిన్, ఆసుపత్రుల వసతులు,వైద్యంతో పాటు వైద్య విద్య, మెడికల్ కాలేజీల సీట్లు ఇలా ఒక్కటి కాదు వైద్యరంగంలో అన్నిరకాల అభివృద్ధి సాధించి తెలంగాణ దేశానికే మోడల్ గా నిలిచిందని మంత్రి తెలిపారు. వరంగల్ నగరంలో త్వరలో 24 అంతస్తులతో ఏర్పాటు చేస్తున్నహెల్త్ సిటీ ప్రారంభమై 36 మెడికల్ విభాగాల ద్వారా కిడ్నీ, హార్ట్ ట్రాన్స్‌ప్లాంట్ వంటి వైద్య సేవలందిస్తామన్నారు. ఎంజీఎంలో కరోన సమయంలో డాక్టర్లు చేసిన సేవలు వెలకట్టలేనివని, ముఖ్యమంత్రి స్వయంగా కరోన సమయంలో ఎంజీఎం సందర్శించి వైద్యులను అభినందించారని అన్నారు. అనుభవం గల వైద్యులు ఈ ఆసుపత్రిలో స్టెంట్, ఓపెన్ హార్ట్ సర్జరీలు చేయడం అభినందనీయమన్నారు.1000 పడకలకు అప్‌గ్రేడ్ చేస్తూ ఎంజీఎం ఆసుపత్రి రూపురేఖలు మార్చిన సీఎం కేసీఆర్, ఆరోగ్యశాఖమంత్రి హరీష్‌రావులకు కృతజ్ఞతలు తెలిపారు.

శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగంలో సమూల మార్పులు చేపడుతూ ముందుకు వెళుతున్న నేపథ్యంలో, ఒక అత్యాధునికమైన ఎంఆర్ఐ స్కాన్ వరంగల్ ఎంజీఎం లో నెలకొల్పడం జరిగిందని అన్నారు. అంత ప్రైవేటు తో పోటీపడే విధంగా ప్రభుత్వ రంగం కూడా తెలంగాణలోని అనేక కార్పొరేట్ హాస్పిటల్ దీటుగా వరంగల్ ఎంజీఎం లో ఎంఆర్ఐ స్కాన్ పెట్టడం శుభ పరిణామమని, భావించాలని చెప్పారు. తోడ్పాటునందించిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు తన్నీరు హరీష్ రావు, ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఎంజీఎం అభివద్ధికి విశేష కషి చేశారని ఆ కాలంలో 690 పడకలతో ఉన్న ఎంజీఎం ఆసుపత్రిని వెయ్యి పడకలు గా తీర్చిదిద్దామని దానికి సంబంధించిన నిధులు కూడా తీసుకొచ్చామని చెప్పారు. ఎంజీఎం బాగుంటే ప్రజల ఆరోగ్యం కూడా బాగుంటుందని దఢ సంకల్పంతో ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు పోతున్నామని చెప్పారు. వరంగల్ తూర్పు శాసనసభ్యులు నన్నపనేని నరేందర్ మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో ఎంజీఎం ఆసుపత్రి ద్వారా అందించిన సేవలు మరువలేమన్నారు. వరంగల్ నగరంలో 1250 కోట్ల రూపాయల వ్యయంతో అత్యాధునిక 24 అంతస్తుల ఆసుపత్రి త్వరలో పూర్తయి ప్రజలకు అందుబాటులోకి వస్తుందన్నారు. సామాన్య ప్రజలకు ఏంఆర్ఐ స్కాన్ చేసుకొనుటకు 5000 వేల రూపాయలు భరించలేని ఉద్దేశంతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రణాళిక ప్రకారం పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రామ తేజస్విని, ఆసువత్రి పర్యవేక్షకులు చంద్ర శేఖర్, ఆర్ఎంఓ హరీష్ రావు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.



చెక్‌డ్యాం, రోడ్డు నిర్మాణాలకు రూ.250 కోట్లు : మంత్రి



నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలం పెద్దకొర్పోలు- చిన్నకొర్పోలు, నాగారం- నక్కలగుట్ట తండా గ్రామాల నడుమ ఉన్న వట్టెవాగుపై హైలెవల్ బ్రిడ్జితోపాటు రోడ్డు నిర్మాణంకు రూ.250 కోట్లు కేటాయించి అభివృద్ధి పనులను రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు శనివారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డితోకలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా ఎదురుచూస్తున్న నాలుగు గ్రామాల చిరకాల కలసాకారం కానుందన్నారు. గత పాలకులు వట్టెవాగుపై వట్టిమాటలు చెబుతుంటే నేడు ఆ గ్రామాల ప్రజల కలను సాకారం చేసే దిశగా అభివృద్ధి పనులు ఆరంభంకానున్నాయన్నారు. వట్టెవాగులపై చెక్‌డ్యాంలు, హైలెవల్ బ్రిడ్జితోపాటు అలంఖానిపేట నుంచి పెద్దకొర్పోలు మీదుగా చిన్నకొర్పోలు వరకు 4,67 కిలోమీటర్లు బీటీ రోడ్డును సైతం నిర్మించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు మహబూబ్‌పాష, వెంకట్‌రెడ్డి, ఆశమ్మ, సుదర్శన్, అనంతలక్ష్మీరవి, ఉపసర్పంచ్ ఇంద్రసేనారెడ్డి,ఎంపీటీసీలు సుకన్యచెన్నారెడ్డి, శ్రీనివాస్, జెడ్పీఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న, పార్టీమండల అధ్యక్షులు సూరయ్య, ఎంపీపీ రమేష్‌నాయక్, జెడ్పిటిసి సరోజనహరికిషన్, సొసైటీ చైర్మన్లు మారం రాము, దామోదర్‌రెడ్డి, సంపత్‌రావు, రమేష్‌యాదవ్, రవీందర్‌రెడ్డి, సోమయ్య, యం.రవి, రాజిరెడ్డి, చెన్నకేశవరెడ్డి, శ్రీనివాస్, సారంగం, బిక్షపతి, బాలక్రిష్ణ, శివకుమార్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు ...

నెక్కొండ మండలం అప్పల్‌రావుపేటకు చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు మార్త మూర్తితోపాటు మరో 20 మంది మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యే పెద్దిసుదర్శన్‌రెడ్డి సమక్షంలో శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. మార్త మూర్తితోపాటు కార్యకర్తలకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ మండల అధ్యక్షులు సంగని సూరయ్య, మాజీ సొసైటీ వైస్ ఛైర్మన్ యాసం బాలక్రిష్ణ, గ్రామపార్టీ అధ్యక్షులు దామోదర్, కొయ్యడ శ్రీనివాస్, యాసం శ్రావణ్, దొడ సతీష్, బోళ్ల భూపాల్, మండ రమేష్, సురేష్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీలో నగదు బదిలీకై ముట్టడి



నవతెలంగాణ-నర్సంపేట

గొర్రెల పంపిణీలో నగదు బదిలీకై ఈ నెల 9న నిర్వహించనున్న పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ కార్యాలయ ముట్టడిని జయప్రదం చేయాలని జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి పరికి మధూకర్ కోరారు. శనివారం ఆర్‌అండ్‌బీ గెస్టు హౌజ్‌లో జిల్లా అధ్యక్షులు నగరబోయిన సారంగరం అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వతం జూన్ 9న రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు హడావిడి చేసి నమ్మించి మోసగించిందన్నారు. రెండోవిడుతలో 12600ల మంది లబ్దిదారులు ఉండగా 1120 మందిని డీడీలు చెల్లించారన్నారు. కేవంల 520 మంఉకి మాత్రమే పంపిణీ చేసి చేతులు దులుకున్నారని తెలిపారు. 600ల మంది 9 నెలలుగా డీడీలు చేసి ఎదురు చూస్తున్నారన్నారు. ప్రభుత్వం పంపిణీ చేయకుండా కాలయాపన చేయడం వల్ల లబ్దిదారులు అప్పుల పాలైతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లాకు 720 యూనిట్‌లను మాత్రమే ఇచ్చారన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ సమీపిస్తున్నందున 12,080 మందికి ఎలా పంపిణీ చేస్తారని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నగదు బదిలీ ద్వారా లబ్దిదారులకు ఆర్థిక సహాయం అందజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం హైదరాబాలోని డైరెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ముట్టడి ఆందోళనకు అత్యధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

ఈ సమావేశంలో సంఘం గౌరవ అధ్యక్షులు చల్ల మల్లయ్య, జిల్లా సహాయ కార్యదర్శి కుండె లింగస్వామి, జిల్లా కమిటీ సభ్యులు జక్కుల మల్లేష్, నాంచారి కుమారస్వామి, పోతరబోయిన చంద్రమౌళి, తోటకూరిరాజాలు, కుక్కల సతీష్, కొమ్ము కట్టయ్య, పైడిపెల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని ఏనుగల్లులో బీజేపీ ఆధ్వర్యంలో శనివారం ప్రధాన మంత్రి మోదీ చిత్రపటానికి జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, మండల అధ్య క్షుడు జాటోత్ శ్రీనివాస్‌నాయక్ ఆధ్వర్యంలో శనివారం పాలాభిషేకం నిర్వ హించారు. పసుపు బోర్డు, గిరిజన వర్సిటీ ఏర్పాటు చేయటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ ఉపాధ్యక్షుడు తిరుపతిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కుడికాల శ్రీధర్, 43వ డివిజన్ అధ్యక్షుడు రామిరెడ్డి, రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గసభ్యుడు వినోద్,నరసయ్య, రాజు, రాము లు, రవి, యాకన్న పద్మ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులపై దాడులను నిరసిస్తూ డీవైఎఫ్ఐ ధర్నా



నవతెలంగాణ-మట్టెవాడ

దేశరాజధాని ఢిల్లీలో న్యూస్‌క్లిక్ తదితర మీడియా సంస్థలపై, జర్నలిస్టులపై జరిగిన దాడులను నిరసిస్తూ వరంగల్ జిల్లాలోని తిమ్మాపూర్ క్రాస్ రోడ్ వద్ద శనివారం డివైఎఫ్ఐ నిరసన కార్యక్రమన్ని చేపట్టారు. మీడియా స్వేచ్ఛను హరిస్తే ఖబర్దార్ ఢిల్లీ పోలీసుల వైఖరిని ఖండించండి భావ ప్రకటన స్వేచ్ఛను కాపాడుదాం రాజ్యాంగ హక్కులను గౌరవించాలంటూ డివైఎఫ్ఐ జిల్లా కమిటీ పెద్ద ఎత్తున నినదించింది. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ వరంగల్ జిల్లా కార్యదర్శి ధర్మారపు సాంబమూర్తి మాట్లాడుతూ దేశంలో అధికారంలో ఉన్నపాలకులు మీడియా స్వేచ్ఛను హరిస్తున్నారని అదేవిధంగా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని అందులో భాగంగానే రెండు రోజుల క్రితం ఢిల్లీ కేంద్రంగాన్యూస్ క్లిక్ రిపోర్టల్ కార్యాలయం పైన అందులో పనిచేస్తున్న 47 మంది జర్నలిస్టుల పైన ఢిల్లీ స్పెషల్‌బ్రాంచ్ పోలీసులు దాడులు చేశార న్నారు. ఎందుకు అరెస్టులు చేస్తున్నారో ? ఎందుకు సోదాలు చేస్తున్నారో? తెలియకుండా చీకటి రాత్రిని తలపించే విధంగా ఢిల్లీ పోలీసుల వ్యవహారం కనబడతా ఉందనీ జర్నలిస్టులపై ఉపచట్టాల కింద కేసులు నమోదు చేస్తామని చెప్పి వారిని భయభ్రాంతులకు గురిచేస్తుందన్నారరు. నిజంగా ఉపచట్టం నేడు దేశద్రోహం లేదా ఉగ్రవాదం దేశరహస్యాలనువిదేశాలకు చేరవేసే ప్రక్రియ చేసినప్పుడు ఉప చ ట్టాలను అమలు చేయాలి కానీ మీడియామిత్రులు స్వేచ్ఛగా వారి భావ ప్రకటనను బహిర్గతం చేసినంత మాత్రాన ఈ రోజు పెద్ద ఎత్తున వారి మీద దాడులు చేసి వారి ల్యాబ్ టాప్ కంప్యూటర్లు స్వాధీనపరుచుకొని దాడులు జరిపిన తీరు తీవ్రదిగ్భ్రాంతిని గురిచేస్తుందని అన్నారు. ప్రజాస్వామ్య రాజ్యాంగ విలువలు రోజు రోజుకు హరించుకుపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి అప్రజాస్వామిక చర్యలకు నిరసనగా డివైఎఫ్ఐ వరంగల్ జిల్లా తమ గళాన్ని వినిపించడం జరిగిందిని కేంద్ర ప్రభుత్వం ఆ ప్రకటిత ఎమర్జెన్సీని అమలు చేస్తూ మీడియా మీద పౌర సంస్థల మీద ఉక్కు పాదం మోపడం సహించరానిదని సాంబమూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు మాము నూరు అనూష, తాత స్వాతి, జిల్లా సహాయ కార్యదర్శి బొక్క చిరంజీవి, జిల్లా కమిటీ సభ్యులు బేతి రాజేష్, రజియా, రంగశాయిపేట ఏరియా కమిటీ సభ్యులు నరసింహ రాజు, బద్రిషమీనా, ప్రతిభ గోగుల బాబు, నాగరాజు, పాల్గొన్నారు.

9న మంత్రి కేటీఆర్ రాక : కలెక్టర్ సిక్తాపట్నాయక్



నవతెలంగాణ-డెస్క్

ఈ నెల 9న పరకాలకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు కేటీఆర్ వస్తున్నారని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిలు అన్నారు .శనివారం పట్టణంలోని నూతనంగా నిర్మించిన మున్సిపాలిటీ కార్యాలయ భవనం, రెవెన్యూ డివిజన్ కార్యాలయం , తహశీల్దార్ కార్యాలయాల భవనాలను పరిశీలించి సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 114 కోట్ల 65 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన భవనాలను మంత్రి కేటీఆర్ చే ప్రారంభించడం జరుగుతుందని అందుకు ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు ఏర్పడకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు. పశువుల సంత మైదానంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు .

జీఎస్ఆర్‌కు అవకాశం ఇవ్వాలి



నవతెలంగాణ-శాయంపేట

రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావుకు ఒక్క అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించి ఆయన పనితనాన్ని చూడాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని కొప్పుల, వసంతపూర్ గ్రామాలలో శనివారం కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ గ్యారంటీ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఏరుకొండ శంకర్, వంగాల తిరుపతిరెడ్డి, చాడ రామ్ రెడ్డి, ప్రవీణ్, సతీష్, హింగే భాస్కర్, దామోదర్, ప్రభాకర్ పాల్గొన్నారు.

9న పశుసంవర్ధక శాఖ కార్యాలయం ముట్టడి



నవతెలంగాణ-హన్మకొండ

గొర్రెల పంపిణీకి సరిపడా నిధులు కేటాయించి,నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 9న రాష్ట్ర పశుసంవర్ధక శాఖ కార్యాలయాన్ని ముట్టడికి వేలాది మంది గొల్ల కురుమలు తరలి రావాలని గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం (జీఎంపీఎస్) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శాతబోయిన రమేష్, కాడబోయిన లింగయ్య పిలుపునిచ్చారు. శనివారం సంఘం జిల్లా ఆఫీసు బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షులు శాతబోయిన రమేష్ అధ్యక్షతన రాంనగర్ లోని ఓ ప్రైవేట్ హాల్లో జరిగింది. ఈ సందర్భంగా లింగయ్య మాట్లాడుతూ జూన్ 9వ తేదీన రెండో విడుత గొర్రెల పంపిణీ ప్రారంభించినట్లు హడావిడి చేసి అందరికీ గొర్రెలిస్తామని నమ్మించి జిల్లా వ్యాప్తంగా 7845 మందికి ఇవ్వాల్సి ఉండగా 2000 డీడీలు కట్టించి ఏళ్ళు గడిచాయి ఐదు 920 నెలల్లో కేవలం మందికి మాత్రమే పంపిణీ చేశారు. జిల్లాలో సుమారు 1245 మంది గొల్ల,కురమలు రూ.43750 చొప్పున డీడీలు తీసి రూ.54. 55.6250లు ప్రభుత్వ ఖాతాలో జమ చేసి ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ వస్తే నిధులు విడుదల చేసే అవకాశం లేనందున మిగిలిన 7845మంది తమ పరిస్థితిఏంటని గొల్ల కురుమలు ఆందోళన చెందుతున్నారన్నారు. ఎన్సీడీసీ అప్పు ఇవ్వలేమని చేతుల ెత్తేసినందున, రాష్ట్రంలో ఇంకా మిగిలిన 3.5లక్షల మందికి కావాల్సిన రూ.6100 వేల కోట్ల నిధుల్ని రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రత్యేకంగా ఇచ్చి నగదు బదిలీ చేసి గొర్లకాపరులకు నచ్చినచోట ఇష్టమొచ్చిన గొర్రెలు కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.

ఇప్పటికే జీఎంపీఎస్ ఆధ్వర్యంలో దశలవారిగా అనేకసార్లు ఆందోళనలు చేపట్టినా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడం వల్ల తప్పని స్థితిలో అక్టోబర్ 9న హైదరాబాదులోని. రాష్ట్ర పశు సంవర్ధక శాఖ కార్యాలయాన్ని ముట్టడి చేయాలని నిర్ణయించించామని తెలిపారు.ఈ కార్యక్రమానికి గొల్లకురుమలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమ్మయ్య వేల్పుల రమేష్ నారాయణ చేరాలు. పర్వతాలు. సాంబరాజు. రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సమాజ ప్రయోజనం కోసమే సాంకేతిక వేదిక

- **వరంగల్ నిట్ ప్రొఫెసర్ కే.శ్రీధర్**

నవతెలంగాణ-హసన్‌పర్తి

సమాజ ప్రయోజనం కోసమే సాంకేతిక వేదిక నిట్ వరంగల్ ప్రొఫెసర్ కె.శ్రీధర్ అన్నారు. మండలంలోని ఎర్రగట్టుగుట్ట క్రాస్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల క్యాంపస్‌లో శనివారం స్కోపస్ ఇండెక్స్ 5వ అంతర్జాతీయ సదస్సు కిట్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అశోక్‌రెడ్డి అధ్యక్షతన శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎలక్ట్రానిక్స్ గ్రాడ్యుయేట్లు వీఎల్ఎస్ఐ ప్రక్రియలను ఆప్టిమైజ్ చేయడంలో అమూల్యమైన ఇమేజ్ రికగ్నిషన్, నైపుణ్యాల వంటి పనుల కోసం, న్యూరల్ నెట్‌వర్క్‌లను అభివద్ధి చేయడానికి, విస్తరించడానికి వాటిని ఉపయోగించుకోవచ్చన్నారు. అధ్యాపక పరిశోధకులందరూ అధునాతన సాంకేతికతలపై పని చేయాలని, సామాన్యుల అవసరాల కోసం వాస్తవ ప్రపంచ సమస్యల ద్వారా ప్రత్యక్ష ప్రాజెక్టులు చేసేలా విద్యార్థులను ప్రేరేపించాలన్నారు. సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించడానికి సాంకేతిక వర్క్‌షాప్‌లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. అనంతరం కాన్ఫరెన్స్ చైర్ కన్వీనర్, ప్రొఫెసర్ డాక్టర్ బి. రమాదేవి మాట్లాడుతూ వర్క్‌షాప్ విద్యార్థుల పరిశోధనా సమాజంలో సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించిందన్నారు. ఈ రెండు రోజుల అంతర్జాతీయ సమావేశాలలో 5 వేదికలలో 17 దేశాల నుండి పరిశోధన ప్రతినిధులు సమర్పించిన 70 నాణ్యమైన పరిశోధనా పత్రాలు ఉన్నాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ చైర్ హెడ్ డాక్టర్ యం.రాజు, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ హెడ్ పీఎస్‌డీ డాక్టర్ డి.ప్రభాకరాచారి, కోఆర్డినేటర్స్ డాక్టర్ కె.రాముడు, డాక్టర్ కె.సౌజన్య, కోకోఆర్డినేటర్స్ అబ్దుల్ ముఖీమ్, సీహెచ్.పవన్ కుమార్, సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ జి. రఘోత్తమరెడ్డి, ఈ.సురేష్, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ చిరంజీవి, డాక్టర్ తరుణ్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.



కేటీఆర్ దొర అహంకార వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

- **సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొట్ల చక్రపాణి, సారంగపాణి**







నవతెలంగాణ-హన్మకొండ

శుక్రవారం హన్మకొండకు మంత్రి కేటీఆర్ రాక సందర్భంగా ఆశ, మధ్యాహ్న భోజన కార్మికులు తమ సమస్యలపై వినతిపత్రం ఇవ్వడానికి వెళ్లిన నాయకులపై దొర అహంకారంతో చేసిన అబద్ధపు, అనుచిత వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొట్ల చక్రపాణి డిమాండ్ చేశారు. శనివారం మంత్రి వ్యాఖ్యలను నిరసిస్తూ ఏకశిలా పార్కు నుండి కాళోజి జంక్షన్ వరకు ర్యాలీ చేపట్టి రాస్తారోకో నిర్వహించారు. ఈ రాస్తారోకోని ఉద్దేశించి చక్రపాణి మాట్లాడుతూ ఆశావర్కర్లు తమ సమస్యల పరిష్కారం కోసం అనేకసార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయినా ఫలితం లేకపోవడంతో కడుపు మండిన ఆశలు సమ్మె చేస్తూంటే సీఐటీయూ వారికి అండగా నిలబడ్డదని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ హనుమకొండకు వచ్చిన సందర్భంలో యూనియన్ ప్రతినిధి బృంధం సమస్యలు మంత్రి దృష్టికి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేయగా మంత్రి పనికిమాలిన సంఘాలు, పనికిమాలినోళ్లు రెచ్చగొడితే ఆశ కార్యకర్తలు సమ్మె చేస్తున్నారని అనడం విడ్డూరంగా ఉందని అన్నారు. సంఘాలు పనికిమాలిన వంటే బిఆర్ఎస్ అనుబంధ బీఆర్‌టీయూ యూనియన్‌కు నాయకత్వం వహిస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా పనికిమాలినోల్లేనా అని ఆయన ప్రశ్నించారు. అలాగే మంత్రి దేశంలో ఎక్కడ లేని విధంగా ఎక్కువ గౌరవేతన ఆశలకు ఇస్తున్నామని చెప్పడం పచ్చి అబద్ధం. మనపక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్లో రూ.10వేలు ఫిక్స్ జీతం ఇస్తున్నారు. హర్యానా, కేరళ, ఢిల్లీ లాంటి అనేక రాష్ట్రాల్లో రూ.12 వేలు జీతం ఇస్తున్నారు. తెలంగాణలో గౌరవేత నం కాదు. పనినిబట్టి పారితోషకం పేరుతో రూ.9750లు మాత్రమే. ఇవి కూడా నెలకు మొత్తం డబ్బులు వస్తాయన్న గ్యారెంటీ లేదు. పారితోషికం అనే విషయం మంత్రి గారికి తెలియకపోతే తెలుసుకోవాలని ఆయన సలహా ఇచ్చారు. ఆశాలు అడుగుతుంది. పనినిబట్టి పారితోషకం కాకుండా ఫిక్స్ జీతం రూ.18వేలు నిర్ణయించాలని ఇతర డిమాండ్లు ప్రభుత్వం తరపున మంత్రి ఏమి చేస్తారో చెప్పాలి. గాని అనుచిత, అబద్ధపు వాక్యాలు చేయడం సరికాదని ఆయన అన్నారు. ఇప్పటికైనా మంత్రిగారు ఆ వాక్యాలను వెనక్కి తీసుకోవాలని ,ఆశల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ రాస్తారోకొలో ఆశా యూనియన్ జిల్లా నాయకులు శ్రీవాణి, యాకుబి ,రమ శ్వేత సంధ్య, ఎల్లమ్మ, మహేశ్వరి, కరుణశ్రీ, సుభాషిని, స్వప్న, శారద, సుమలత సమత రాధ తో పాటు ఆశాలు పాల్గొన్నారు.

కేటీఆర్ క్షమాపణ చెప్పాలని ధర్నా, రాస్తారోకో

హసన్‌పర్తి : మంత్రి కేటీఆర్ ఆశాలకు క్షమాపణ చెప్పాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల సారంగపాణి డిమాండ్‌చేశారు. ఆశాల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం కోసం శుక్రవారం మంత్రి కేటీఆర్‌ను కలిస్తే ఆశాల పట్ల, యూనియన్ల పట్ల అనుచితంగా మాట్లాడడాన్ని నిరసిస్తూ శనివారం సీఐటీయూ జిల్లా కమిటీ పిలుపులో భాగంగా కరీంనగర్-హనుమకొండ ప్రధాన రహదారిపై అరగంటపాటు ధర్నా రాస్తారోకో నిర్వహించారు. దీంతో ఇరువైపుల పెద్ద ఎత్తున ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. విషయం తెలిసిన ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి హుటాహుటిన పోలీసు సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని ఆందోళనకారులను అదుపులోకి తీసుకొని శాంతింపజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుల్ల అశోక్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా హాజరైన సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల సారంగపాని మాట్లాడుతూ ఆశాల పట్ల, యూనియన్‌ల పట్ల మంత్రి కేటీఆర్ చేసిన వాఖ్యలపై బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మంత్రి తన మాటలను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశావర్కర్స్ యూనియన్ హసన్‌పర్తి, నాయకు రాలు బొక్క సునీత, మాచర్ల రజిత, సిహెచ్.రాజేశ్వరి, పంజాల సరిత, ధారాల సుమలత, దామెర నవమణి, కే.సరిత, ఎస్.రమాదేవి పాల్గొన్నారు.

భీమదేవరపల్లి : ఆశా కార్యకర్తల పట్ల మంత్రి కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద ఆశా కార్యకర్తలు శనివారం ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలు పద్మ, కల్పన, పుతిలి, స్వరూప, రమ, గంగా, జమున మాట్లాడు తూ మంత్రి కేటీఆర్ ఆశాలకు క్షమాపణ చెప్పాలని, తన మాటలను ఉపసంహరించుకోవా లన్నారు. రాస్తారోకో చేస్తుండగా చాలాసేపు ట్రాఫిక్ అంతరాయం జరిగింది.

కాంగ్రెస్ పాలనలో నియోజకవర్గంలో కోట్లాటలే : మంత్రి ఎర్రబెల్లి



నవతెలంగాణ-నెక్కొండ

తెలంగాణ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్‌పై మాట్లాడి, ఒప్పించి నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి నిధుల వరదకు అహర్నిషలు శ్రమిస్తున్నాడని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. నెక్కొండ మార్కెట్‌లో శనివారం జరిగిన ప్రగతి సభకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, ముఖ్య అతిథిగా మంత్రి ఎర్రబెల్లి హాజరై మాట్లాడారు. నర్సంపేట అంటే ఒక్కప్పుడు కాంగ్రెస్ పాలనలో కోట్లాటలే తప్పా అభివృద్ధి శూన్యంగా కానోచ్చిందన్నారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలను కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో అమలు చేస్తే దమ్ము కాంగ్రెస్‌కు ఉందా అని ప్రశ్నించారు. తెలంగాణలో సీఎం కేసిఆర్ ప్రవేశపెట్టే ఎన్నికల మానిఫెస్టోతో ప్రతిపక్ష కాంగ్రెస్, బిజెపిలకు నిద్రలేని రాత్రులుంటాయన్నారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ నాపై పోటీదారులు నియోజకవర్గ అభివృద్ధి విషయంలో సమాలోచనలు చేసుకోవాలని, నాడు, నేటి పరిస్థితులను కాంట్రాక్టర్ పద్ధతిలో బేరీజు చేసుకోవాలన్నారు. రైతు బిడ్డలుగా నేను, సీఎం కేసిఆర్‌కే రైతుల గోసల్ని తీర్చిన ఘనత దక్కుతుందన్నారు. రూ.80వేల కోట్లు ఖర్చు చేసి కాళేశ్వరం పూర్తిచేసి రెండు పంటలకు సమృద్ధిగా నీరందిస్తూ భూములన్ని సస్యశ్యామలం చేస్తూ రైతు కళ్లలో అనందం, సంతోషం కానవస్తోందన్నారు. నెక్కొండ మండల అభివృద్ధి ఒకే దశలో రూ.250 కోట్లు నిధులతో అభివృద్ధి ముందుకెలుతున్నామన్నారు. నెక్కొండ మండలం లోని గ్రామాల్లో ఎన్ని రోడ్లు వేసారోవారి విజ్ఞతకే ఒదిలేస్తానన్నారు. నర్సంపేట ని యోజకవర్గానికే 160 రకాల రైతు వ్యవసాయ యంత్రాల కోసం సబ్సిడిపై అందించేందుకు రూ.75 కోట్ల నిధులు మంజూరు చేయించామన్నారు. తెలంగాణలో కేసిఆర్ చేసిన అభివృద్ధితోపాటు రాబోయే ఎన్నికల మానిఫెస్టోతో ప్రతిపక్షాలకు మాట్లాడేందుకు మాటలుండవు, విమర్శలకే తావుండదన్నారు. అనంతరం పంటనష్ట పరిహారం చెక్కులను రైతులకు మంత్రి, ఎమ్మెల్యే పెద్ది స్థానిక నేతలతో కలిసి పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న, జెడ్పిటిసి సరోజనహరికిషన్, ఎంపీపీ జాటోత్ రమేష్, మండల పార్టీ అధ్యక్షులు సూరయ్య, సొసైటీ ఛైర్మన్లు మారం రాము, జలగం సంపత్‌రావు, గంట దామోదర్‌రెడ్డి, రమేష్‌యాదవ్, రవీందర్‌రెడ్డి, సోమయ్య, యం.రవి, రాజిరెడ్డి, చెన్నకేశవరెడ్డి, ఉపసర్పంచ్ వీరభద్రయ్య, సారంగం, బిక్షపతి, బాలక్రిష్ణ, శివకు మార్ వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామపార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

దత్తత గ్రామాల్లో మిగిలిన పనులను వెంటనే పూర్తి చేయాలి

- **ఎన్‌పీడీసీఎల్ సీఎండీ అన్నమనేని గోపాల్‌రావు**



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలం గాణ లిమిటెడ్, విద్యుత్ భవన్, నక్కలగుట్ట, హన్మ కొండ, కార్పొరేట్ కార్యాలయంలో శనివారం సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ అన్నమనేని గోపాల్‌రావు, డైరెక్టర్లు బి.వెంకటేశ్వరరావు, పి. సంధ్యారాణి, పి.మోహన్‌రెడ్డి, వి.తిరుపతిరెడ్డి కార్పొరేట్ కార్యాలయ సీజీఎంలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసమీక్షా సమావేశంలో సీఎండీ అన్నమనేని గోపాల్‌రావు మాట్లాడుతూ వివిధ సర్కిళ్లలో దత్తత తీసుకున్న గ్రా మాల్లో మిగిలిపోయిన పనులను పూర్తి చేయాలని సంబంధిత సి.జి.యంలను ఆదేశించారు. అలాగే ట్రిపింగ్స్, బ్రేక్ డౌన్స్, అంతరాయాలు జరగకుండా తీసుకుంటున్న చర్యలపై చర్చిస్తూ ట్రాన్స్ఫార్మర్ల ఫెయిల్యూర్లు అందుకు గల కారణాలు, రిపేర్ల పురోగతి, ట్రాన్స్ఫార్మర్ల తరలింపు, రోలింగ్ స్టాక్ ఉండేటట్లు చూడాలని అన్నారు. విద్యుత్ ప్రమాదాలు సాధ్యమైనంత వరకు తగ్గించాలని, వినియోగదారులకు ప్రమాదాల పట్ల జాగ్రత్త వహించేటట్లు వివరించాలని సి.జి.ఎంలను కోరారు. ట్విట్టర్, ఫోన్ ద్వారా వినియోగదారులు చేసుకున్న ఫిర్యాదులపై సత్వరమే స్పందించేటట్లు క్రింది అధికారులను ఆదేశించాలన్నారు. విధిగా ఫీల్డ్ సబ్ స్టేషన్ మేయింటేనెన్స్, లైన్లు, వినియోగదారులతో సత్ సంబంధాలు మెరుగు పడేల చూడాలని కోరారు. గిరి వికాసం, ఫుడ్ ప్రాసెసింగ్, టిఎస్‌ఐపాస్, టవర్స్, ఈవి ఛార్జింగ్ స్టేషన్లకు సర్వీసుల మంజూరుకు అందుకు తగ్గట్టుగా కార్యచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. రూ.50,000 పై బడిన రాని బకాయిలు ఉన్న యెడల వెంటనే వసూళ్ళు చెయ్యాలన్నారు. డిజిటల్ పేమెంట్స్ పెంచేల ప్రోత్సహించాల న్నారు. వర్క్ ఆర్డర్స్ పెండింగ్ లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు డైరెక్టర్ బి.వెంకటేశ్వర రావు, డైరెక్టర్ పి.సంధ్యారాణి, పి.మోహన్ రెడ్డి , వి.తిరుపతిరెడ్డి , సిజిఎంలు టి.సదర్ లాల్, వి.మోహన్ రావు, టి. మధు సూదన్, కె.కిషన్, అశోక్, రాజుచౌహాన్, సి.ప్రభాకర్, భీకంసింగ్, రవీంద్రనాథ్, జాయింట్ సెక్రటరి కె.రమేష్, కంపెనీ కార్యదర్శి కె. వెంకటేశం, జీఎంలు డిఈ (ఐటి) కె.అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



నవతెలంగాణ-హసన్‌పర్తి

చికిత్సపొందుతూ వ్యక్తి మృతి చెందిన ఘటన గుండ్ల సిం గారంలో చోటు చేసుకుంది. కేయూ ఇన్‌స్పెక్టర్ ముసుకు అబ్బయ్య కథనం ప్రకారం కేయూ పోలీసు స్టేషన్ పరిధి గుండ్ల సింగారంకు చెందిన నాంపల్లి మొగిళి మద్యానికిబానిసై నిత్యం మద్యం సేవించేవాడు. నిత్యం మద్యం సేవించి రావడం వల్ల పెరుగుతున్న పిల్లల ముందు కొంత ఇబ్బందికరంగా ఉందని నిత్యం వేధింపులతో కుటుంబ ప్రశాంతత దెబ్బతింటుందని కుటుంబ సభ్యులు వారించారు. ఈ క్రమంలో ఈ నెల 3వ తేదీన మద్యానికి అలవాటు పడిన మొగిళి తాగుడు మానలేక కుటుంబ సభ్యులు చెప్పిన మాటలు చెవికెక్కక మనస్థాపంతో గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. విషయం తెలిసిన భార్య లక్ష్మీతో పాటు కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్స నిమిత్తం ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషయమించడంతో ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ మొగిళి శనివారం మృతి చెందినట్లు ఎంజీఎం వైద్యులు తెలిపారు. మృతుని భార్య లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు రూ.26 వేలు ఇవ్వాలి

- **సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి**



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణా మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి సీఐటీయూ ఆధ్వర్యంలో డీఈఓ కార్యాలయం వద్ద దీక్ష చేస్తున్న కార్మికులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గతకొన్ని రోజులుగా ఆందోళన చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. చాలీచాలని వేతనాలతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే మధ్యాహ్న భోజన కార్మికులకు జీవో ఎంఎస్ నెంబర్ 8 ఎరియర్స్ తో సహా చెల్లించాలని, పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, గ్యాస్ సబ్సిడీ కల్పించాలని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులను న్యాయం జరగడం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే వారి న్యాయమైన డిమాండ్లను నెరవేరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ సీ నాయకులు చక్రపాణి, పాల్ ఆనంద్‌కుమార్, మధ్యాహ్న భోజన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

సుబేదారి : మధ్యాహ్న భోజన వంట కార్మికులకు వేతనాలను పెంచాలని ఏఐటీయూసీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ధర్ముల రాంమూర్తి డిమాండ్ చేశారు. శనివారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ తదనంతరం అదనపు కలెక్టర్ మహేందర్‌జీతో మధ్యాహ్న భోజనవంట కార్మికులకు వేతనాలను పెంచాలని, వంట సరుకులు, కోడిగుడ్లు, గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు. ఏఐటియుసి అనుబంధ తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఈ సందర్భంగా రాంమూర్తి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ 22 ఏళ్లుగా రూ.వేయి వేతనంతో మేము పెట్టుబడి పెట్టి వంటలు చేసి విద్యార్థులకు వడ్డిస్తూ, మా పెట్టుబడి డబ్బులు కూడా నెలల తరబడి పెండింగ్లో ఉండటం మూలానా వంటలు ఎలా చేయాలో ప్రభుత్వం , విద్యాశాఖ అధికారులు ఆలోచించాల్సిందిగా విజ్ఞప్తి చేశారని తెలిపారు. వంట కార్మికులకు ప్రమాద భీమా పథకం వర్తింపచేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో గడ్డం లలిత, బొంకూరి అయిలయ్య, ఇందిర,విజయ,రమా,రాధమ్మ, విజయ, కవిత, తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై కళా ప్రదర్శన



నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండల కేంద్రంలోని చౌరస్తాలో కలెక్టర్, సమాచార పౌరసంబంధాల శాఖ అధికారి పసునూరి రాజేంద్రప్రసాద్ ఆదేశాల మేరకు ఓటు హక్కు అవగాహనపై కళాప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బచ్చన్నపేట తాహసిల్దార్, ఆర్ఐ మాట్లాడుతూ డబ్బుకు మద్యానికి ఓటును అమ్ముకోవద్దని ఓటర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు బానోత్ గణేష్, గట్టగల్ల సంజీవ, పిన్నింటి రత్నం, జనగామ శంకర్, పన్నీరు శ్రీనివాస్, కేమిడి కనకరాజు, కారుపోతుల సోమయ్య, బిజ్జురి చంద్రశేఖర్, సంజీవ్ నాయక్, అనపర్తి స్వప్న, చెదిరి పద్మసల్ల చామంతి, సల్ల మమత, రంజాన్‌బీ తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం గోదాంను త్రైమాసిక తనిఖీ చేసిన కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ప్రాంగణంలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ గోదాంను అదనపు కలెక్టర్ సుహాసిని, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి శనివారం జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య త్రైమాసిక తనిఖీని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గోదాం పరిసరాలను, సిసి కెమెరాలను, విద్యుత్ సరఫరా, భద్రత, ఫైర్ సెక్యూరిటీ తదితర అంశాలను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో జనగామ ఈఆర్ఓ మురళీ కృష్ణ, తహసీల్దార్ మహిపాల్‌రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులు రావెల రవి, యు.రవి, విజయ్ భాస్కర్, సోమయ్య జె.కుమార్, ఎన్నికల విభాగం తహసీల్దార్‌లు ఏతేషాం అలీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం

- 50 పడకల ఆసుపత్రికి ప్రభుత్వం ఉత్తర్వులు
- జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్

నవతెలంగాణ-పాలకుర్తి




గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించేందుకు ప్రభుత్వం 50 పడకల ఆసుపత్రి నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ అన్నారు. నియోజకవర్గ కేంద్రం పాలకుర్తిలో 50 పడకల ఆసుపత్రిని మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో శనివారం ఎంపీపీ నల్ల నాగిరెడ్డితో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ ఆసుపత్రి నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రోహిత్ సింగ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి వరం లాంటిదన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లి ఆర్థికంగా ఇబ్బందులు పడకూడదనే సదుద్దేశంతో ప్రభుత్వం 50 పడకల ఆసుపత్రిని మంజూరు చేసిందని తెలిపారు. ఈనెల తొమ్మిదిన పురపాలక, ఐటీ శాఖల మంత్రి కేటీఆర్ శంకుస్థాపన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్, ఎంసిహెచ్ సూపర్డెంట్ డాక్టర్ సుగుణాకర్ రాజు, పాలకుర్తి సిఎస్సి సూపరిండెంట్ డాక్టర్ లింగమూర్తి, వైద్యాధికారిణి డాక్టర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు ఓటమి భయం

- దాడులను ప్రోత్సహిస్తున్న మంత్రి ఎర్రబెల్లి
- కాంగ్రెస్ ఎన్నారైల సంఘం రాష్ట్ర కన్వీనర్ తిరుపతిరెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



బిఆర్ఎస్ పార్టీకి ఓటమి భయం పట్టుకోవడంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై దాడులు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఎన్నారైల సంఘం రాష్ట్ర కన్వీనర్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు ఎర్రంరెడ్డి తిరుపతి రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో తిరుపతి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను గడపగడపకు ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం దేవరుప్పుల మండలం రామరాజుపల్లి, నిర్మాల గ్రామాల్లో చేపట్టిన కార్యక్రమానికి ఏఐసిసి కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్కతో పాటు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి పాల్గొన్నారని తెలిపారు. కాంగ్రెస్‌కు ఆదరణ భారీగా పెరగడంతో జీర్ణించుకోలేకనే మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కాంగ్రెస్ కార్యకర్తలపై బీఆర్ఎస్ కార్యకర్తలను దాడులకు ఉసిగొలుతున్నారని విమర్శించారు.తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలతో బీఆర్ఎస్‌లో వణుకు మొదలైందని తెలిపారు. కెసిఆర్ పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, మంత్రి ఎర్రబెల్లి ఎన్ని జిమ్మిక్కులు చేసిన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని తెలిపారు. నియోజకవర్గంలోని కాంగ్రెస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని కాంగ్రెస్ కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు అల్లం ప్రదీప్ రెడ్డి, గడ్డం యాకసోమయ్య, పాకనాటి రాహుల్, కురీస భాస్కర్ రెడ్డి, గోనే దామోదర్ రెడ్డి, ఘనగాని రాజేందర్ గౌడ్, ఎండి సలీం, భూక్య రవీందర్ నాయక్, మహేందర్ రెడ్డి, రాహుల్ నాయక్, వల్లపు యాదగిరి, లొంక శ్రీనివాస్, భానోత్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు మద్దతుగా సైకిల్ యాత్ర

నవతెలంగాణ-పాలకుర్తి

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును జగన్ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేయడంతో చంద్రబాబు నాయుడుకు మద్దతుగా తెలుగు తమ్ముళ్లు రఘునాథ్‌పల్లి నుండి రాజమండ్రి వరకు నిర్వహించే సైకిల్ యాత్రలో భాగంగా శనివారం సైకిల్ యాత్ర పాలకుర్తి మండలానికి చేరుకుంది. మండల కేంద్రంలో గల శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని కోరుతూ సైకిల్ యాత్ర రథసారథులు ఎస్‌కే రాజు, టిడిపి మండల అధ్యక్షుడు గజ్జలి (ల్యాబ్) వెంకన్నతో పాటు టిడిపి నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. చంద్రబాబు జైలు నుండి వెంటనే బయటికి రావాలని కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైకిల్ యాత్ర సారథులు జోరపాక జస్వంత్, కడకంచి నవీన్ కుమార్, టిడిపి మండల నాయకులు గుగులోతు రమేష్, గణపురం ఎల్లయ్య, పసులాది ఉపేందర్, కదుదుల రామ్ రెడ్డి, పెనుగొండ సోమనాదం తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదం - ముగ్గురికి గాయాలు

నవతెలంగాణ-లింగాలగణపురం



మండలంలోని వనపర్తి స్టేజి వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. నేల పోగుల గ్రామం నుండి వనపర్తి గ్రామానికి బైకుపై వెళుతుండగా బెల్లంపల్లి నుండి ఎర్రవరంకు వెళ్తున్న కారు ఢీకొట్టడంతో నేల పోగుల గ్రామానికి చెందిన కర్రే మిన్నమ్మ, గౌని రేణుక, గౌని రాజుకు తీవ్ర గాయాలు కాగా గ్రామస్తులు 108లో జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

ఇద్దరు అరెస్ట్ - రిమాండ్‌కు తరలింపు

నవతెలంగాణ-నర్సింహులపేట

మండలంలోని ఓ కేసుకు సంబంధించి ఇద్దరిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై సతీష్ తెలిపారు. వివరాల ప్రకారం.. వస్రం తండా గ్రామానికి చెందిన జాటోత్ నరేష్, రమేష్‌లు గత కొంతకాలంగా పాత కక్షల నేపథ్యంలో కావాలని కల్పించుకొని అతని భార్య జాటోత్ విజయపై జాటోత్ నరేష్ కుటుంబ సభ్యులు దాడి చేసి కొట్టి గాయ పరిచారని, అదే గ్రామానికి చెందిన జాటోత్ సీతారామ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు విచారణ చేయగా ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు. గతంలో వీరిపై కేసులు ఉన్నాయని ఎస్సై తెలిపారు.

ఇనుగుర్తి బీట్ అధికారిపై సస్పెండ్ వేటు

నవతెలంగాణ-ఇనుగుర్తి



తొర్రూరు రేంజ్ పరిధిలోని ఇనుగుర్తి (సౌత్) బీట్ అధికారిగా సుదీర్ఘ కాలంగా గత ఏడు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న యం.శ్రీధర్ పై సస్పెండ్ వేటు పడిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.వివరాలోకి వెలితే ఇనుగుర్తి (సౌత్) బీట్‌లోని కంపార్ట్ మెంట్ నెంబర్ 1148లో అక్రమణదారులచే అక్రమంగా దున్నిన వాస్తవాన్ని ఉన్నతధికారులకు తెలపకుండా గోప్యంగా ఉంచి చట్టబద్ధమైన విధుల పట్ల నిర్లక్ష్యం వహించినందుకు గాను సస్పెండ్ చేస్తూ శుక్రవారం జిల్లా అటవీ అధికారి సస్పెన్షన్ వేటు వేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

సాయుధ పోరాట స్ఫూర్తితో...

సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి

బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించండి

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

సాయుధపోరాట స్ఫూర్తితో రాబోయే ఎన్నికల్లో బూర్జువ భూస్వామ్య పార్టీలైన పార్టీలైన బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను రాబోయే ఎన్నికల్లో ఓడించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం పాలకుర్తి మండల కేంద్రంలో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి గుడివాడ చౌరస్తాలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమర వీరుల స్మారక స్థూపాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కనకా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వారసులు కమ్యూనిస్టులేనని, కానీ నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించి దేశ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తుందని అన్నారు. అన్ని కులాల మతాలను ఈ ప్రాంతంలో ఉన్న నైజాం రజాకాలతో పాటు ఈ ప్రాంతంలో ఉన్న జామీన్‌దారులు, జాగిర్దారులు దోపిడీ చేశారన్నారు. వాస్తవాలను చెప్పకుండా బిజెపి వక్రీకరించే ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను రాబోయే ఎన్నికల్లో ఓడించి దేశాన్ని కాపాడాలని ప్రజలకు పిలుపు నిచ్చారు.



ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సింగారపు రమేష్, రాపర్తి సోమయ్య, జిల్లా కమిటీ సభ్యులు బి.చందు నాయక్, చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మండల నాయకులు సోమసత్యం, సీనియర్ నాయకులు మాసంపల్లి నాగయ్య, రమావత్ మిట్య నాయక్, బచ్చు శ్రీలత, లక్ష్మీ నరసింహారెడ్డి, నక్క యాకయ్య, బెల్లి సంపత్, పనికిరా రాజు, కాకర్ల బాబు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై ...

ఉద్యమానికి సన్నద్ధం కావాలి

- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్తంగా మరో రైతాంగ ఉద్యమానికి రైతులు సన్నద్ధం కావాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ పిలుపు నిచ్చారు. తెలంగాణ రైతు సంఘం జనగామ జిల్లా స్థాయి శిక్షణ తరగతులు పాలకుర్తి మండల కేంద్రంలోని సోమేశ్వర ఫంక్షన్ హాల్‌లో జరుగుతున్నాయి. ఈ శిక్షణ తరగతులను తెలంగాణ రైతు సంఘం జెండాను రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందు నాయక్ అధ్యక్షతన నిర్వహించిన ప్రారంభ సభలో ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని, రైతులు కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలని, 13 నెలల పాటు ఢిల్లీ నడిబొట్టున పెద్ద ఎత్తున పోరాట ఫలితంగా మూడు రైతు వ్యతిరేక నల్ల చట్టాలను మోడీ ప్రభుత్వం పార్లమెంటు సాక్షిగా క్షమాపణ చెప్పి రైతు వ్యతిరేక చట్టాలను విరమించుకున్నదని



కానీ ఈ రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తిరిగి దొడ్డిదారిలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చే ప్రయత్నం చేస్తుందని ఈ ప్రయత్నాలను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ భవిష్యత్తులో మలి దశ రైతాంగ ఉద్యమానికి సన్నద్ధం కావాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక విధానాలకు వత్తాసు పలుకుతున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని సాగనంపాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు పండించిన అన్ని రకాల పంటలకు కనీసం మద్దతు ధరల నిర్ణయం చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాచర్ల సారయ్య, మంగ బీరయ్య, జిల్లా సహాయ కార్యదర్శి రామావత్, మీట్యా నాయక్, జిల్లా కమిటీ సభ్యులు పనికరి రాజు, బచ్చు శ్రీలత, రాజవ్వ, పుల్లయ్య, నక్క యాకయ్య, కుమారస్వామి, బండకింది బాల్ నారాయణ, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి సోమసత్యం రైతులు పాల్గొన్నారు.

కుట్టు శిక్షణలో మహిళ సంఘాల ఆందోళన

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

డిఆర్‌డిఏ ఆధ్వర్యంలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుట్టు శిబిరంలో శనివారం వంట ఏర్పాటు చేసే మహిళా సంఘాలకు మధ్య వివాదం చోటుచేసుకుంది.గతంలో మూడు శిక్షణా శిబిరాలలో కొంత మంది మహిళా సంఘాల గ్రూపులు శిక్షణకు వచ్చిన మహిళలకు వంట చేసి బిల్లులు తీసుకున్నారు. ఇప్పుడు కొత్తగా ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరానికి మేము వంట చేస్తామంటే... మేము చేస్తామని... మహిళా సంఘాలు ఒకరికొకరు రెండు గ్రూపులుగా చేరి వంటలు ఏర్పాటు చేశారు. స్థానిక సర్పంచ్ గ్రామ సిఏ మమ్ములను వంట చేయకుండా అడ్డుకుంటున్నారని శ్రీలక్ష్మి మహిళా సంఘ గ్రూపు సభ్యులు దోనుక ఏకాంత, సుజాత, యాక లక్ష్మి, మంగమ్మ తదితర మహిళలు ఆరోపించారు. మేము దళిత కుటుంబాలకు చెందిన వారమని మేము వండిన అన్నం తినకుండా అడ్డుకుంటున్నారని వారుఆరోపించారు.గ్రామ సీఏ మాకు వంట చేయమని చెప్పి వేరొకరిని రమ్మని పిలవడం మమ్ములను అవమానించడమే అని వారు అన్నారు. ఇప్పటికైనా స్థానిక సర్పంచ్ స్పందించి మాకు న్యాయం చేయాలని వారు కోరారు.



ప్రతి ఒక్కరికి అవకాశం కల్పిస్తాం : సర్పంచ్ కడెం యాకయ్య

గతంలో కొంతమంది మహిళలకు అవకాశం కల్పించాం ఇప్పుడు కూడా మరి కొంతమందికి అవకాశం విడుతలవారీగా కల్పిస్తున్నాం కావాలని కొంత మంది శిక్షణ శిబిరాలలో వచ్చి గొడవలు పెట్టించడానికి శిక్షణార్థులకు ఇబ్బందులు కల్పిస్తున్నారు. అందరికీ అవకాశం కల్పిస్తాం ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగే శిక్షణ శిబిరాలను ఎలాంటి ఆటంకాలు లేకుండా సహకరించారని సర్పంచ్ కోరారు.

జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే శంకర్ నాయక్ సతీమణి డాక్టర్ సీతామహాలక్ష్మి

నవతెలంగాణ-నెల్లికుదురు



కేసీఆర్‌తోనే తెలంగాణ సమగ్ర అభివృద్ధి చెందిందని, యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ సతీమణీ డాక్టర్ సీతామహాలక్ష్మి అన్నారు. మండలంలోని రాజుల కొత్తపల్లి మేచరాజుపల్లి ఎర్రబెల్లి గూడెం సీతారాంపురం పెద్ద తండా గ్రామాలలో బతుకమ్మ చీరలు, క్రికెట్ కిట్టు, గృహలక్ష్మి లబ్ధిదారులకు అనుమతి పత్రాలు శనివారం ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్ రావు రైతు సమన్వయ సమితి జిల్లా కోఆర్డినేటర్ బాలాజీ నాయక్‌తో కలిసి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువతకు జాబ్ మేళా 9న నిర్వహిస్తున్నామని, సుమారు 600 నుండి 700 మంది ఉపాధి దొరికే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో,ఆయా గ్రామాల సర్పంచులు బొమ్మెర అశోక్ గౌడ్, వెలిశాల లక్ష్మీ దేవేందర్ రావు, పరమేష్, తూళ్ళ సంధ్య వెంకటేశ్వర్లు, బొడగం సోమేశ్వరి చంద్రారెడ్డి, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పరిపాటి వెంకట్ రెడ్డి, వెన్నాకుల శ్రీనివాస్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ బిక్కు నాయక్, సర్పంచుల ఫోరం ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు బానోతు భీముడు నాయక్,బత్తిని అనిల్ గౌడ్, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ కాసం వెంకటేశ్వర రెడ్డి, తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కసర బోయిన విజయ్ యాదవ్, బిఆర్ఎస్ నాయకులు పొనుగోటి రామారావు,చినూరి మధుకర్, బాలకృష్ణ, భూముల శ్రీనివాస్, జంగా వంశీ యాదవ్, ఎడ్ల మహేష్, తూళ్ళ నితిన్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలే గెలిపిస్తాయి : పురుషోత్తం

నవతెలంగాణ-గంగారం

ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలే కాంగ్రెస్‌ను గెలిపిస్తాయని గంగారం మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ పేనుక పురుషోత్తం అన్నారు. కాంగ్రెస్ గ్యారంటీ లైన మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, యువ వికాసం చేయూత అనే 6 గ్యారంటీలు పైన పూనుగండ్ల కామారం మర్రిగూడెం గ్రామాలలో కార్యకర్తలకు గడపగడపకు వెళ్లి ప్రజలకు వివరిస్తూ వాల్ పోస్టర్ రూపంలో ప్రజల్లో భరోసా ఇస్తూ ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ములుగు గడ్డ సీతక్క అడ్డా... వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో వెనుక సురేందర్ రాజు రవితేజ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దళిత బంధు అందరికీ వర్తింపజేయాలి

- మునిగల వీడు దళితులు ఎంపీడీవోకు వినతి

నవతెలంగాణ-నెల్లికుదురు



మండలంలోని మునిగేల వీడు గ్రామానికి చెందిన దళితులందరికీ దళిత బంధును వర్తింప చేయాలని మండలలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శేషాద్రికి శనివారం వినతిపత్రం అందించినట్లు దళితులు ఎల్లమ్మ లక్ష్మి వెంకటమ్మ స్వప్న తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ గ్రామంలో మేము కూడా టిఆర్ఎస్ పార్టీ వాళ్ళమే అని గతంలో కూడా టిఆర్ఎస్ పార్టీ తరపున నిలబడ్డ ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఓట్లు వేశామని కావలసికొని మమ్ములను ప్రక్కదారి పట్టిస్తున్నారని మేము నిరుపేద కుటుంబాలకు చెందిన వారం అని అన్నారు. అర్హులైన వారందరిని గుర్తించి దళిత బంధు వర్తింపచేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మునిగల వీడు గ్రామ దళితులు ఎల్లమ్మ, ఉపేంద్ర, వెంకటమ్మ, సోమలక్ష్మి, ఏలేంద్ర, రమాదేవి పాల్గొన్నారు.

ఉద్యమకారులకు న్యాయం చేయాలి

నవతెలంగాణ-బయ్యారం



మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పోరాడిన ఉద్యమకారులకు వెంటనే ప్రభుత్వం తగు న్యాయం చేస్తూ సరైన గుర్తింపు ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారులు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కెసిఆర్ పిలుపు మేరకు ఉద్యమాన్ని ముందుకు తీసుకొని పోయామని, ఉద్యమంలో భాగంగా వందలాది మంది పై అనేక అక్రమంగా కేసులతో జైలు జీవితం గడిపి ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోయామని, తెలంగాణ రాష్ట్ర సిద్ధించాక సరైన న్యాయం, గుర్తింపు లభిస్తుందని ఎంతగానో ఎదురుచూశామని పేర్కొన్నారు. ఇప్పటినైనా ప్రభుత్వం గుర్తిస్తూ న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయిని శ్రీను, తోట శ్రీను, ఆవుల లింగయ్య, అల్లం వెంకన్న, చేపూరి శ్రీను, షేక్ దస్తగిరి, అడిదల వీరభద్రం, మీసాల వెంకటయ్య, గుగులోత్ శ్రీను, వేల్పుల యాలాద్రి, గుండగని రామనదం, వట్టం కన్నయ్య, బానోత్ రమేష్, దిద్ది లింగయ్య, కాసం ఉప్పల్ రెడ్డి, చింత కృష్ణ, నర్సింహా చారి, ప్రవీణ్ తోపాటు పాల్గొన్నారు.

పత్తి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

- జిల్లా కలెక్టర్ ఆదేశం



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లాలో పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, పత్తి రైతులకు విక్రయంలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని జిల్లా అధికారులను కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో 2023-24 వానాకాలం మార్కెట్ సీజన్‌లో భారత పత్తి సంస్థ కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా పత్తి పంటను కొనుగోలు చేసేందుకు అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు సిద్ధంగా ఉండాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. పత్తి పంటకు మద్దతు ధరగా రూ.7020 పొందాలంటే కచ్చితంగా ఆధార్ నంబర్ కలిగి ఉన్నట్లు రుజువులు సమర్పించాలన్నారు. ఆధార్ నంబర్ లేని పక్షంలో ఆధార్ నమోదు గుర్తింపు పత్రం, పాన్ కార్డు, పాస్ పోర్టు, ఓటర్ గుర్తింపు కార్డు, పోస్ట్ ఆఫీస్ పాస్ బుక్కు, డ్రైవింగ్ లైసెన్స్, లేదా గెజిటెడ్ అధికారి జారీ చేసిన ఫోటో గుర్తింపు కార్డుతో నమోదు చేసుకోవాలని సూచించారు. రైతులు పై విధంగా ఆధార్ ప్రామాణికం జరిగిన తరువాతనే పత్తి కొనుగోలు ప్రక్రియ మొదలవుతుందని, ఆధార్ ప్రామాణికం జరగని పక్షంలో పత్తిని కొనుగోలు చేయరని చెప్పారు. రైతులు పై విధంగా ఆధార్ ప్రామాణీకరణ జరిగిన తరువాత ఆధార్‌తో అనుసంధానం చేయబడిన బ్యాంకు ఖాతాకు మాత్రమే డబ్బులు జమ చేస్తారని, అందుకే ఆధార్‌తో అనుసంధానమైన ప్రస్తుతం రన్నింగ్‌లో ఉన్న ఖాతాను అప్‌డేట్ చేసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏసిపి కొత్త దేవేందర్‌రెడ్డి,ఆర్డీఓ సింగం శ్రీనివాస రావు, జిల్లా మార్కెటింగ్ అధికారి నరేందర్‌రెడ్డి, స్టేషన్ ఫైర్ అధికారి, తూనికల కొలతల అధికారి, మార్కెట్ కార్యదర్శులు, సిసిఐ ప్రతినిధులు పాల్గొన్నారు.

గెలిపించండి..హామీలు అమలు చేస్తాం : కాంగ్రెస్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే అధినేత సోనియా గాంధీ ఇచ్చిన హామీలన్నింటిని నెర వేరుస్తామని ఆ పార్టీ నేతలు ప్రజలకు హామీ ఇచ్చారు. శనివారం పట్టణంలోని 12వ వార్డులో సీనియర్ నాయకులు బొంతపల్లి నాగరాజు, కొండా కిరణ్‌ల ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటికి తిరుగుతూ పార్టీ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు లింగజీ, మండల అధ్యక్షులు కొన్నె మహేందర్ రెడ్డి, చింత కింది మల్లేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి మాజిద్, ఎంపిటిసి సలేంద్రి మహేశ్వరి శ్రీనివాస్, నోముల రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నర్మెట్ట సీఐ నాగబాబు, ఎస్ఐ అనీల్ సస్పెండ్

నవతెలంగాణ-నర్మెట్ట

భూ సమస్య విషయంలో బాధితులపై అక్రమ కేసులు నమోదు చేసి బాధిత వ్యతిరేకులకు భూమిని స్వాధీనం పర్చేందుకు యత్నించిన నర్మెట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగబాబు, నర్మెట్ట పోలీస్ స్టేషన్ ఎస్ఐ అనిల్‌ను సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. వివరాలు... భూతగాదా విషయంలో గత ముప్పై సంవత్సరాలుగా బాధితుల స్వాధీనంలో ఉన్న భూమిని కేవలం ధరణి పోర్టల్ ఉన్నది అన్న సాకును చూపిస్తూ పోలీస్ ద్వారా భూ కబ్జాదారులకు బాధితుల భూమిని ఇప్పించేందుకు స్థానిక సీఐ, ఎస్ఐ కబ్జాదారులకు సహాయ, సహకారాలు అందజేయడంతో పాటు బాధితులపై అక్రమంగా కేసులు నమోదు చేయడంతో బాధితులు పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు పై స్పందించిన పోలీస్ కమిషనర్ డీసీపీ, ఏసీపీ స్థాయి అధికారులు క్షేత్ర స్థాయిలో విచారణ జరిపించడంతో పాటు స్థానిక ప్రజల వాంగ్మూలం ఆధారంగా బాధితులను ఇబ్బందులకు గురి చేయడంతో పాటు బాధిత వ్యతిరేకులకు సీఐ, ఎస్ఐ సహకరించినట్లుగా నిజనిర్ధారణ కావడంతో పోలీస్ అధికారులను సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.

సస్పెండ్ చేయడం సరైన నిర్ణయం...

నవతెలంగాణ-బచ్చన్నపేట

నర్మెట్ట సిఐ నాగబాబు, ఎస్ఐ అనిల్‌లు అడ్డగోలుగా భూ తగాదాలలో తలదూర్చుతున్నారనే ఫిర్యాదు మేరకు సిపి రంగనాథ్ క్షేత్రస్థాయిలో విచారించి సస్పెండ్ చేయడాన్ని స్వాగతిస్తున్నామని, గతంలోను బచ్చన్నపేట మండల పరిధిలో సిఐ నాగబాబు పలు భూ తగాదాలతో జోక్యం చేసుకొని అక్రమార్కులకు అండగా నిలిచాడని, అతని పై మరింత విచారణ జరిపి సస్పెండ్‌తో పాటు రిమాండ్‌కు తరలించాలని డిమాండ్ చేశారు.

ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు సన్మానం

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలం వడ్డిచెర్ల గ్రామానికి చెందిన రేగు ప్రవీణ్, రేగు నరేష్, నోముల కుమార్, రేగు అజయ్ కాని స్టేబుల్ ఉద్యోగాలకు ఎంపిక కావడం పట్ల స్థానిక గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ కడారి కృష్ణ, ఎంపీటీసీ గండి మంగమ్మ యాదగిరి, ఉప సర్పంచ్ చిటుకుల వెంకటేశ్వర్లు, జర్నలిస్ట్ రేగు గిరి, దయ్యాల గణేష్, రేగు శ్రీశైలం, గండి యాదగిరి, పోరెడ్డి రంగా రెడ్డి,రేగు సురేందర్, గండి దశరథ, గుగ్గిల్ల నర్సయ్య, అంబాల వీరాస్వామి, అన్నపురం అంజయ్య, గండి ఆంజనేయులు, కొంగరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీల పై కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-లింగాలఘనపురం

స్టేషన్‌ఘన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదేశాల మేరకు శనివారం మండలంలోని వనపర్తి గ్రామం ఎస్సీ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించి 6 గ్యారంటీలపై వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మన్నె యాదవరెడ్డి, మాజీ సర్పంచ్ పోకల కుమారస్వామి, కానుగంటి ఆంజనేయులు, వార్డు సభ్యులు మడుపు మధు, డాక్టర్ వంగా వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కానుగంటి విజేందర్, గోలి నారాయణ రెడ్డి, పాస్గంటి వెంకటేశ్వర్లు శివ పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన చిట్ల

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నెల్లుట్ల గ్రామానికి చెందిన నల్ల రాములు శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిట్ల ఉపేందర్ రెడ్డి శనివారం వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతు సమన్వయ అధ్యక్షుడు జున్నుతుల సుధీర్ రెడ్డి, లింగాల ఘణపుర మండలం ఎస్సీ సెల్ అధ్యక్షుడు నల్ల అశోక్, నెల్లుట్ల గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్ల రాహుల్, నల్ల స్వామి, నల్ల మల్లయ్య, నల్ల నర్సయ్య, బోట్ల రాజు, నల్ల సుధీర్, బర్ల రాజు, నల్ల వేణు తదితరులు పాల్గొన్నారు.

ఇప్పలగడ్డ పంచాయితీ కార్యదర్శి మృతి

నవతెలంగాణ-నర్మెట్ట



మండలంలోని ఇప్పలగడ్డ గ్రామ పంచాయితీ కార్యదర్శిగా పని చేస్తున్న కనుగంటి సుకేష్ విధులకు ద్విచక్రవాహనంపై వస్తున్న క్రమంలో గత నెల గుర్తు తెలియని కారు ఢీకొని కొనడంతో తీవ్ర గాయాలతో హైదరాబాద్‌లో ఓ ప్రవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుడగా శనివారం ఉదయం మృతి చెందారు. గతంలో ఇతను గుంటూరు పల్లీ, నర్మెట్ట పంచాయితీ సెక్రటరీగా ఈ గ్రామాలకు సేవలు అందించారు. సుకేశ్ మృతి పట్ల ఎంపిడివో ఖాజా మోహన్‌ద్దిన్, ఏపిఓ అరవింద్, పంచాయితీ సెక్రటరీలు వంశీ, శ్రీనివాస్, రమేష్, యాకూబ్, మండల సర్పంచులు, నాయకులు తీవ్ర దిగ్భ్రాంతికి వ్యక్తం చేశారు.

అల్పాహారంలో లోపాలు లేకుండా చూసుకోవాలి

అడిషనల్ కలెక్టర్ డేవిడ్



నవతెలంగాణ-మరిపెడ

సీఎం అల్పాహారం పథకంలో ఏలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని నిర్వాహకులకు అడిషనల్ కలెక్టర్ డేవెడ్ సూచించారు. శనివారం మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలోని స్థానిక హైస్కూలులో 2వ రోజు సీఎం అల్పాహార పథకం అమలు తీరును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సకాలంలో పిల్లలకు అల్పాహారం అందించాలని, విద్యార్థులు పాఠశాలకు రెగ్యులర్‌గా వచ్చేటట్లు చూసుకోవాలని పాఠశాల హెచ్ఎంకు ఆయన సూచించారు. అవసరమైతే ఇతర ఉద్యోగులను అంగన్వాడిలను, మున్సిపాలిటీ కార్మికుల సహకారం తీసుకొని అల్పాహారంలో లోటుపాట్లు లేకుండా చూసుకోవాలన్నారు. ఆయన వెంట మునిసిపల్ కమిషనర్ రాజు, తహసిల్దార్ సైదులు, పాఠశాల హెచ్ఎం అనంతరావు, టీఎస్‌యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జనార్ధన చారి, అధ్యాపక బృందం విద్యార్థులు ఉన్నారు.

అంగన్ వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన సీడీపీఓ డెబోరా



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలం ధర్మారం తండ గ్రామపంచాయతీ పరిధిలోని ధర్మారం తండ, వెంక్య తండ అంగన్ వాడీ కేంద్రాలను మహబూబాబాద్ జిల్లా సీడీపీఓ డెబోరా శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా అంగన్ వాడీ కేంద్రాల అంగన్ వాడీ టీచర్ల హాజరు రిజిస్టర్, పిల్లల బరువు, అనుబంధ పోషకాహార రిజిస్టర్, ఆహార నిల్వలను పరిశీలించారు. సీడీపీఓ దేబోరా ప్రత్యక్షంగా పిల్లల బరువు,ఎత్తు కొలతలు వేయించి తనిఖీ చేశారు. అనంతరం సీడీపీఓ డెబోరా మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్లు చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని,చిన్నారులు ప్రతిదినం హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సీడీపీఓ డెబోరా అంగన్ వాడీ టీచర్లు, ఆయాలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ సూపర్ వైజర్ ప్రేమ జ్యోతి,అంగన్ వాడీ టీచర్లు కున్సోత్ లలిత, బానోత్ పద్మ ఆయాలు బానోత్ అరుణ, కున్సోత్ శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఉచిత వైద్య సేవలు

- మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-తొర్రూరు

నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించే లక్ష్యంగానే ఉచిత మెగా హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మహబూబాబాద్ జిల్లా ఆరోగ్య సిబ్బంది, ప్రైవేట్ డాక్టర్స్ అసోసియేషన్ ఫోరమ్, తొర్రూరు, బ్రాహ్మణ అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ వెల్ఫేర్ అసోసియేషన్, హైదరాబాద్ వారి అధ్వర్యంలో స్థానిక ఎల్‌వైఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన మెగా హెల్త్ క్యాంపును శనివారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిరుపేదలకు ఉచిత వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా మెగా హెల్త్ క్యాంప్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సీఎం కెసిఆర్ రాష్ట్రాన్ని ఆరోగ్య తెలంగాణగా మారుస్తున్నారని, అందులో భాగంగానే తొర్రూరులో 100 పడకల దవాఖాన, పాలకుర్తిలో 50 పడకల దవాఖానల నిర్మాణానికి పరిపాలన అనుమతులు, నిధులు మంజూరు అయ్యాయని ఆ పనులను త్వరలో ప్రారంభిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ నెమరుగముల సుధాకర్ రావు, జిల్లా కలెక్టర్ శశాంక, ప్రైవేట్ వైద్యుల ఫోరం అధ్యక్షులు డాక్టర్ కుందూరు రాజేందర్ రెడ్డి,స్థానిక ప్రజా ప్రతినిధులు, మెగా హెల్త్ క్యాంప్ నిర్వాహకులు, వైద్యులు, వైద్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా స్థిరపడాలి

- ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉషాదయాకర్ రావు

నవతెలంగాణ-పెద్దవంగర



మహిళలు ఆర్థికంగా స్థిరపడేలా ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ప్రోత్సహిస్తుందని ట్రస్ట్ చైర్పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు అన్నారు. ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరంలో భాగంగా శనివారం పెద్దవంగర మండల కేంద్రంలోని నాలుగో విడత కుట్టు శిక్షణ శిబిరం రెండవ యూనిట్‌ను ఆమె ఎంపీపీ ఈదురు రాజేశ్వరి, జెడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి, సర్పంచ్ వెనుకదాసుల లక్ష్మీ రామచంద్రయ్య శర్మతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి, మహిళలకు స్వయం ఉపాధి కల్పిస్తున్నామని చెప్పారు. శిక్షణతో పాటు ఉచిత భోజన వసతి కల్పిస్తూ, ఉచితంగా మిషన్ అందిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం మంత్రి ఎర్రబెల్లి కృషి చేస్తున్నాడని, వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఏపీఎం నరేంద్ర కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, ఎంపీటీసీ సభ్యులు ఏదునూరి శ్రీనివాస్, మండల సీనియర్ నాయకులు శ్రీరామ్ సుదీర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బోనగిరి లింగమూర్తి, ఉపసర్పంచులు శ్రీరామ్ రాము, సీసీలు పద్మ, సుధాకర్, సుజాత, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

కులవృత్తుల వారీగా అధిక ప్రాధాన్యత

- ఎమ్మెల్యే రెడ్యానాయక్

నవతెలంగాణ-మరిపెడ



బీసీల్లోని కులవృత్తుల వారికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పిస్తూ వారికి లక్ష రూపాయల రుణాలు సహాయం అందిస్తుందని డోర్నకల్ శాసనసభ్యులు డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. శనివారం మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక ఆడిటోరియంలో డోర్నకల్ నియోజకవర్గ పరిధిలోని 188 మందికి బీసీ బంధు చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావుతో కలిసి ఎమ్మెల్యే రెడ్యానాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మరోసారి కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలని ప్రజలందరూ కోరుకోవాలని, నన్ను మరోసారి గెలిపించుకోవాల్సిన అవసరం మీకు ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర రెడ్డి, మరిపెడ ఎంపీపీ గుగులోతు అరుణా రాంబాబు, జెడ్పిటిసి శారద రవీందర్, మున్సిపల్ చైర్మన్ సింధూర రవి, తహసిల్దార్ సైదులు, ఎంపీడీవో ధన్సింగ్, మున్సిపల్ కమిషనర్ ఏ.రాజు,వివిధ మండలాల ఎంపీపీలు, జడ్పిటిసిలు స్థానిక ప్రజా ప్రతినిధులు కౌన్సిలర్లు సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మూడో రోజు గడప గడపకు కాంగ్రెస్ ప్రచారం

- జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య

నవతెలంగాణ-బయ్యారం



మండల కేంద్రంలో చేపట్టిన గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం మూడో రోజులో భాగంగా శనివారం ప్రభుత్వ వైద్యశాల, ముస్తఫా నగర్, శివాలయం వీధి, గాంధీ బజార్, ముత్యాలమ్మ బజార్‌ల మీదుగా రామాలయం వరకు మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య గడప గడపకు కాంగ్రెస్ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రవేశ పెట్టిన దళితబంధు పథకం పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు, వారి అనుచరులు అడ్డగోలుగా దోపిడీ చేస్తున్నారన్నారని, స్వరాష్ట్ర సాధన కోసం ఆత్మ బలిదానాలు చేసుకున్న వందల కుటుంబాలు నేడు రోడ్డునపడ్డా కల్వకుంట్ల కుటుంబం మాత్రం భోగభాగ్యాలతో విరాజిల్లుతుందన్నారు. ఇల్లందు నియోజకవర్గ వ్యాప్తంగా నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణాలు కానీ, రేషన్ కార్డుల ఊసే లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టగానే ఉద్యమ కారులకు రెండు వందల యాభై గజాల స్థలంతో పాటుగా స్వంత ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు కాంగ్రెస్ పార్టీ అందించనుందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో చేతి గుర్తు పై ఓటువేసి ముచ్చటగా మూడోసారి ఇల్లందు గడ్డ, కాంగ్రెస్ పార్టీ అడ్డా అని రుజువు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ అధ్యక్షులు కంబాల ముసలయ్య, నాయిని శ్రీనివాస్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పోలేబోయిన వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ సనప సోమేష్, ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పాండు రాజు, నాయకులు పెద్దినేని వెంకటేశ్వర్లు, రాసమల్ల నాగేశ్వరరావు, నందగిరి భద్రయ్య, పగడాల శ్రీనివాస్, పూసం రమేష్, పోతుగంటి సుమన్, తొట్టి అశోక్, నద్దునూరి లింగయ్య, తిరుమల సుధాకర్ రెడ్డి, తాటి జనార్ధన్, మధుకర్ రాజు, రామగిరి, లింగయ్య, సాంబశివ రావు, వెంకన్న, బండారు మల్లయ్య, మధూకర్ రాజు, సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- పాల్గొన్న మంత్రి సత్యవతి, ఎంపీ కవిత, ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు, అధికారులు

నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు శనివారం మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీ మాలోత్ కవిత, ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, జిల్లా జెడ్పీ చైర్మన్ బిందు నాయక్‌తో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. మండలంలోని ఉప్పలపాడు, ఎస్‌టిఎస్‌డిఎఫ్ అంచనా విలువ రూ. 1750.00 లక్షలు విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. లక్ష్మీనర్సింహపురం నుండి అనంతారం వరకు, గొల్లగూడెం నుండి అనంతారం వరకు బిటి రోడ్ కమ్ బ్రిడ్జ్, లక్ష్మీనర్సింహపురం నుండి గౌరారం వరకు లక్ష్మీనర్సింహపురం నుండి ఉప్పలపాడు వయా జమాండ్లపల్లి వరకు బిటిరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ బయ్యారం అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసుకోవడం చాలా సంతోషకరమని, ఈ ప్రాంత ప్రజల కాలుకి ముల్లు గుచ్చితే మా పంటితో పీకేసే బాధ్యత తీసుకుంటామని తెలిపారు. సబ్ స్టేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని, ఎన్నికల సమయంలో అవకాశవాదులు వస్తారని, వారికి కపట ప్రేమను నమ్మొద్దన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ తాతా గణేష్, సోసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, తాహసిల్దార్ ఇమ్మానియల్, ఎంపీడీవో సత్యనారాయణ రెడ్డి, అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గార్ల : తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ దేశంలో రాష్ట్రాన్ని ఆదర్శవంతంగా నిలిపేందుకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని మంత్రి సత్యవతి రాథోడ్, రాజ్యసభ సభ్యులు వద్ద రాజ్ రవిచంద్ర, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాళోత్ కవిత, ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా, జెడ్పీచైర్ పర్సన్ అంగోత్ బిందులు అన్నారు. మండలంలోని పాకాల చెక్ డాంపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి 13 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న బ్రిడ్జి నిర్మాణ పనులకు శనివారం స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపనలు చేశారు. అనంతరం గార్ల నుండి బంజర తండా వరకు 10 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న డబుల్ రోడ్డు నిర్మాణం, సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ పనులకు, గోపాలపురం-డాక్యతండ వరకు కోటి రూపాయల వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు, పోచారం మెగా పార్కు నుండి బాలాజీ తండా వరకు నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ మండలాన్ని గతంలో ఏ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి చేయని విధంగా సీఎం కేసీఆర్ కృషితో అభివృద్ధి చేస్తున్నామని రానున్న ఎన్నికలలో మండల ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వానికి, స్థానిక ఎమ్మెల్యే హరిప్రియాకు పట్టం కట్టాలని కోరారు. మండల కేంద్రంలోని బిఎస్ఎస్ పాఠశాలను సందర్శించి విద్యార్థుల అభ్యర్థన సామర్థ్యాలను పరిశీలించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మూడ్ శివాజీ చౌహాన్, వైస్ ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్, సర్పంచ్‌లు, ఎంపిటీసిలు అజ్మీర బన్సీలాల్, జి.తారాబాయి, కె.బాబురావు, బి.ఉష, బి.భారతీ, ఆర్.శంకర్, బి.మోతీలాల్, ఎన్.జ్యోతి, బి.రాంబాయి, య.జ్యోతి, బి.బుజ్జి, బి.శ్రీను, ఎంపిటీసిలు శీలం శెట్టి రమేష్, సుగుణ దేవి, డి.రాజాకుమారి, కో ఆప్షన్ సభ్యులు ఖదీర్, బిఆర్ఎస్ నాయకులు జి.లక్ష్మణ్ నాయక్,ఎల్.ఉమేష్, పి.రాధాకృష్ణ,నరసింహ, హరిలాల్, మురళీ,లక్ష్మారెడ్డి, శ్రీనివాస్, కార్యకర్తలు ఉన్నారు.



కురవి : సీఎం కేసీఆర్ ప్రభుత్వంలోనే పల్లెలన్నీ ప్రగతి పథం, అభివృద్ధిలో దూసుకెళ్తున్నాయని, తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలక భూమి పోషించిన బతుకమ్మ పండుగను రాష్ట్ర పండుగ గుర్తించి బతుకమ్మ పండుగ జరుపుకునే మహిళలందికీ బతుకమ్మ చీరలు అందిస్తున్నామని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. శనివారం మండలంలో రూ.155 కోట్ల రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. మండలంలోని గుండ్రాతి మడుగు విలేజ్ శివారు పెద్ద తండాలో ఆర్ అండ్ బి రోడ్డు నుండి మన్య తండ (లక్ష్మీ నరసింహపురం) వరకు నిర్మించనున్న హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణం పనులకు రూ.8 కోట్లు, పెద్దతండ క్రాస్ రోడ్ నుండి చెక్ డ్యామ్ వరకు రూ .1కోటి 35 లక్షల అంచనా వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణం, రూ . 6 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో రహదారి వెడల్పు, సెంట్రల్ లైటింగ్, రూ.35 లక్షల అంచనా వ్యయంతో కమ్యూనిటీ హాల్, ఫస్ట్ ఫ్లోర్ నిర్మాణం, రూ. 34 లక్షల అంచనా వ్యయంతో 2 అంగన్వాడి భవన నిర్మాణం,బంచరాయితండ ఆర్ అండ్ బీ రోడ్డు నుండి పీతలగడ్డ (బాలాజీ పేట) వరకు రూ.9 కోట్ల అంచనా వ్యయంతో హైలెవెల్ బ్రిడ్జి, చెక్ డ్యామ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే డోర్నకల్ నియోజకవర్గంలో 108 బీటీ రోడ్ల నిర్మాణాల పనులకు గాను రూ. 155 కోట్ల,55 లక్షల రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. అనంతరం పెద్దతండలో బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. తన తల్లిదండ్రులను గుర్తుచేసుకొని వేదికపైనే కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రానికి మహిళ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా ఉండడం రాష్ట్ర అభివృద్ధికి వేలకోట్ల రూపాయల నిధులు కేటాయించడం ఒకే ఎత్తు అయితే తను జన్మించిన ఈ ప్రాంత అభివృద్ధికి నిధులు కేటాయించడం మరోక ఎత్తు అని అందుకు మంత్రి గర్వపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్పర్సన్ కుమారి అంగోత్ బిందు, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, ఎంపీ మాలోత్ కవిత, జడ్పిటిసి బండి వెంకట్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శశాంక, పెద్దతండ సర్పంచ్ గుగులోత్ వనజా శ్రీరామ్, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు గుగులోత్ కిషన్ నాయక్, కొమ్మినేని రవీందర్,కొంపల్లి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, శ్రీ రంగా రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు ఇచ్చే వరకు పోరాటం ఆగదు

- పేదల పోరాటానికి ఎర్రజెండా అండదండ
- రియల్ వ్యాపారుల కొమ్ము కాస్తున్న ప్రజా ప్రతినిధులు
- తహసీల్దార్ కార్యాలయం ముందు దీక్షలు ప్రారంభం
- సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

నవతెలంగాణ-మహబూబాబాద్



ఇళ్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని, ఇంటి పట్టాలు అందించాలని రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారని, వారికి ఇంటి స్థలాలు దక్కే వరకు సీపీఎం పోరాడుతుందని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ ప్రకటించారు. మహబూబాబాద్ సీపీఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం తహసిల్దార్ ఆఫీస్ ముందు రిలే నిరాహార దీక్షలను ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ దీక్ష శిబిరాన్ని ఉద్దేశించి సాధుల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత నిరుపేదలకు ఇల్లు లేని పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మిస్తానని మాయమాటలు చెప్పి అధికారంలోకి రాష్ట్రంలో వచ్చారన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం 30 లక్షల మంది ఇల్లు లేని నిరుపేదలు ఉన్నప్పటికీ ఈ ప్రభుత్వం పూటకో మాట చెప్పుకుంటూ కాలంగడుపుతుంది తప్ప ఇంటి నిర్మాణాలు చేపట్టలేదని విమర్శించారు. పది సంవత్సరాల నుండి సీపీఎం ఆధ్వర్యంలో ప్రభుత్వ భూమిని వెలికి తీసి నిరుపేదలకు గుడిసెలు వేయించి అనేక పోరాటాలు నిర్వహిస్తున్నప్పటికీ ఈ ప్రభుత్వం వాటిని పట్టాలు అందించాల్సింది పోయి దళారుల పక్షాన నిలబడి రియల్ ఎస్టేట్ వ్యాపారానికి అనుకూలంగా మారి నిరుపేదలేసుకున్నటువంటి గుడిసెలను కూలగొడుతూ మహిళలని చూడకుండా క్రిమినల్ కేసులు నమోదు చేపిస్తూ జైళ్లకు పంపిస్తూ పేదలను ఇల్లు లేని గూడు లేని పక్షులలాగా బలహీనపరుస్తూ దళారుల పక్షాన నిలబడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహబూబాబాద్ పట్టణంలో 255/1 ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమై 8 మంది భూ అక్రమ దళారులు ఆక్రమించుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ అమ్మకానికి పెట్టగా పేదలు ఆభూములను వెలికి తీశారన్నారు.ఆ భూములను భూ కబ్జా కోరుల నుండి కాపాడిన ప్రజలకు పంచకుండా పోలీసులు పేదలపై దాడులు చేసి 12 సార్లు గుడిసెలు ప్రోక్ లైనర్లు డోజర్ లతో కూల్చి వేశారని, పదిమంది మహిళలను అర్ధరాత్రి అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లో చిత్రహింసల గురి చేసి కేసులు పెట్టి జైలుకు పంపారని, 232 మందిపై కేసులు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలస్యంగా కళ్ళు తెరిచిన అధికారులు అది ప్రభుత్వ భూమిని బోర్డు పెట్టారన్నారు. ఆ భూమి పేదలకు పంచకుండా అధికారులు వివక్షపూరితంగా అంబేద్కర్ భవనం గిరిజన భవన్, దోబీఘాట్ కట్టాలని చూస్తుందని దళితులు గిరిజనులు, విలేకరులకు ఘర్షణ పెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే పేదల పక్షాల నిలవకుండా రియల్ ఎస్టేట్ మాఫియాకు కొమ్ము కాస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఇండ్ల స్థలాలు ఇవ్వకుంటే ఈ ఎన్నికల లో ఎమ్మెల్యేలను ప్రజలు ఇంటికి పంపిస్తారని హెచ్చరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికలే చివరి ఎన్నికలు అవుతాయన్నారు. తక్షణమే అధికారులు ప్రభుత్వం ప్రజాప్రతినిధులు స్పందించి పట్టాలు ఇచ్చి డబుల్ గృహాలు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే దశలవారీగా సీపీఎం ఆధ్వర్యంలో తీవ్ర ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ దీక్షలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, పట్టణ కార్యదర్శి భానోత్ సీతారాం నాయక్, కార్యవర్గ సభ్యులు రావులరాజు, చీపిరి యాకన్న, బానోత్ వెంకన్న, తోట శ్రీనివాస్, బూర్గుల లక్ష్మణ్, మహమ్మద్ రజాక్, ఉమారాణి, విజయలక్ష్మి, ఎడమైన శ్రీనివాస్, గోపి, సునీత, నల్ల మాస బేబీ పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం 18 వేలు చెల్లించాలి

- సీఐటీయూ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు కాసు మాధవి

నవతెలంగాణ-మహబూబాబాద్



పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశా కార్యకర్తల పారితోషకాలను 18 వేలకు పెంచి ఫిక్స్ వేతనం నిర్ణయించాలని సీఐటీయూ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు కాసు మాధవి డిమాండ్ చేశారు. శనివారం ఆశా వర్కర్ల సమస్యలపై జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆమే మాట్లాడుతూ 18వేల రూపాయల ఫిక్స్ వేతనం ఇవ్వాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, జాబ్ చార్ట్ ఇవ్వాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్‌గా ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని, ఆశా కార్యకర్తలందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని తదితర డిమాండ్ల మీద గత 14 రోజులుగా ఆశాలు సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 27 వేల మంది ఆశా కార్యకర్తలు పని చేస్తున్నారని, వీరంతా దళిత, గిరిజన వెనుకబడిన తరగతులకు చెందిన మహిళా కార్మికులన్నారు. గత్యంతరం లేని పరిస్థితులలో గత 14 రోజులుగా సమ్మెబాట పట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆశా కార్యకర్తల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని లేదంటే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ఆశాలకు వేతనాలను ఇస్తున్నామని మంత్రి స్థాయిలో అసత్యాలు ప్రచారం చేయటం సిగ్గు చేటని, నిజంగా దేశంలో ఎక్కడా లేని జీతాలు తీసుకునేది ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలేని తెలిపారు. ఆశాలను పనికిమాలిన వారని పోల్చటం ప్రభుత్వం మహిళలకు ఇచ్చే గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఆశాల డిమాండ్లను నేరవేర్చాలని లేకపోతే ఆశాల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. అనంతరం ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు)జిల్లా కన్వీనింగ్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జిల్లా కన్వీనర్‌గా పి.రమాదేవి, కో-కన్వీనర్‌గా యం.రమణ, సభ్యులుగా పుష్ప, సుజాత, నమ్మి, జ్యోతి, స్వరూప, స్వాతి, చంద్రకళ, లలితలను ఎన్నుకున్నారు.

పెంచిన వేతనం, పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలి

మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనం పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథక కార్మికుల యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కాసు మాధవి డిమాండ్ చేశారు. శనివారం మధ్యాహ్న భోజన కార్మికుల నిరవధిక సమ్మె పదో రోజుకు చేరింది. కార్మికులు నల్ల రిబ్బన్లతో కండ్లకు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని అవసరమైన గ్యాస్‌ను ప్రభుత్వమే పూర్తి సబ్సిడీతో ఇవ్వాలని కోరారు. మధ్యాహ్న భోజన కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. మధ్యాహ్న భోజన నిర్వహణను స్వచ్ఛంద సంస్థలకు అప్పగించొద్దన్నారు. సమస్యలను పరిష్కారం చేయకపోతే ప్రగతి భవనంను ముట్టడిస్తామని ఆందోళన మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, కుమ్మరికుంట్ల నాగన్న, తోట శ్రీనివాస్, రావుల రాజు, 60 మంది మధ్యాహ్న భోజన కార్మికులు నిరవధిక సమ్మెలో పాల్గొన్నారు.

జెమినీ వైరస్‌తో అన్నదాత అతలాకుతలం

- ఎకరానికి లక్ష రూపాయల పరిహారం ఇవ్వాలి
- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు

నవతెలంగాణ-మహబూబాబాద్



అనేక వ్యయ ప్రయాసలు ఓర్చి అప్పులు చేసి మిర్చి సాగు చేసిన రైతులను జెమినీ వైరస్ పుట్టి ముంచిందని నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఎకరానికి లక్ష రూపాయల పరిహారం ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు డిమాండ్ చేశారు. శనివారం మహబూబాబాద్ మండలంలోని ఈదుల పూసలు గ్రామంలో మిర్చి పంట సాగు చేసి జెమినీ వైరస్ సోకి నష్టపోయి పంటను తొలగించిన రైతుల తోటలను తెలంగాణ రైతు సంఘం బృందం మానుకోట జిల్లా నాయకులు సందర్శించి పరిశీలించారు. పెళ్లి గ్రామంలో పళ్ళ వెంకటరెడ్డి అనే రైతు ఆరు ఎకరంలో మిర్చి పంట సాగు చేయగా జెమినీ వైరస్ సోకిందని, తోకల శ్రీనివాస్ రెడ్డి అనే రైతు మూడుఎకరాల్లో మిర్చి సాగు చేయగా జెమినీ వైరస్ సోకిందని అన్నారు. మిర్చి పంట సాగు చేసి రెండు నెలలు కావస్తుందని ఇప్పటికే ఒక్కొక్క రైతు ఎకరానికి 50వేల పెట్టుబడి పెట్టారని మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా వేలాది ఎకరాల్లో మిర్చి పంటకు జెమినీ వైరస్ బొబ్బ రోగం సోకి మిర్చి పంటలు ఎందుకు పనికి రాకుండా పోయాయన్నారు. గత ఏడాది మిర్చికి నల్లి రోగం సోకిందని ఈ ఏడాది జెమినీ వైరస్సోకిందని ప్రతి యేట రైతులు నష్టపోతున్న ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు.ప్రభుత్వం మిర్చి పరిశోధన స్థానాల్లో ప్రత్యేకంగా చర్యలు తీసుకుని అంతుపట్టని జెమిని వైరస్‌కు మందులను కనుగొనేలా శాస్త్రవేత్తలను ప్రోత్సహించాలనిన్నారు. ప్రభుత్వం స్పందించి జెమినీ వైరస్ కూడా నష్టపోయిన రైతులపై సమగ్ర విచారణ చేయాలని రైతులను ఆదుకోవాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణం స్పందించి రైతాంగానికి సమగ్ర వ్యవసాయం చట్టం చేయాలని నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుడిగంటి రాజయ్య, శెట్టి వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు నంబూరు మధు, నల్లపు సుధాకర్, మక్కిర తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ ఆశయాలు నెరవేర్చాలి


హరిత విప్లవ పితామహుడు డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ ఆశయాలకు నెరవేర్చేందుకు రైతు సంఘాలు కృషి చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు. శనివారం మహబూబాబాద్‌లో పెరుమాండ్ల జగన్నాథం భవన్లో సంయుక్తా కిసాన్ మోర్చా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ సంతాపసభ నిర్వహించారు.పోతినేని సుదర్శన్‌రావు మాట్లాడారు. రైతాంగానికి మద్దతు ధర ఉండాలని ఎంఎస్పీ ఉండేలా కమిషన్ రూపొందించి నియమ నిబంధనలు అమలు చేయాల్సిందిగా ప్రభుత్వాలను కోరిన రైతాంగపక్షపాతి స్వామినాథన్ అని, ఆయన ఆశయాలనుకుని సాగించాలని కోరారు.కార్యక్రమంలో శెట్టి వెంకన్న గునిగంటి రాజన్న, మండల వెంకన్న, జగ్గన్న, గుజ్జు దేవేందర్ మేక వీరన్న, నాయకులు నల్లపు సుధాకర్, జీ సత్రు, సోమయ్య, సత్యం, చింతకుంట్ల వెంకన్న, యాకోబు రెడ్డి, బాబన్న తదితరులు పాల్గొన్నారు.

కేజీఎస్ 66వ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

- కేజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షు మేకపోతుల వెంకటరమణ

నవతెలంగాణ-మహబూబాబాద్

కల్లుగీత కార్మిక సంఘం మొదటి రాష్ట్ర మహాసభ 1957 అక్టోబర్ 19,20 తేదీలలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నేటి తెలంగాణలోని మహబూబాబాద్ జిల్లా గార్లలో జరిగాయని నేటికి 66 సంవత్సరాలు అయిన సందర్భంగా 2023 అక్టోబర్ 19 నుండి 31 వరకు రాష్ట్ర వ్యాపితంగా వార్షికోత్సవాలు జరపాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించిందని మహబూబాద్ జిల్లాలో ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ పిలుపునిచ్చారు. శనివారం మహబూబాబాద్ జిల్లా సమావేశం పెరుమాండ్ల జగన్నాథం భవన్‌లో యమగాని వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రమణ హాజరై ప్రసంగించారు. 19వ తేదీన అన్ని గ్రామాలలో సంఘం జండాలు అవిష్కరణలు, 20 వ తేదిన సుందరయ్య కళానిలయం హైదరాబాద్‌లో ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. గీత కార్మికులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో వివిధ పేర్లతో పిలువబడుతున్న కల్లుగీత కార్మికులను ఒక తాటిపైకి తీసుకువచ్చి సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా ఉద్యమించాలనే లక్ష్యంతో మొదటి మహాసభ గార్లలో జరిగింది. అమరులు బొమ్మగాని ధర్మభిక్షం.యస్.ఆర్ దాట్ల నాయకత్వంలో వేలం పాటలు విధానం రద్దు చేయాలని, సొసైటీలు ఏర్పాటు చేయాలని, మహిపూజ్ విధానం రద్దు చేయాలని, చెట్టుపై హక్కు మాకే ఉండాలని, భూస్వాముల ఆగడాలు అరికట్టాలని, వృత్తిలో ప్రమాదం జరిగిన వారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని తదితర డిమాండ్‌లపై అనేక పోరాటాలు చేసి విజయం సాదించామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గీత కార్మికులందరిని రాజకీయ పార్టీలకతీతంగా సమీకరించేందుకు సంఘం కృషి చేస్తుందన్నారు. సంఘం జిల్లా కార్యదర్శి గౌని వెంకన్న మాట్లాడుతూ మహబూబాద్ జిల్లా వార్షికోత్సవ సభ ఈ నెల 31 వ తేదీన నిర్వహిస్తున్నామని జిల్లాలోని మిత్రులు, శ్రేయోభిలాషులు, గీత కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శులు మోడెం వెంకటేశ్వర్లు,శీలం సత్యనారాయణ, డొనికని రామన్న, మొగుళ్ల యాకన్న జిల్లా ఉపాధ్యక్షులు అన్నపురం రవి, గుదే వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హరిబాబు జన్మదిన వేడుకలు

నవతెలంగాణ -కోల్‌బెల్ట్



భూపాలపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హరిబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అసోసియేషన్ నాయకులు ఏర్పాటు చేసిన వేడుకలకు హరిబాబు హాజరై కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా అసోసియేషన్ గౌరవాధ్యక్షులు కట్ల పూర్ణచందర్, జిల్లా నాయకులు గెద్దడ రాము, సురేష్, శంకర్, లక్ష్మణ్ హరిబాబుకు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగులను అభినందించిన జీఎం

నవతెలంగాణ -కోల్ బెల్ట్



సింగరేణి సంస్థ భూపాలపల్లి ఏరియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోలీస్ కానిస్టేబుల్ శిక్షణా శిబిరంలో శిక్షణ పొంది కానిస్టేబుల్ ఉద్యోగాలు పొందిన ఏడుగురిని శనివారం భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు జయశంకర్ జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో అభినందించారు. ఉద్యోగాలు పొందిన వారిలో సివిల్ కానిస్టేబుల్ 1, ఏఆర్ కానిస్టేబుల్ 1, ఎస్పీఎఫ్ కానిస్టేబుల్ 1, టీఎస్ ఎస్పీ కానిస్టేబుల్ 4 పోస్టులు ఉన్నాయి. వీరిని ఉద్దేశించి జీఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థలో శిక్షణ పొంది ఏడుగురు ఉద్యోగాలు పొందడం సంతోషకరంగా ఉందని, వారంతా తమ విధులలో అంకితభావంతో పనిచేసి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. సింగరేణి సంస్థ అందిస్తున్న శిక్షణ శిబిరాలను యువత సద్వినియోగం చేసుకొని తమ జీవితాలను తీర్చిదిద్దుకోవాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఎస్ఓటు జీఎం బండి వెంకటయ్య డివై పీఎం శ్యాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్దే తన ధ్యేయం: ఎమ్మెల్యే గండ్ర

నవతెలంగాణ-గణపురం

భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధే తన ధ్యేయమని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పలు గ్రామాలలో అభివద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్. కేటీఆర్ .సహకారంతో నియోజకవర్గాన్ని అద్దంలో తీర్చిదిద్దానని తెలిపారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా 108 లాగా పనిచేస్తున్నానని తెలిపారు. గణపురం మండలంలో ఏ నాయకుడు చేయని అభివద్ధి తాను చేశానని తెలిపారు. అనంతరం చెల్పూరు గ్రామంలో రూ.30లక్షలతో గ్రామ పంచాయతీ మొదటి అంతస్తు ప్రారంభించారు. చెల్పూరు గ్రామంలో రూ.45లక్షలతో ఇంటి గ్రేటెడ్ మార్కెట్ మరియు రూ.30 లక్షలతో పార్క్ ప్రారంభించారు. రవి నగర్ (పరశురాం పల్లి) గ్రామంలో రూ.15లక్షలతో నూతన అంగన్వాడీ భవనాన్ని, రూ.20లక్షలతో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. అప్పయ్యపల్లి గ్రామంలో రూ.20లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన, రూ.20లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. గణపురం మండల కేంద్రంలో రూ.35లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్ లను ప్రారంభించారు,రూ.20లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్లను శంకుస్థాపన చేశారు, రూ.9.90లక్షలతో వడ్డెర కమ్యూనిటి హాల్ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. కర్కపల్లి గ్రామంలో రూ.20లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. దసరా కానుకగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, సర్పంచ్ లు నడిపెల్లి మధుసూదన్ రావు,పొట్ల నగేష్,తాళ్లపెల్లి మంజుల భాస్కర్ రావు, ఐలోని శశిరేకరాంచంద్రారెడ్డి, నారగాని దేవేందర్ గౌడ్,ఎంపీటీసీ లు చెన్నూరి రమాదేవి మధుకర్, పొనగంటి సుదర్శమాలహల్ రావు, మంద అశోక్ రెడ్డి, మోటపోతుల శివశంకర్ గౌడ్, మండల అధికార ప్రతినిధి మోతె కరుణాకర్ రెడ్డి, గుర్రం తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



● పట్టణాలకు ధీటుగా గ్రామాల అభివృద్ధి

చిట్యాల:

పట్టణాలకు ధీటుగా గ్రామాలను అభివృద్ధి పరచడంలో తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు శనివారం మండలంలోని పలు అభివద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేశారు మండలంలోని లక్ష్మీపురం తండా కొత్తపేట చల్లగరిగా గుంటూరుపల్లి చిట్యాల కైలాపూర్ గ్రామాల్లో పలు అభివద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. లక్ష్మీపురంతండా గ్రామంలో రూ.180 లక్షలతో ఆర్అండ్‌బీ నుండి గ్రామం వరకు బి టి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన కొత్తపేట గ్రామంలో రూ.10లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చల్లగారిగ గ్రామంలో రూ.20లక్షలతో నూతన ఎస్సీ కమ్యూనిటీ హల్ నిర్మాణం కోసం శంకుస్థాపన గ్రామంలో రూ.15లక్షలతో సైడ్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చిట్యాల గ్రామంలో 20 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో ఆస్పత్రి డెవలప్మెంట్ సొసైటీ సూపర్డెంట్ జీడి తిరుపతి ఆధ్వర్యంలో ఆసుపత్రిని సందర్శించి మాతా శిశువుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వార్డును మిషన్స్ ను ప్రారంభించారు. రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యాన్ని అందించాలని ఆస్పత్రి సిబ్బందికి సూచించారు ఆసుపత్రికి కావలసిన డెవలప్మెంట్ను అన్ని విధాల సహకరిస్తామని తెలిపారు అనంతరం మండలంలోని కైలాపూర్ గ్రామంలో 20 లక్షల రూపాయలతో సర్పంచ్ చింతల శ్వేతా సుమన్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పల్లెల అభివద్ధి కోసం పాటుపడుతూ అభివద్ధి రంగంలో దూసుకుపోతుందన్నారు భూపాలపల్లి జిల్లాను రాష్ట్రంలోనే నెంబర్ స్థానంలో నిలిచేందుకు అనేక సంక్షేమ అభివద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి వాటిని చిత్తశుద్ధితో అమలు చేస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. అభివద్ధికి పాటుపడుతున్న ప్రభుత్వాన్ని ఆదరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సాగర్ ఎంపీపీ దావు వినోదా వీరారెడ్డి పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు ఆరేపల్లి మల్లయ్య రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మడికొండ రవీందర్రావు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు

● బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి

నవతెలంగాణ- తాడ్వాయి



సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. శుక్రవారం సాయంత్రం తాడ్వాయి మండల కేంద్రంలో ఇందిరానగర్, నర్సింగాపూర్ గ్రామాలకు చెందిన 150 మంది కాంగ్రెస్ బిజెపి పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు యువకులు మహిళలు బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు బంగారు సాంబయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలోకి చేరిన గంట మనోజ్ రెడ్డి, గట్టు వంశీ, చీమల శ్రావణ్ కుమార్, తాటి దిలీప్, పోలుదాసరి రంజిత్, తుమ్మల రాజేందర్, నవీన్, దాగం నిఖిల్ లకు, బిఆర్ఎస్ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి గులాబీ కండువాలు కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి నాగజ్యోతి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మంత్రి కేటీఆర్ సహకారంతో ములుగు నియోజకవర్గ అభివద్ధి దిశగా ముందుకు సాగుతుందని ఆమె గుర్తు చేశారు. దేశంలో సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలంతా కోరుకుంటున్నారన్నారు. ప్రజలకు అండగా ఉండే ఏకైక పార్టీ బీఆర్ఎస్ అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు చల్ల రజనీకర్ రెడ్డి, జిసిసి డైరెక్టర్ పులుసం పురుషోత్తం, మాజీ మండల అధ్యక్షుడు బండారి చంద్రయ్య, మేడారం ట్రస్ట్ బోర్డ్ మాజీ ఉత్సవ కమిటీ చైర్మన్ కొర్నెబెల్లి శివయ్య, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలి



ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

ఈ నెల 9 న భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగే తెలంగాణ రాష్ట్ర ఐటి , పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పర్యటనను విజయవంతం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి పిలుపు నిచ్చారు. శనివారం భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు..సోమవారం ఉదయం హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ ద్వారా కేటీఆర్ భూపాలపల్లికి చేరుకుంటారు. భూపాలపల్లి లో నూతనంగా రూ. 50 కోట్ల తో నిర్మించిన సమీకత కలెక్టర్ కార్యాలయం రూ.40 కోట్లతో నిర్మించిన జిల్లా పోలీస్ శాఖ కార్యాలయా లు మంత్రి కేటీ రామారావు ప్రారంభిస్తారని తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్మించిన 2 ఫేస్ డబల్ బెడ్ రూమ్ లను లబ్దిదారులకు అందజేయనున్నారు. అనంతరం సుభాష్ కాలనీలోని మున్సిపల్ క్రీడా మైదానం లో భారీ బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో 3వేల గహలక్ష్మి ఇండ్లను కేటాయించడం జరిగిందని, ముఖ్య మంత్రి కేసీఆర్ సహకారంతో మరో 1500కూడా అదనంగా మంజూరు చేశారని తెలిపారు. వీటితోపాటు 1100 వందల మంది 2వ విడత దళిత బందు లబ్దిదారులకు అమలు పత్రాలు అందజేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.మంత్రి కేటీఆర్ పర్యనలో నియోజకవర్గంలోని అన్ని మండలాల జెడ్పిటిసిలు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, పార్టీ ప్రజా సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్దు, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్, ఏఎంసీ చైర్మన్ పోల్సాని నరసింహారావు బి.ఆర్.ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, స్థానిక కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్ పర్యటనకు పకడ్బంది ఏర్పాట్లు: కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి



జిల్లాలో నిర్మించిన సమీకృత జిల్లా కార్యాలయాల (కలెక్టరేట్) సముదాయం జిల్లా పోలీస్ (ఎస్పీ) కార్యాలయాలను మంత్రి కేటీఆర్ అక్టోబర్ 9న ప్రారంభిం చనున్నారని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సమీకత జిల్లా కలెక్టరేట్ ను సందర్శించి మంత్రి కేటీఆర్ పర్యటన నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ భూపాల్ పల్లి జిల్లాలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ పర్యటన ఉంటుందని, ఈ పర్యటనలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు సంక్షేమ పథకాల మంజూరు పత్రాల పంపిణీ ఉంటుందని తెలిపారు.మంత్రి కేటీఆర్ సోమ వారం ఉదయం హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ ద్వారా భూపాల పల్లి కి చేరుకుంటారని, తెలిపారు. హెలిప్యాడ్ వద్ద అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో నూతనంగా నిర్మించిన సమీకత కలెక్టర్ కార్యాలయం, పోలీస్ శాఖ కార్యాలయం మంత్రి కేటీఆర్ ప్రారంభిస్తారని, రెండవ విడత డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారులకు, రెండవ విడత దళిత బంధు లబ్దిదారులకు, గహలక్ష్మి లబ్దిదారులకు మంత్రి మంజూరు పత్రాలు పంపిణీ చేస్తారని అన్నారు.మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా అవసరమైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్,సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో జాతరను విజయవంతం చేయాలి

● సమ్మక్క సారలక్క పూజారుల సంఘం అభ్యుదయ యూత్ ఫౌండేషన్‌తో ఎస్పీ భేటీ

నవతెలంగాణ- ములుగు



ఆసియాలోనే అతిపెద్ద జాతరగా పేరొందిన మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర ఫిబ్రవరి లో ప్రారంభం కానునందున జాతర కోసం ములుగు జిల్లా పోలీస్ శాఖ ఇప్పటి నుండే ప్రణాళికతో ముందడుగు వేస్తుంది. లక్షలాది మంది భక్తులు జాతరకు తరలివస్తారు. పోలీస్ బలగాలతో పాటు స్థానిక యువత సహకారం ముఖ్యమని, సమ్మక్క సారళమ్మ గద్దెల మీదకు తీసుకువచ్చు సమయంలో ఇతర ప్రదేశాలలో మేడారం పూజారుల సంఘం పెద్దలు, యువత పాత్ర చాలా ముఖ్యమని పోలీస్ శాఖ తో కలిసి పని చేసి జాతరను విజయవంతం చేయాలనీ జిల్లా ఎస్పి గౌష్ ఆలం శనివారం యువతను కోరారు. సానుకూలంగా స్పందించిన యువత పోలీస్ శాఖతో కలిసి పనిచేయడం వారి అదష్టంగా అభివర్ణిస్తూ తమ సహకారం ఎల్లప్పుడూ పోలీస్ శాఖకు అందిస్తూ జాతరను విజయవంతం అయ్యేలా పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ములుగు డిఎస్పి రవీందర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ కిరణ్, సిఐ పస్రా శంకర్, ఎస్ఐ తాడ్వాయి ఓంకార్ యాదవ్ అభ్యుదయ యూత్ ప్రెసిడెంట్ భోజరావు అనిల్, రమేష్ ఇతర సభ్యులు యువత పాల్గొన్నారు.

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బంధీగా అమలు చేయాలి: కలెక్టర్

నవతెలంగాణ-ములుగు



ఎన్నికల ప్రవర్తనా నియమావళి నిపకడ్బందీ గా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్నికల నిర్వహణపై ఏఈఆర్ఓ లు, ఎక్సైజ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో విద్యుత్తు, టాయిలెట్లు, మంచినీరు, ఫర్నిచర్, వసతులు పూర్తి అయ్యేలా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అక్రమంగా మద్యం తరలింపు, గుడుంబా తయారి, బెల్ట్ షాపులు నడిపిన వారిపై కేసు నమోదు చేయాలని ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. ఎన్నికల విధుల్లో ఉండే సిబ్బంది అందరూ కమిషన్ ఆధీనంలో పని చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. నోటిఫికేషన్ వెలువడిన వెంటనే ప్రవర్తన నియమావళి అమలులోకి వస్తుందని కాబట్టి ఎలక్షన్ ప్రశాంతంగా ముగిసేందుకు సిబ్బంది పనిచేయాలని సూచించారు. ఎన్నికల సిబ్బంది సమన్వయంతో సమస్యలు తలెత్తకుండా సజావుగా విధులు నిర్వహించాలని అన్నారు. ఎన్నికల అధికారులు ఎన్నికల మార్గదర్శకాలను సంపూర్ణం గా అధ్యయనం చేయాలి అని అన్నారు. ఎన్నికల రిపోర్టులు సకాలంలో సమర్పించేలా పనితీరు పెంపొందించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీఓకే సత్యపాల్ రెడ్డి, డిపిఓ వెంకయ్య, ఎక్సైజ్ అధికారులు లింగాచారి, సుధీర్ కుమార్, ఏఈఆర్ఓ లు విజయ భాస్కర్, సలీం, రాజ్ కుమార్, రవీందర్, సంధ్యారాణి, శివకుమార్, రమాదేవి, వీరాస్వామి, రాము, ఎలక్షన్ సూపర్ ఇండెంట్ సమ్మయ్య, డీటీలు విజయ్ కుమార్ అనిస్ ఫాతిమా, ఈడిఎం దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

సభలు, సమావేశాలు కార్యక్రమాలు పెట్టవద్దు

● కాటారం డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి

నవతెలంగాణ-మల్హర్‌రావు



త్వరలో ఎన్నికల షెడ్యుల్ విడుదల, మరో రెండు మూడు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మండల కేంద్రమైన తాడిచెర్లలోని కాపురం బ్లాక్-1 ఓసిపికి 500 మీటర్ల డేంజర్ జోన్లో ఉన్న భూనిర్వా సితులు సభలు, సమావేశాలు, ఆందోళన, ధర్నా తదితర ఎలాంటి కార్య క్రమాలు నిర్వహించవద్దని కాటారం డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి భూ నిర్వాసితులకు సూచించారు.శనివారం మండలంలోని కొయ్యూర్ పోలీస్ స్టేషన్లో నిర్వాసితులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడారు డేంజర్ జోన్లో ఉన్న నిర్వాసితులు రెండు నెలలు ఓపిక పట్టాలని, ఎన్నికలైన తర్వాత తమ కార్యాచరణ సాపిగా నిర్వహించుకోవచ్చన్నారు. రేపోమాపో ఎన్నికల షెడ్యూల్ వస్తుంది కాబట్టి లా అండ్ ఆర్డర్ సమస్యలు వస్తాయన్నారు.పోలీసులకు నిర్వాసితులు సహకరించాలని,లేదంటే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాటారం సిఐ రంజిత్ రావు,కాటారం ఎస్ఐ అభినయ,కొయ్యూర్ ఎస్ఐ నరేశ్, భూ నిర్వాసితుల సంఘము అధ్యక్షుడు దండు రమేష్, నిర్వాసితులు దన్నపనేని అశోక్ రావు,కేశారపు చెంద్రయ్య, ఇందారపు చెంద్రయ్య,రామిడి గట్టయ్య,ఇందారపు సారయ్య,రామిడి రాజ సమ్మయ్య, అక్కపాక సమ్మయ్య, తాండ్ర మల్లేష్,బూడిద మల్లేష్,బొబ్బిలి రమేష్,రావుల అంజయ్య, జంజర్ల ప్రశాంత్, సాంబయ్య, సుంకరి రాణి పాల్గొన్నారు.

మార్క్సిజమే... ఆయన ఊపిరి...

● పలుపోరాటాలకు నాయకత్వం

● ఆశయాన్ని నమ్ముకున్న ఆదర్శ కామ్రేడ్ గుర్రం వెంకటేశ్వర్లు

● కడవరకు ఎర్రజెండాను వీడని వ్యక్తి

● అన్నబాటలోనే తమ్ముడు పుల్లారావు

● సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో

● జీవీ 13 వ వర్ధంతి సభ

నవతెలంగాణ-వెంకటాపురం



పేదల సమస్యలపై పోరాటాలే ఆయన ఊపిరి కడవరకు ఎర్రజెండా వీడని వ్యక్తి గుర్రం వెంకటేశ్వరరావు.పేదల పక్షపాతి ... ఎన్ని ఆటంకాలు ఎదురైనా పేదల హక్కుల పరి రక్షణకోసం, హక్కుల సాధనకోసం నిరంతరం పోరాడిన వ్యక్తి ఒక దశలో తనకు ఉన్న వ్యాపా రాలను పక్కన పెట్టి పార్టీలో కొనసాగాలని జిల్లా, డివిజన్ కమిటీ ఆదేశాల మేరకు వ్యాపారాలను పక్కన పెట్టి ఉద్యమాలే ఊపిరిగా పేదల పక్షాన పోరాటం సాగించారు.మార్క్సిజమే ఆయన ఊపిరి. ఎర్రజెండా అంటే ఆయ నకు ఇష్టం. నిస్వార్ధంగా పార్టీ క్రమశిక్షణకు లోబడి పని చేసిన వ్యక్తి గుర్రం వెంకటేశ్వర్లు . కడ వరకు పార్టీవెంటే జీవితాన్ని గడిపారు.సామాజిక సేవా దృక్పధంతో ప్రజలకు అంకితమై పని చేసిన నాయకుడు. పుట్టింది ధనిక కుంటుబమైనా ఎస్టీ, ఎస్సీ సామాజిక వర్గ హక్కుల కోసం కృషి చేశారు యువతకు ఆదర్శంగా నిలబడ్డాడు.. ప్రకాశం జిల్లాలో పుట్టిన ఆయన వ్యవసాయ పనుల పై వెం కటాపురం మండలానికి వచ్చారు. వ్యాపార దోపిడికి వ్యతి రేకంగా నిల బడ్డాడు. రైతుగా స్థిరపడాలని అనుకున్న ఆయన కూలీల పక్షాన నిలబడ్డారు. ఆలుబాక, వీరభద్రవరం, వీఆర్‌కెపురం, మరికాల, వెంకటాపురం గ్రామాల్లో ఉన్న భూస్వాములు ధనిక రైతులు కూలీ లకు తక్కువ కూలి ఇచ్చేవారు. కనీస వేతనం అమలు చేయాలని జరిగిన సమ్మెలు పోరాటాలకు నాయకత్వం వహించారు. నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించారు. పార్టీ ప్రజలకోసం తన వ్యాపారాలను పక్కన పెట్టాలని పార్టీ ఆదేశిస్తే క్రమశిక్షణతో తన వ్యాపారాలను ప్రక్కన పెట్టారు. పార్టీ నిర్మాణానికి కట్టుబడి పనిచేసి నిస్వార్ధంగా పార్టీ క్రమశిక్షణకు లోబడి కార్యకర్తల పక్షాన పోరాడారు. కార్యకర్తలతో, నాయకులతో ఐకమత్యంగా మెలిగేవారు. పార్టీలో ఉన్న చిన్న చిన్న అభిప్రాయాలు, సమస్యలు వచ్చి నప్పుడు వాటిని రూపు మాపడంలో ఒక సమన్వయ కర్తగా పనిచేసేవారు. డీవైఎఫ్ఐ యువజన సంఘంనాయకుడిగా పనిచేస్తూ పార్టీలో అంచలంచెలుగా ఎదుగుతూ 2006 నుంచి 2009 వరకు పార్టీ మండల కార్యదర్శిగా పని చేశారు. 2010 లో గుండె పోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. వీరి మృతి పార్టీకి, ప్రజాసంఘాలకు తీరనిలోటని చెప్పవచ్చు. ఆయన పార్టీకి చేసిన సేవలను గుర్తించి పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్ ఆయన స్మారక స్తూపాన్ని ఏర్పాటు చేశారు. 2010 నుంచి ఈ నాటి వరకు అక్టోబర్ 8న పార్టీ శ్రేణులు, సానుభూతిపరులు, అభిమానులు వర్ధంతి సభను నిర్వహించుకోవడం జరుగు తుంది.

● అన్న అశయ సాధనలో తమ్ముడు..

గత 13 ఏళ్లుగా తన అన్న ఆశయ సాధనలో తమ్ముడు గుర్రం పుల్లారావు పయనిస్తున్నాడు.మండలకేంద్రంలో వెంకటేశ్వర ఆటోమొబైల్ షాపు నిర్వహిస్తున్న పుల్లారావు సామాజిక కార్యక్రమాల్లో ముందు నడుస్తున్నాడు. గతంలో కరోనా బాధితులకోసం వ్యాపార జేఏసీ కి కార్యదర్శిగా ఉంటూ బాధితులకు సాయం అందించడంలో ముందున్నాడు.సీపీఐ(ఎం) పార్టీ కార్య క్రమాల్లో సైతం ముందుండి తన అన్న ఆశయాలకు అనుగునంగా నడుస్తున్నాడు.

● జీవీ వర్ధంతి సభకు ములుగు, భద్రాద్రి జిల్లాల నాయకులు..

అమరజీవి గుర్రం వెంకటేశ్వర్లు 13 వ వర్ధంతి సభ ఆదివారం స్థానిక రోడ్లు భవనాలశాఖ అతిథి గృహంలో నిర్వహించనున్నట్లు సీపీఐ(ఎం) మండల కార్యధర్శి కుమ్మరి శ్రీను పేర్కొన్నారు. ఈ వర్ధంతి సభకు సీపీఐ(ఎం) రాష్ట్రకమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, సూడి కృష్ణారెడ్డి, సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి , జిల్లా కమిటీ సభ్యులు గ్యానం వాసు, వంకా రాములు తదితరులు హజరవుతున్నారు. ఈ కార్యక్రమాన్ని పార్టీ సభ్యులు, సానుభూతి పరులు, వ్యాపారవర్గాలు, సన్నిహితులు అధిక సంఖ్యలో పాల్గొన్ని వర్ధంతి సభను జయప్రదం చేయాలని కోరారు.



కాళేశ్వరం గ్రామాన్ని నూతన మండలంగా ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



కాళేశ్వరం దేవస్థానం గొప్ప పుణ్య క్షేత్రం ఈ దేవస్థానానికి భక్తులు పక్క రాష్ట్రాల నుండి రావడం జరుగుతుంది అన్ని వసతులు ఉన్నాయి, పోలీస్ స్టేషన్, హాస్పిటల్, మీసేవ కేంద్రం కూడా ఉన్నది. చుట్టుపక్కల గ్రామాలు ఐనా అన్నారం, సండ్రుపల్లి, మద్దులపల్లి, పాలుగుల, మేట్ పల్లి, గుండ్రాతుపల్లి కలుపుతూ కాళేశ్వరం గ్రామాన్ని వెంటనే మండల ఏర్పాటు కి ఇక్కడున్న స్థానిక ఎమ్మెల్యే కానీ, జెడ్పీ చైర్మన్ సహకరించి మండల ఏర్పాటుకి సంపూర్ణ మద్దతు ప్రకటించాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో డిమాండ్ చేయడం జరిగింది. వెంటనే ప్రభుత్వం దృష్టికి తిస్కెళ్ళి నూతన మండల ఏర్పాటు ప్రక్రియ ప్రారబించేలా చర్యలు తీసుకోవాలని అఖిలపక్షం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో మండల పోరాట ఐక్య వేదిక నాయకులు లెతకరి రాజబాబు, అన్నారం ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య, మాజీ ఎంపీపీ సర్పంచ్ మండెల సత్తమ్మ,(గామ పెద్దలు కామిడీ శ్రీనివాస్ రెడ్డి మంగని అశోక్ , బీజేపీ జిల్లా మార్చ నాయకులు గౌర శ్రీకాంత్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అడుప సంతోష్ ,శేకిల్ , అరుణ్, మేకల సురేష్, మంగాయి లక్ష్మన్, లేతకరి ఆనంద్, నగునూరి రాజశేఖర్ శివరామకృష్ణ , ఆటో యూనియన్ సభ్యులు శ్రీనివాస్ మహేష్ ,అస్లం, ఫరీద్, దేవేందర్, రవి యూత్ నాయకులు అశోక్ , దేవేందర్ గణపతి, రాజ శేఖర్,ఉమహేందర్, రణ ప్రతాప్, నరేష్‌లు పాల్గొన్నారు.

విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్

విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఈశ్వరరావు కోరారు. శనివారం జిల్లా కేంద్రంలోని డివిజనల్ అధికారి నాగరాజుకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టిజన్స్ కి పెయిడ్ హాలిడేస్ పేమెంట్ ఇవ్వాలని, సబ్ స్టేషన్ కు కేటాయించిన చోటనే డ్యూటీలు చేయాలని, వేరే చోట డ్యూటీలు వేసి ఆర్టిజన్ కార్మికులను మానసికంగా ఇబ్బంది గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టిజన్స్ ప్రొబేషన్స్ అండ్ కమన్స్ మెంట్ త్వరగా కంప్లీట్ చేయాలని అన్మాండ్ కార్మికుల ఈపీఎఫ్ ఈఎస్ఐ పెండింగ్ పూర్తి చేయాలని కోరారు. ఆర్టిజన్ కార్మికులకు పెరిగిన వేతనాల ప్రకారం సెమిస్కేల్ వేతనం పూర్తిస్థాయిలో అకౌంట్లో వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిసిటీ సిఐటియు యూనియన్ జిల్లా కార్యదర్శి మోత్కూరీ కోటి, జిల్లా అధ్యక్షుడు కొసరి భాస్కర్ అన్మాన్ కార్మికులు ఆర్టిజన్ కార్మికులు జన్ను రవీందర్, హరిచందర్, సమ్మయ్య చందు, గడ్డం యుగంధర్, పైడయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
ఆదివారం | అక్టోబర్ 08 ,2023 | www.navatelangana.com

సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన ఎంపీపీ

నవతెలంగాణ-ములుగు



ములుగు పట్టణ కేంద్రంలోని ప్రగతి కాలనీలో పలు అభివృద్ధి పనులలో భాగంగా మండల పరిషత్ ఫండ్ నుండి ప్రగతి కాలనీలో 60లక్షల వ్యయంతో మంజూరు అయినా సీసీ రోడ్డు పనులను ఎంపీపీ గంటకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ శనివారం ప్రారంభించారు. ములుగు పట్టణము లో మిగిలిన పనులను గుర్తించి గుర్తించిన పనులను త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం బుల్లెట్టు ఓదేలు, గడ్డమిది భాస్కర్, కొత్తకొండా రవి, టాంక్ సుభాష్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరల పంపిణీ

నవతెలంగాణ-మొగుళ్ళ పల్లి



మండలకేంద్రంలో బతుకమ్మ చీరలను స్థానిక సర్పంచ్ మోటె ధర్మారావు, ఎంపిటిసి వనిత పున్నం చందర్ రావ్ లు శనివారం మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ సందర్భంగా అడపడచులు కొత్త చీరల కట్టుకొని సంతోషంగా జరుపుకోవాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ బతుకమ్మ చీరలను అందిస్తున్నట్లు తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాతనే పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందుతున్నాయని సంక్షేమ పథకాల అమలులో మన రాష్ట్రం మిగిలిన రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పడిదల సరోజన బాపురావు, డీలర్లు ఉడుత రజిత రాయమల్లు, రక్తాని ఝాన్సీ గోపాల్ రావు, ,మహిళలు పాల్గొన్నారు.



అక్రమంగా రవాణా చేస్తున్న పిడిఎస్ రైస్ స్వాధీనం

నవతెలంగాణ-గోవిందరావుపేట

అక్రమంగా రవాణా చేస్తున్న పీడీఎస్ బియ్యాన్ని తనిఖీ స్వాధీనం చేసుకున్నట్లు సిఐసిసిఎస్ దయాకర్ రావు తెలిపారు. శనివారం జిల్లా ఎస్పీ గౌస్ ఆలం ఆదేశాల మేరకు సిసిఎస్ దయాకర్ రావు ఆధ్వర్యంలో పసర పోలీసులు సమన్వయంతో డీసీఎం వాహనంలో అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ రేషన్ రైస్ పట్టుకోవడం జరిగింది. సిసిఎస్ దయాకర్ రావు కదనం ప్రకారం పస్రా సర్కిల్ నందు ఆకస్మిక తనిఖీ నిర్వహించగా అనుమానాస్పదంగా వెళుతున్న డీసీఎం నెంబర్ టీఎస్12 యూఏ 1114 డీసీఎం వాహనాన్ని ఆపి తనిఖీ చేసి అందులోని వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా డీసీఎం వాహనంలో లో సుమారు 75 క్వింటాళ్ళ పిడిఎస్ రైస్ ఉన్నదని, లింగాల పరిసర ప్రాంతాల నుండి సేకరించిన పి డి ఎస్ బియ్యాన్ని ప్రజల వద్ద నుండి తక్కువ డబ్బులు ఇచ్చి కొనుగోలు చేసి, ఒక్కసారిగా మహారాష్ట్ర కి తీసుకుని వెళ్లి , అక్కడ అమ్మితే ఎక్కువ మొత్తంలో లాభం వస్తుందనీ, అధిక లాభాలకు ఆశపడి ఈ విధంగా చేశామని ఒప్పుకోవడం జరిగింది.మహారాష్ట్ర కి వెళ్లే క్రమంలో పట్టుబడ్డామని నిందితులు తెలియజేయడం జరిగింది.ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని 75 క్వింటాళ్ల బియ్యం లోడ్ గల డీసీఎం ను స్వాధీన పర్చుకోవటం జరిగిందన్నారు.నిందితుల వివరములు.మాలోత్ తిరుపతి మహముత్తరాం, మొక్క సతీష్ నార్లాపూర్, బీద సుధాకర్ మహముత్తరాం గా పేర్కొన్నారు. 75 గంటల పిడిఎస్ రైసు బియ్యం విలువ సుమారు 112,500 ఉంటుందని అన్నారు. ఎస్ ఐ ఎస్.కె మస్తాన్ మాట్లాడుతూ పేదలకు చెందాల్సిన ప్రభుత్వ బియ్యం ను అక్రమంగా నిల్వ చేసిన, తరలించిన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోబడుతాయి అని చెప్పటం జరిగింది. ఈ తనిఖీలో సి ఐ సి సి ఎస్ దయాకర్ రావు, సి ఐ పస్రా శంకర్,ఎస్ ఐ పస్రా షైక్ మస్తాన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

జర్నలిస్ట్ కుటుంబానికి జడ్పీ చైర్మన్ పరామర్శ



నవతెలంగాణ-మంగపేట

మండల కేంద్రానికి చెందిన హెచ్ఎం టివి విలేకరి ఇప్పాల నరేష్ మాతృమూర్తి నారాయనమ్మ ఇటీవల డెంగ్యూ జ్వరంతో మరణించిన విషయం విదితమే కాగా ఆ విషయం తెలుసుకున్న జడ్పి చైర్మన్, బిఆర్ ఎస్ ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి శనివారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆపదలో ఇబ్బందుల్లో ప్రతి కుటుంబానికి బిఆర్ఎస్ అండగా ఉంటుందని ఈ సందర్భంగా నాగజ్యోతి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, యువజన నాయకులు బట్టర్ శెట్టి గౌతమ్, పార్టీ కార్యకర్తలు వున్నారు.

ఆలయ నిర్మాణానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-మంగపేట

మండలంలోని కమలాపురం గ్రామంలో గడి మైసమ్మ ఆలయ నిర్మాణానికి ప్రముఖ వ్యాపారి ఫైన్ ఇండియా అధినేత కటికనేని ప్రఫుల్ రావు ముప్పై వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మా తండ్రిగారు గ్రామ సర్పంచ్ గా ఎన్నో సేవలు అందించారని, ఆయన ఆశయ సాధనలో భాగంగా ఆయన చూపిన మార్గంలో పయనిస్తూ గ్రామాభివద్ధిలో తనవంతు సాయాన్ని అందించడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉంటానని ప్రఫుల్ రావు వెల్లడించారు. అనంతరం గ్రామ పెద్దల,బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు రైతు సమన్వయ సమితి సభ్యులు పచ్చ శేషగిరి రావులు ప్రఫుల్ రావును శాలువాతో సన్మానించారు.

బీసీ హాస్టల్‌ను తనిఖీ చేసిన ఎంపీడీవో

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలోని బీసీ హాస్టల్ ని ఎంపీడీవో ఏ రవీంద్రనాథ్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం అల్పాహార పథకం కింద విద్యార్థులకు అందజేయుచున్న అల్పాహారం పరిశీలించినారు విద్యార్థులందరినీ ఒక చోట చేర్చి వారికి అందుతున్న వసతులను , ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ వార్డెన్ ఇన్చార్జి అవుటతో ఫోన్ ద్వారా మెనూ ప్రకారం విద్యార్థులకు ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజనం పోషకములతో కూడినది మెనూ ప్రకారం అందజేయాలని సూచించారు. విద్యార్థులకు పరిశుభ్రత పై అవగాహన కల్పించినారు. వంట మనిషి మల్లయ్యకు వంట చేయుటలో పాటించవలసిన పరిశుభ్రతను వివరించారు.

బిజెపి విజయోత్సవ ర్యాలీ

నవతెలంగాణ-మంగపేట

ములుగు జిల్లాలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుతో పాటు తొమ్మిది వందల కోట్ల నిధులతో పలు అభివద్ధి కార్యక్రమాలు చేపడతామని ప్రధానమంత్రి ప్రకటించిన నేపథ్యంలో ప్రధానికి ధన్యవాదాలు తెలుపుతూ శనివారం బిజెపి మండల శాఖ అధ్యక్షుడు లోడే శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు మండలంలో బారి బైక్ ర్యాలీని నిర్వహించారు. కమలాపురం అంబేడ్కర్ సెంటర్ నుండి సుమారు మూడు వందల బైకులతో ప్రారంభించిన ఈ ర్యాలీ మండలంలోని తిమ్మంపేట గ్రామంలోని అంబేద్కర్ సెంటర్ వరకు కొనసాగింది. కాగా ఈ కార్యక్రమానికి బిజెపి ములుగు జిల్లా అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. బిజెపి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ వస్తుందని మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివద్ధి చెందిందని అన్నారు. గిరిజన జిల్లాకు గిరిజన యూనివర్సిటీని ప్రకటించిన సందర్భంలో గిరిజన నాయకులైన సీతక్క, నాగజ్యోతీలు పార్టీలకు అతీతంగా మోదికి కతజ్ఞతలు చెప్పకపోవడం ఈ ప్రాంతానికి యూనివర్సిటీ రావడం వారికి ఇష్టం లేకపోవడమేనని విమర్శించారు. దేశాన్ని అభివద్ధి పథంలో నడిపిస్తున్న బిజెపికి మన రాష్ట్రంలో ప్రజలు ఆదరించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర గిరిజనమోర్చా అధికార ప్రతినిధి తాటి కృష్ణ, పార్లమెంట్ కోకన్వీనర్ తక్కళ్ళపల్లి దేవేందర్, నాయకులు బలరాం, గాజుల కృష్ణ, రాజు,జవహర్ నాయక్, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

పేదల కోసం పనిచేసే బిడ్డ.. బడే నాగజ్యోతి ని అసెంబ్లీకి పంపిద్దాం

తెలంగాణ రెడ్కో చైర్మన్ వై.సతీష్ రెడ్డి

నవతెలంగాణ-ములుగు



ఉద్యమకారుడి కడుపున పుట్టిన బిడ్డ.. నేడు ములుగు అభివద్ధిని ఉద్యమంలా చేపట్టేందుకు ముందుకు వచ్చిందని.. ప్రజలంతా ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిద్దామని తెలంగాణ రెడ్కో చైర్మన్ వై.సతీష్ రెడ్డి కోరారు.మండలంలోని జంగాలపల్లి వార్డుసభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, సుశీల మొగిలి కు బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి, తెలంగాణ రెడ్కో చైర్మన్ వై.సతీష్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జంగాలపల్లి గ్రామంలో సర్పంచ్ మసరగాని అనితరాణి వినయ్ కుమార్ లతో కలిసి యువతకు స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేశారు. బీఆర్ఎస్ నాయకులు కలవచర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జంగాలపల్లి గ్రామ పంచాయతీ రాంనగర్ చెందిన కాంగ్రెస్, బీజేపీ యువ కార్యకర్తలు 30 మంది బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా రెడ్కో చైర్మన్ వై.సతీష్ రెడ్డి మాట్లాడూ 2014కు ముందు ఇప్పుడు రాష్ట్రం ఎలా ఉందో యువత ఆలోచించాలని సూచించారు. కేసీఆర్ సీఎం అయ్యాక మన ఊర్లు బాగుపడ్డాయనీ, మన వ్యవసాయం బాగుపడిందని చెప్పారు. ఏ ప్రభుత్వం ఎలా పనిచేస్తుంది..? ఏ నాయకుడు ప్రజల కోసం పనిచేస్తున్నాడో కూడా యువత ఆలోచించుకోవాలన్నారు. ప్రజల కోసం పోరాడి అమరులైన తల్లిదండ్రుల ఆశయాలను పుణికిపుచ్చుకుని బడే నాగజ్యోతి కూడా ప్రజా సేవకే అంకితమయ్యారని చెప్పారు. అందుకే కేవలం నాలుగేళ్లలోనే ఎమ్మెల్యే అభ్యర్థి స్థాయికి ఎదిగారన్నారు. మొదట సర్పంచ్ ఎన్నికై గ్రామానికి చేసిన సేవలు, ఆ తర్వాత జడ్పీటీసీగా ఆమె అందించిన సేవలు ఆమెను ఇక్కడిదాకా తీసుకొచ్చాయన్నారు. యువ నాయకురాలిగా ఉన్న నాగజ్యోతి కి యువత అంతా అండా ఉండాలని కోరారు. నాలుగేళ్ల రాజకీయ జీవితంలో ఎవరి నుంచి పైసా తీసుకోకుండా ఇప్పటికీ పూరి గుడిసెలోనే ఉంటున్న మచ్చలేని వ్యక్తి బడే నాగజ్యోతి అని ఇలాంటి వ్యక్తులు అసెంబ్లీకి వెళ్తే నియోజకవర్గం మరింత అభివద్ధి అవుతుందని అన్నారు. నాగజ్యోతి కూడా నియోజకవర్గంలోని పేదలందరికి ఇళ్లు కట్టించే వరకు తాను ఇల్లు కట్టుకోనని ఇప్పటికే హామీ ఇచ్చారని గుర్తు చేశారు. పల్లెలే దేశానికి పట్టుకొమ్మలని మహాత్మాగాంధీ చెప్పారని.. మన పల్లెలు బాగుండాలంటే పేదరికం నుంచి వచ్చిన నాగజ్యోతి ని గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. జంగాలపల్లి గ్రామంలో వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బాదాం ప్రవీణ్, ఎస్సై వెంకటేశ్వర్, జిల్లా ఎంపిటీసీ ల ఫోరం అధ్యక్షుడు పోరిక విజయ్ నాయక్, గ్రామ అధ్యక్షులు, ఉప సర్పంచ్ గుండ కళా, వార్డు సభ్యులు మేకల సుశీల, బురం విజయ, ఎంపిటీసీ, వార్డు సభ్యులు, గ్రామ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

త్వరలో ములుగు మండలానికి సాగునీరు సమస్య సస్యశ్యామలం కానుంది



ఇరిగేషన్ డిఈ రవీందర్ రెడ్డి తో కలిసి పరిశీలించిన రెడ్డి కో చైర్మన్ సతీష్ రెడ్డి

నవతెలంగాణ-ములుగు

త్వరలోనే ములుగు మండలానికి సాగునీరు సమస్య సస్యశ్యామలం కానుందని రెడ్ కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి అన్నారు. శనివారం పాకాలకు వెళ్లే పొట్లపూర్ శివారులోని మోర్రాయ్ కుంట చెరువును ఇరిగేషన్ డిఈ రవీందర్ రెడ్డి తో కలిసి రాష్ట్ర రెడ్ కో చైర్మన్ వై సతీష్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్ట్ నుండి ములుగు మండలంలో 4 ఎకరాలకు సాగునీరు అందించేందుకు గొలుసు కట్టు చెరువులకు ద్వారా సాగునీరు అందించి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. దీని ద్వారా ముఖ్యంగా మండలంలోని పొట్లాపూర్, పత్తిపల్లి, దేవగిరి పట్నం, చింతలపల్లి, అన్నంపల్లి, జంగాలపల్లి గ్రామాల్లోని 4వేల ఎకరాల సాగు నీరు అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పత్తిపల్లి ఎంపిటీసి మహేశ్ నాయక్, మాజీ ఎంపీపీ మురళి, పొట్లపూర్ సర్పంచ్ అంకిరెడ్డి, వేల్పూర్ సత్యనారాయణ రావు, దిలీప్ రెడ్డి, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

ఆశాల సమస్యలపై స్పందించకపోతే సమరభేరి మోగిస్తాం





నవతెలంగాణ- ములుగు

ప్రభుత్వంఆశా ల సమస్య ల గురించి స్పందించకపోతే సమర బేరి మోగిస్తామని ఆశా యూనియన్ (సీఐటీయూ) జిల్లా నాయకులు గుండెబోయిన రవి గౌడ్, జిల్లా ఉపాధ్యక్షురాలు చుంచు మంజుల అన్నారు.రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా 13వ శనివారం జిల్లా కేంద్రంలో దీక్షలను సిఐటియు జిల్లా నాయకులు గుండబోయిన రవి గౌడ్ లు. చుంచు మంజులలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశల సమస్యలపై ఇప్పటికైనా స్పందించి చర్చలకు పిలువకపోతే రాష్ట్ర ప్రభుత్వం గురించి కూడా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 28,000వేల మంది ఆశా వర్కర్లు రాబోయే ఎన్నికల్లో ఆలోచన చేస్తారని అన్నారు.. మేనిపోస్టో నిర్వాహకులు అయినా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు జగ్గారెడ్డి, శ్రీధర్ బాబు, కాంగ్రెస్ పార్టీమే నిపోస్టో లో 18 వేల రూపాయలు ఇస్తామని ఇతర సమస్య లు పరిష్కారం చేస్తామని మేనిఫెస్టోలో పెట్టడం అర్శించ దగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమం లో రమాదేవి, కవిత,సుజాత,మంజుల,సార లక్ష్మి,శిరీష,యశోద,మల్లిక,పూల తదితరులు 50 మందిఆశాలు పాల్గొన్నారు.

తాడ్వాయి:

ఆశ వర్కర్లు నిర్వహించే సమ్మె భాగంగా 13వ రోజు శనివారం దండలు వేసుకొని దీక్ష చేస్తూ విన్నూత్న రీతిలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ల యూనియన్ మండల అధ్యక్షురాలు నాలి జయసుధ మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో ఆశా వర్కర్లు ఇబ్బందులు పడుతున్నామని ఆవేదనచించారు. తీవ్ర కరోనా సమయంలో ఎంతో సేవ చేశామని, ఆశాల సేవలు అమోఘం అంటూ మెచ్చుకున్న ప్రభుత్వం 9750 జీతంతో సరిపెట్టిందన్నారు. చాలీచాలని జీతంతో కుటుంబ పోషణ ఇబ్బందిగా మారిందని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రభుత్వం రూ. 18000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలు వెంటనే పరిష్కరించే వరకు ఆందోళన విరమించేది లేదని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంకిడి రమాదేవి, కె నాగమణి, రజిని, రమాదేవి, పద్మ 20 మంది ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

మహదేవ్‌పూర్:

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో ఆశ వర్కర్లు చేస్తున్న సమ్మె నేటితో 13వ, శనివారం చేరుకుంది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఆడప సంతోష్ మాట్లాడుతూ. బంగారు తెలంగాణ అని చెప్పుకుంటున్న కెసిఆర్ ఇదే నా బంగారు తెలంగాణ ఆడవాళ్లను రోడ్డున కూర్చో బెట్టడమేనా అని అన్నారు. ఆశ వర్కర్లు సమ్మె చేయబట్టి 13 రోజులు గడుస్తున్నా కూడా కనీసం ఆశ లా సమస్యల మీద ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. ఆశ వర్కర్లను వెలుగులోకి తీసుకొని వచ్చింది కెసిఆర్ ప్రభుత్వమే అని చెప్తున్నా నాయకులు అదే కెసిఆర్ ప్రభుత్వం ఆశ వర్కర్లను నడి రోడ్డు మీదకి లాగింది అన్నారు. ఇప్పటికైనా ఆశ లా న్యాయమైన డిమాండ్స్ ని పరిష్కరించాలని అయన అన్నారు. ఈ కార్యక్రమం లోప్రాథమిక ఆరోగ్య కేంద్రం కాళేశ్వరం , అంబటిపల్లి ఆశలు ఉన్నారు.

యువత ఆటలో రాణించి జీవిత లక్ష్యం చేరుకోవాలి

.క్రీడాకారులకు కిట్ల పంపిణీ

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ శ్రీపతిబాపు అధ్యక్షతనశనివారం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన గ్రామీణ క్రీడా ప్రాంగణంలోకి క్రీడాకారులను,క్రీడలను ప్రోత్సహించాలనే సదుద్దేశ్యంతో స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేయడం జరిగింది.దసరా క్రీడా కానుకలుగా టీ షర్ట్స్,వాలీబాల్,క్రికెట్ కిట్లు, వ్యాయామ వస్తువులు అందజేశారు.క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయడం తెలంగాణ యువతకు, క్రీడాకారులకు ఒక వరం లాంటిదని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు.క్రీడా ప్రాంగణాలను సద్వినియోగం చేసుకోవాలనే మన ప్రభుత్వం స్పోర్ట్స్ కిట్లు ఉచితంగా అందజేస్తుందనీ అన్నారు.యువత ఆటలో రాణించినట్లు జీవిత లక్ష్యాన్ని చేరుకోవచ్చని అన్నారు.రోజువారీగా ఆటల్లో ప్రావీణ్యం పొందినవారే ప్రభుత్వ ఉద్యోగాలు పొందారని అన్నారు.గ్రామ పంచాయతీ ద్వారా వ్యాయామ శాల పరికరాలు అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు.యువ క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉమ్మడి మండల స్థాయిలో దసరా క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేస్తున్నామని,త్వరలో తేదీలు ప్రకటిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్,వార్డు సభ్యులు కడార్ల శంకర్,గ్రామ కార్యదర్శి సమ్మయ్య,భరాస మండల యువజన అధ్యక్షులు అలీమ్ ఖాన్,జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్, వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ ఇబ్రహీం ఖాన్ తో పాటు యువకులు,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నాం

బతుకమ్మ చీరలుపంపిణీ

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని సూరారం గ్రామంలోశనివారం గ్రామసర్పంచ్ నాగుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలోతెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసినబతుకమ్మ శిలను పంపిణీ చేశారుఅదేవిధంగాక్రీడాకారులకు దుస్తులుఆట వస్తువులు పంపిణీ చేశారుఈ కార్యక్రమంలో ఉపసర్పంచి రమేష్ రెడ్డికార్యదర్శి అంజలి కరోబార్ రాజమౌళివార్డ్ మెంబర్లుమహిళలు క్రీడాకారులు పాల్గొన్నారు.

ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దగ్ధం


నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



కేంద్రంలోని అధికార బీజేపీ పార్టీ తీరును ఖండిస్తూ జిల్లా కేంద్రంలో భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ అధ్వర్యంలో శనివారం ఆందోళన కార్యక్రమం నిర్వహించి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడుతూ... రాహుల్ గాంధీ పై, వారి కుటుంబ సభ్యులపై అధికారాన్ని అడ్డం పెట్టుకొని సోషల్ మీడియాలో మార్ఫింగ్ ఫోటోలతో వారి ప్రతిష్ట దిగజార్చేందుకు బిజెపి చేస్తున్న కుటీల రాజకీయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నమన్నారు. ఇప్పటికైనా ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడిన వారిపై కేసులు పెట్టి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు చల్లూరి మధు, జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర కొమురయ్య, ఎం ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్,కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్,కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు రాజిరెడ్డి, చిట్యాల మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు మూల శంకర్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ నాయకులు పొనకంటి శ్రీనివాస్, కంచర్ల సదానందం, కాగితోజు రమణాచారి, అయిలవేణి రమేష్, పుల్ల మహేష్,ఖాసీం,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బీర్తి పద్మ,చుంచుల మహేష్, ఉస్మాన్,నోముల నారాయణ, మూత సహదేవ్, మట్టేవాడ సురేష్, అఖిల్,మురళి,సాగర్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

క్రీడా సామాగ్రి టీషర్ట్స్ పంపిణీ

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మహాదేవపూర్ మండలంలోని చంద్రుపల్లి గ్రామ పంచాయతీ లో శనివారం సర్పంచ్ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన క్రీడా సామాగ్రి, టీ షర్ట్స్ పంపిణి చేశారు అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ యూవత పెద్ద ఎత్తున క్రీడలో పాల్గొనాలి క్రీడలతో మానసికంగా ఎంతో ఎదుగుదల ఉం టుంది అనంతరం క్రికెట్ ఆడి యూవతను ఆనందపరిచారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్ యూవత క్రీడాకారులు పాల్గొన్నారు.

అధైర్య పడవద్దు ప్రభుత్వం అండగా ఉంటుంది

నవతెలంగాణ-మల్హర్ రావు

అధైర్య పడవద్దు ప్రభుత్వం అండగా ఉంటుందని పేద్దపల్లి జెడ్పి చైర్మన్, మంథని బిఆర్ఎస్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ అన్నారు.మండల కేంద్రమైన తాడిచెర్లలో వార్డు సభ్యుడు బండి స్వామి తల్లి బండి అంకమ్మ ఇటీవల అనారోగ్యంతో మతిచెందగా శనివారం బాధిత కుటుంబాన్ని మదుకర్ పరామర్శించి,ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, ఓదార్చారు. అధైర్య పడవద్దు ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ మల్కా ప్రకాష్ రావు, ఎంపిటిసి రావుల కల్పన మొగిలి,సింగిల్ విండో డైరెక్టర్ మల్కా రాజేశ్వరరావు,వార్డు సభ్యుడు ఆకుల సది,నాయకులు రాఘవ రెడ్డి,మల్లేష్,బండి రణదీర్ రావు,సారయ్య,సత్తయ్య, తాజొద్దీన్,కోట రవి, యాదగిరి రావు,సదానందం పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కాటారం

కాటారం మండలం చింతకాని గ్రామంలో ఇటీవల మరణించిన వానపర్తి రామచంద్ర కుటుంబాన్ని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు కాటారం బిజెపి నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపి బియ్యం బస్తాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొమ్మన భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పూసాల రాజేంద్రప్రసాద్, పున్నం, ప్రభాకర్ రెడ్డి, సతీష్ లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌ల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

నేడు హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ లో జరిగే ముదిరాజ్ ఆత్మ గౌరవ సభను విజయవంతం చేయాలని మెపా మండల అధ్యక్షుడు నీరటి మహేందర్ కోరారు.శనివారం మండలకేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముదిరాజ్ లు విద్య,ఉద్యోగ,ఆర్థిక,సామాజిక రాజకీయ రంగాలలో సరైన రిజర్వేషన్ లు లేక అన్ని రంగాల్లో ముదిరాజ్ వ్యవస్థ వెనుకబడిఉందన్నారు.రాష్ట్రంలో 60 లక్షలకు పైన జనాభా ఉన్న ముదిరాజ్ లకు జనాభా దామాషా ప్రకారం చట్ట సభల్లో ప్రతి రాజకీయ పార్టీలు15 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు.ముదిరాజ్ ల ఆత్మ గౌరవ హక్కుల సాధన కోసం జరిగే బహిరంగ సభకు మండలంలోని అన్ని గ్రామాల నుండి ముదిరాజ్ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండలంలోని ముదిరాజ్ సోదరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండలం కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికులు గత 10 రోజులనుండి సమ్మె చేస్తున్నారు. సమ్మె చెసి ఇన్ని రోజులు గడుస్తున్న కూడా ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోవటం లేదని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఆడప సంతోష్ అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ మండలం అధ్యక్షురాలు శారదా మాట్లాడుతూ. తెలంగాణ ప్రభుత్వం కొత్త మెనూ ప్రవేశపెట్టి టిఫిన్స్ రోజుకి ఒకరకమైన టిఫిన్స్ పెట్టాలని మెనూలో ఉంది. మెనూ ప్రవేశపెట్టిన ప్రభుత్వానికి కార్మికుల జీతాలను కూడా ఇప్పించాలనే సోయిలేదా అన్నారు. రకరకాల టిఫిన్స్ పెట్టాలన్న ప్రభుత్వం కనీసం వాటిని వండి పెట్టడానికి పాత్రలు ఇవ్వటం లేదన్నారు. హెూటల్ లో పని చేసే మాస్టర్ 25 వేల జీతం ఒక నెలకు తీసుకుంటున్నారు. మరి ఇంత మంది పిల్లలకి అండిపెడుతున్న మధ్యాహ్న భోజన కార్మికులకు ఎందుకు ఇంత తక్కువ వేతనం అని ప్రశ్నించారు. కార్మికుల కు కనీసం వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కాటారం:

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని జిల్లా అధ్యక్షురాలు సుగుణ అన్నారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో గత కొన్ని రోజుల మధ్యాహ్నం భోజనం వర్కర్లు నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నారు మధ్యాహ్నం భోజనం వర్కర్ల నిరవధిక సమ్మెలో భాగంగా శనివారం జిల్లా అధ్యక్షురాలు సుగుణ సమ్మెలో పాల్గొని మాట్లాడారు మధ్యాహ్న భోజన వర్కర్లకు గత ఆరు నెలల నుండి వేతనాలు ,వంట బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని , పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే పరిష్కరించి మధ్యాహ్న భోజన వర్కర్లకు వేతనాలు బిల్లులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మధ్యాహ్న భోజన వర్గాలకు వంట గ్యాస్ పాత్రలు అందించే బాధ్యత ప్రభుత్వాలదేనని తెలిపారు. వేతనాలు వంట గ్యాస్ పాత్రలు సకాలంలో అందించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు రాస్తారోకలు ఉధతం చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కాటారం మండల అధ్యక్షురాలు గంట లావణ్య, ప్రధాన కార్యదర్శి శారద ,సంయుక్త కార్యదర్శి బొడ్డు మదనమ్మ, కోశాధికారి గౌని సరూప ,కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గ్రీన్ ఉడ్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మండలకేంద్రంలోని గ్రీన్ వుడ్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ సంస్కతీ, సంప్రదాయాలకు అద్దంపట్టే బతుకమ్మ సంబురాలు ప్రారంభమయ్యాయి దసరా పండుగకు మహిళలంతా ఒక్కచోట చేరి రంగురంగుల పూలతో బతుకమ్మలను ముస్తాబు చేసి సంప్రదాయ రీతి లో వేడుకలను జరుపుకుంటారు. ఇదిలా ఉంటే గ్రీన్ వుడ్ పాఠశాలలో చిన్నారులు కలిసి ఉత్సాహంగా గడుపుతూ బతుకమ్మ సంబురాల్లో భాగస్వామ్యులు కావడంతో కోలాహల వాతా వర ణం కనిపించింది. చిన్నారులు తమచిట్టి చేతులతో బతుకమ్మలను తీసుకురాగా. తీరొక్క పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను మధ్యలో ఉంచి వేడుకలను ఘనంగా జరిపారు. తీరొక్క పువ్వులతో అందంగా బతుకమ్మలను పేర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారీ బతుకమ్మను మధ్యలో ఉంచి కోలాటాలు, నత్యాలు చేసి సంబురంగా ఆడి పాడారు.అనంతరం పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ ప్రపంచంలోనే సంస్కతి సంప్రదాయాలను గుర్తించే విధంగా ఉంటుందని అన్నారు.ఈ పండుగను తెలంగాణ వ్యాప్తంగా 9 రోజులపాటు జరుపుకునే విధానాన్ని విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చీర్ల శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ ఆకుతోట రాజ్ కుమార్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో పాటు విద్యార్థినీ విద్యర్థులు పాల్గొన్నారు.



ముదిరాజ్‌ల ఆత్మగౌరవ సభని విజయవంతం చేద్దాం



నవతెలంగాణ-హసన్‌పర్తి

హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఆదివారం జరిగే ముదిరాజ్ ఆత్మగౌరవ సభని విజయవంతం చేయాలని కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్ పిలుపునిచ్చారు. గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం హసన్‌పర్తి బీజేపీ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముదిరాజ్‌ల ఆత్మగౌరవ సభకి హసన్‌పర్తి 66వ డివిజన్ బీజేపీ పూర్తి మద్దతుని స్తుందన్నారు. ఈ సభకి ముదిరాజులు అధిక సంఖ్యలో కదలాలని కోరారు. మత్స్య కార్మికులకు సీడు అందించే ప్రక్రియ ఒకదందా, ఒకమాఫియాగా నడుస్తుందన్నారు. ఈ సమావేశంలో డివిజన్ అధ్యక్షులు మేకల హరిశంకర్ డివిజన్, ఉపాధ్యక్షులు బండారి శేఖర్, ముదిరాజ్ నాయకులు దాసరి రాజు, పెద్దమ్మ నాగరాజు, పెద్దమ్మ పున్నంచందర్, పెద్దమ్మ కుమారస్వామి, పెద్దమ్మ నరేష్, శీలం బిక్షపతి పాల్గొన్నారు.

23న మాదిగల యుద్ధభేరి జయప్రదం చేయండి

నవతెలంగాణ-హన్మకొండ

ఈనెల 23న హైదరాబాద్‌లో జరిగే మాదిగల యుద్ధభేరి విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఇళ్ళందుల రాజేశ్ ఖన్నా పిలుపునిచ్చారు. శనివారం రాజేశ్ ఖన్నా ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లో చలో ఇందిరాపార్కు నవంబర్ 23 మాదిగల యుద్ధభేరి కరపత్రం విడుదల చేయడం జరిగింది .ఈ సందర్భంగా రాజేష్ ఖాన్నా మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలలో మాదిగలకు సామాజిక న్యాయం జరగాలి. మాదిగల జనాభా దామాషా ప్రకారం సీట్ల కేటాయింపు జరగాలి. గ్రామస్థాయి నుంచి మాదిగలు యుద్ధభేరి లక్షలాదిగా తరలివచ్చి మాదిగల యుద్ధభేరి బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మేడ స్వామి దేవరకొండ సదానందం బొచ్చు మొగిలి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి విజయ్ జిల్లా అధికార ప్రతినిధి తాళ్లపల్లి యోబు జిల్లా ప్రధాన కార్యదర్శి పోగుల రాకేష్ జిల్లా ఉపాధ్యక్షులు జాన్ను సంజీవ్ జిల్లా కార్యదర్శి కట్టెపొగుల ప్రశాంత్ జిల్లా నాయకులు తీగల సుధాన్ (గిల్లి) గోల్కొండ శ్రీనివాస్ గిన్నారపు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పేదింటి పెళ్లికి పెద్దన్నగా సీఎం కేసీఆర్



నవతెలంగాణ-మట్టెవాడ

పేదింటి ఆడబిడ్డ పెళ్ళికి వరం కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ కార్యక్రమం అని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. వరంగల్‌లోని రాజశ్రీ గార్డెన్స్ లో నియోజకవర్గానికి సంబంధించిన 737 కళ్యాణలక్ష్మి, 44షాదీముబారక్ చెక్కులను లబ్దిదారులకు శనివారం పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ పేదింట ఆడబిడ్డ పెళ్లిభారంగా మారుతున్న తరుణంలో పేదింటికి పెద్దకొడుకుగా,పేద ఆడభిడ్డకు మేనమామగా మారి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ ద్వారా లక్షరూపాయల సాయం అందజేస్తున్నారని అన్నారు.పేద కుటుంబంలో పెళ్ళి కి పెద్దన్నలా నిలిచి సాయం చేస్తున్నారని, ఉద్యమ సమయంలో తనకు ఎదురైన ఒక సంఘటన నుండి పుట్టుకొచ్చిందే ఈ కార్యక్రమం అని,పేద కుటుంబాల్లో పెళ్ళి గొప్పగా జరగాలని,డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్న వారి ఇండ్లలో పెళ్ళి సంతోషంగా జరగాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి గారు ఈ కార్యక్రమానికి రూపకల్పన చేసారన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లబ్దిదారులకు చెక్కులను లబ్దిదారులకు అందజేసారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి చెందిన కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు,ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్నూరు కాపు యువత రాష్ట్ర కార్యదర్శిగా రమేష్ పటేల్



నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామానికి చెందిన కూతురు రమేష్‌పటేల్‌ను మున్నూరు కాపు యువత రాష్ట్ర కార్యదర్శిగా నియమించినట్లు కమిటీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యాద క్రాంతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్నూరు కాపు కులం కోసం అనునిత్యం పనిచేసే, కుల అభివృద్ధి కోసం పాటుపడుతున్న రమేష్‌ను రాష్ట్ర కార్యదర్శిగా నియమించినట్లు తెలిపారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యాద క్రాంతి, రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు అనిల్, ప్రధాన కార్యదర్శి బొంగరాల రాజేశ్వరి, రాష్ట్ర కార్యదర్శి కోనేటి మణికంఠ, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు లవ కుమార్ కు ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని కౌకొండ గ్రామంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్త చుక్క మహేందర్ తల్లిచుక్క చిన్నమ్మ అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మేకల రాజవీర్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామార్శించి, వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ కాళీప్రసాద్‌రావు ఆదేశాల మేరకు బిజెపి పార్టీ బూత్ కమిటీ ద్వారా రూ.5వేల ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల కార్యదర్శి మేకల నరేష్, తోట రాజయ్య, మేకల కుమారస్వామి, మేకల నరేష్, జన్నారపు బన్నీ తదితరులు పాల్గొన్నారు.

మునిగతో 300 రకాల వ్యాధుల నివారణ

నవతెలంగాణ-శాయంపేట

మునిగచెట్టు నుండి వచ్చే ఆకులు, కాయలు, పూలతో 300 రకాల వ్యాధులకు నివారణగా పనిచేస్తుందని, ముఖ్యంగా మహిళలకు ఉపయోగకారిగా ఉంటుందని ఎంపీడీవో ఆమంచ కష్ణమూర్తి తెలిపారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశమందిరంలో జరిగిన మండల సభలో ఎంపీడీవో కృష్ణమూర్తి స్థానిక ప్రజాప్రతినిధులకు ఐదు రకాల చెట్ల పెంపకంపై పలు సూచనలు చేశారు. దేశంలో కరోనా వైరస్ వ్యాపించినప్పుడు ప్రతిఒక్కరిలో ఇమ్యూనిటీ పవర్ లేదని శాస్త్రవేత్తలు గుర్తించారని, ఇమ్యూనిటీ పెంచడానికి ప్రతి ఇంటిలో బొప్పాయి, కరివేపాకు, నిమ్మ, జామ, మునగ చెట్లను పెంచుకోవాలని ప్రభుత్వం ఆదేశించినట్లు తెలిపారు. ఐదు రకాల చెట్లను పెంచేందుకు స్థానిక సర్పంచులు, ఎంపీటీసీలు ప్రోత్సహించాలని సూచిం చారు. స్థానిక ప్రజాప్రతినిధులు ఐదురకాల చెట్లపెంపకంపై గ్రామస్తులందరినీ ప్రోత్సహించేలా చూడాలని ఎంపీడీవో కృష్ణమూర్తి కోరారు.

ఎమ్మెల్యేకు దొమ్మర కులస్తుల మద్దతు

నవతెలంగాణ-హసన్‌పర్తి

రాబోయే ఎన్నికల్లో వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌కే తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని దొమ్మర కులస్తులు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వంగపహాడ్‌లో పలు అభివృద్ధి సంక్షేమ పథకాల పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపనలకు హాజరైన ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌ను దొమ్మర కులస్తులు మర్యాదపూర్వకంగా కలిసి తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ తీర్మాణ పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కలిసిన వారిలో దొమ్మర కుల సంఘం పెద్ద మనుషులు ముస్కు వేణు, ముస్కు దేవెందర్, సీ హెచ్.ప్రేమ్, ముసుకు వీరేశం, ముసుకు వెంకటేష్, ముసుకు రంజిత్, ఎళిన్ మేరుగు రాజేష గౌడ్, బీఆర్ఎస్ నాయకులు జంగ కుమార్‌యాదవ్, ఎల్లావుల రాజేందర్, వెంకటేష్‌గౌడ్, తదితరులున్నారు.

ముదిరాజ్‌ల ఆత్మగౌరవ సభకు అంతా సిద్ధం

నవతెలంగాణ-హసన్‌పర్తి

హైదరాబాద్‌లో ఆదివారం జరగబోయే ముదిరాజ్‌ల ఆత్మగౌరవ సభకు తరలి వెళ్లేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని హసన్‌పర్తి ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు శీలంపృథ్వీరాజ్ అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముదిరాజ్‌ల ఆత్మగౌరవసభను విజయవంతం చేయడంలో ఇంటకో ముదిరాజ్ తరలిరావాల్సిన అవసరం ఉందన్నారు. జనాభాలో అధిక శాతం ఉన్న ముదిరాజ్‌లకు రాజకీయ వాటా కోసం అన్ని రాజకీయ పార్టీలను నిలదీయాల్సిన సమయం దగ్గరపడిందన్నారు. పార్టీలకతీతంగా ముదిరాజ్‌లు రాజకీయ వాటా దక్కించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పిట్టల కుమారస్వామి, శీలం సారయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు పెద్దమ్మ నాగరాజు, సంఘం ఉపాధ్యక్షుడు పిట్టల జితేందర్, కార్యదర్శి పెద్దమ్మ శ్రీనివాస్, టీఆర్ఎస్ జిల్లా నాయకుడు పెద్దమ్మ శ్రీనివాస్, సంఘం డైరెక్టర్లు, కుల పెద్ద మనుషులు, సభ్యులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సర్పంచ్ పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రానికి చెందిన బోట్ల చేరాలు శనివారం మతి చెందగా వారి కుటుంబ సభ్యులను సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్ రావు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాడుగుల రాజు, ఉప సర్పంచ్ రంగు జనార్ధన్, బీఅర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రంగు కుమార్ తో పాటు బరిగేల విజయ, బోట్ల కిష్టయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు మెరుగు వెంకన్న, ప్రధాన కార్యదర్శి బోట్ల శ్రీకాంత్, చింతపట్ల సునిల్‌రావు, బోట్ల వెంకటయ్య, బోట్ల యాక రాములు ఉన్నారు.

సేంద్రీయ వ్యవసాయంతో అధిక దిగుబడులు

నవతెలంగాణ-పర్వతగిరి

సేంద్రీయ వ్యవసాయంతో అధిక దిగుబడులు పొందవచ్చని ప్రజ్వల్ పియు మేనేజర్ శ్రీధర్ అన్నారు. ప్రపంచ పత్తి దినోత్సవాన్ని పునస్కరించుకొని శనివారం ప్రజ్వల్ రైతు ఉత్పత్తి దారుల కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యం లో మండలంలోని కల్లెడలో పత్తి రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో అసోసియేట్ మేనేజర్ హిమవర్షిణి, నవ జీవన్ సొసైటీ డైరెక్టర్ రాములు, స్టాఫ్ వెంకన్న, స్కైలాబ్, సుజాత, శ్రీనివాస్, భద్రు, వేణు, మౌనిక, వెంకట లక్ష్మి, మమత, కోమల, రాజు, బిసిఐ రైతులు పాల్గొన్నారు.

వాడి వేడిగా సర్వసభ్య సమావేశం



నవతెలంగాణ-కమలాపూర్

జిల్లాలోని మండలాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని ఎంపీపీ తడక రాణి అన్నారు. శనివారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో , ఎంపీపీ తడక రాణిశ్రీకాంత్ అధ్యక్షతన ఎంపీడీవో పల్లవి, సింగిల్ విండో చైర్మన్ సంపత్ రావు, సమక్షంలో, సర్వసభ్య సమావేశం నిర్వహించారు.గ్రామీణ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతులు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, తదితర అంశాలపై ప్రతి మూడు నెలలకోసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం, పంచాయతీలో ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్, విద్య వైద్య, ఉపాధి, మొక్కల సంరక్షణ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు తదితర అంశాలపై సంబంధిత అధికారులు సర్పంచ్‌ల ఎదుటవారి వెంట తెచ్చుకున్న సమా చారాన్ని చదివి వినిపించారు. మన ఊరు మనబడి కింద పనులు చేసి, నెలలు గడుస్తున్నా బిల్లులు రావడంలేదని సర్పంచ్‌ల ఫోరంఅధ్యక్షులు రవీందర్ రెడ్డి అధికారులను ప్రశ్నించారు.

గత సభలలో కూడా విన్నవించుకున్న ఇప్పటికీ బిల్లులు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దానితో ఎంపిడిఓ పల్లవి కలెక్టర్‌ను, కలిసి సమస్య పరిష్కారం చేద్దామన్నారు. అదేవిధంగా ఉప్పల్ గ్రామంలో మిషన్ భగీరథ పథకం ద్వారా గ్రామంలో ప్రతి ఇంటికి కులాయి పెట్టినప్పటి నుండి ఇప్పటివరకు ఒక చుక్కనీరు రాలేదని ఎంపీటీసీలు, మిషన్ భగీరథ ఏఈ, డిఈలను ప్రశ్నించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మిషన్ భగీరథ నీటి పథకం ద్వారా కోట్లు వెచ్చించి, ప్రవేశపెట్టిన మిషన్ భగీరథ పథకం, పనితీరు ఉప్పల్ గ్రామంలో కనుమరుగైపోయిందని ఎంపీటీసీలు, ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటివరకు నీరు రాకపోవడంతో, ఉప్పల్ గ్రామ ప్రజలు పడుతున్న నీటి సమస్యలను వినిపించారు. దానితో, మిషన్ భగీరథ ఏఈ, డిఈ లు, రెండు మూడు రోజులలో సమస్యలు పరిష్కారం చేసి నీరు వచ్చేలా ప్రయత్నం చేస్తామని సర్వసభ్య సమావేశంలో సమాధానం ఇచ్చారు. మర్రిపల్లిగూడెం గ్రామంలోని అంగన్వాడి పాఠశాలలో గతంలో అంగన్వాడి టీచర్ పనితీరుపై, సర్పంచ్ ప్రశ్నించారు. ఐసిడిఎస్ అధికారులపై సర్పంచ్ కిరణ్మయి ఆగ్రహం వ్యక్తం చేశారు.ఐసిడిఎస్ అధికారులను డ్యూటీ చేస్తారా, లేదా రాజకీయం చేస్తారా అని ప్రశ్నించారు.

అనంతరం సమావేశంలో ఎంపీపీ తడక రాణి శ్రీకాంత్ మాట్లాడుతూ కమలాపూర్ మండలం హనుమకొండ జిల్లాలోనే, అభివృద్ధిలో మొదటి స్థానంలో ఉందని సిఐ, ఎంపీడీవో, ఎంపీపీ ఇలా వారి శాఖ అభివృద్ధి చూసి ప్రభుత్వం వారిని ఉత్తమ అవార్డులను అందుకున్నారని గుర్తు చేశారు. అదేవిధంగా అభివృద్ధిలో కమలాపూర్ మండలాన్ని మరింత ముందుకు తీసుకురావాలని ప్రజాప్రతినిధులను అధికారులను ఎంపీపీ కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, మరియు వివిధ శాఖల అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

సర్పంచ్‌లు పోటీతత్వంతో పనిచేయాలి

- అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో అభివృద్ధికి పాటుపడాలి
- వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి



నవతెలంగాణ-శాయంపేట

గ్రామ సర్పంచులు సంక్షేమ పథకాల అమలులో, అభివృద్ధి పనులలో మిగతా గ్రామాల సర్పంచ్లతో పోటీతత్వంతో పని చేస్తూ తమ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాలని వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ్రజ్యోతి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి అధ్యక్షతన మండల సభ జరుగగా, ముఖ్యఅతిథిగా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి పాల్గొన్నారు. హార్టికల్చర్, మత్స్యశాఖ, గనులు భూగర్భ శాఖ, మైనారిటీ, గిరిజన సంక్షేమ శాఖ, ఎక్సైజ్, సహకార శాఖ అధికారులు గైర్హాజరు కావడంతో, మిగిలిన శాఖలపై చర్చలు కొనసాగాయి. మధ్యాహ్న భోజన నిర్వాహకులు సమ్మె చేస్తున్నారని, దీనిపై స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించేలా మరొకరితో వంటలు తయారు చేసేలా చర్యలు తీసుకోవాలని ఇన్చార్జి ఎంఈఓ రమాదేవి తెలిపారు. అక్టోబర్ 24 నుండి మండలపరిధిలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు అల్పాహారం ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సబ్సిడీ గొర్రెల పంపిణీలో స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం అందించడం లేదని, ప్రభుత్వ కార్యక్రమాలకు తమకు సమాచారం ఇవ్వాలని ఎంపిటిసిలు గొట్టిముక్కల స్వాతి,బాసాని చంద్రప్రకాష్, మేకల శ్రీనివాస్ డాక్టర్ సునీల్ ను ప్రశ్నించారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పాఠశాల, కళాశాల విద్యార్థులు 640 మంది ఉన్నారని, వారికి సరైన వసతి సరిపోవటం లేదని ప్రిన్సిపాల్ సుభాషిని దేవి సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈజీఎస్‌లో మునగ, పండ్ల చెట్లను పెంచుకోవాలని ఒక్కో మొక్కకు నెలకు రూ.10 చొప్పున ప్రభుత్వం అందజేస్తుందని ఏపీవో అనిత తెలిపారు. పెద్దకోడే పాకలో రూ.30 లక్షల నిధులు పనులు పెండింగ్లో ఉన్నాయని, వాటిని పూర్తిచేయాలని పిఆర్ డిఈ లింగారెడ్డి తెలిపారు. జిపి భవన నిర్మాణాలను చేపడితే వెంటవెంటనే బిల్లులు చెల్లిస్తామని అన్నారు.

మిషన్ వాత్స ల్య పథకంలో 178 దరఖాస్తులు రాగా, 17 మంది ఆర్ఫాన్ విద్యార్థులకు మంజూరు అయిందని, వి ద్యార్థుల చదువుకు నెలకు 4000 మంజూరు అవుతున్నట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీతా రెడ్డి తెలిపారు. ప్రీ స్కూల్లో విద్యార్థులు చేరేలా స్థానిక ప్రజా ప్రతిని ధులు సహకరించాలని కోరారు.

అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి : జెడ్పీ చైర్‌పర్సన్ జ్యోతి

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి గ్రామాల అభివద్ధికి పాటుపడాలని వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. మండల సభలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమస్యలను గుర్తించి, పరిష్కారం దిశగా చర్చలు జరపడమే కాక, సమస్యల పరిష్కారంలో సమాన భాగస్వామ్యం ఉండాలన్నారు. బంగారు తెలంగాణ దిశగా గ్రామాల అభివద్ధికి పాటుపడాలన్నారు. సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమం దిశగా అన్ని రంగాల్లో బాగుండాలని దీక్షతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. పంచాయతీరాజ్ చట్టం బలోపేతం కావడంతో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నట్లు తెలిపారు. సమస్యలను ఎప్పటికప్పుడు నివత్తి చేసుకోవాలని అన్నారు. అందరి సహకారంతో శాయంపేట మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతామని భరోసా ఇచ్చారు. మంజూరైన జిపి భవనాలను వెంటనే పూర్తి చేయాలని, అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్నారు. ఈ నెల 24 నుండి అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు అల్పాహార పథకం ప్రారంభించనున్నట్లు తెలిపారు. సర్పంచులు, ఎంపీటీసీలు ప్రజా సేవలో ఉండాలని, తమ లక్ష్యాలను పూర్తి చేసుకోవాలని సూచించారు.

ఈ సమావేశంలో పరకాల మార్కెట్ కమిటీ చైర్మన్ హైమావతి, వైస్ చైర్మన్ మారపల్లి నందం, ఎంపీడీవో ఆమంచ కష్ణమూర్తి, గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆరూరికి ఆయా గ్రామాల్లో చుక్కెదురు



- మా ఊళ్లకు రావద్దంటూ నిరసన సెగలు
- ఎన్నికల సమయంలో అభివృద్ధి పనులేంటని నిలదీత
- శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ఏమిటని ఆందోళన

నవతెలంగాణ-హసన్‌పర్తి

అధికారపార్టీకి చెందిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌కు శనివారం ఆయా గ్రామాల్లో చుక్కెదురైంది. ఆయా గ్రామాల ప్రజలతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే ఆరూరి పర్యటనను అడ్డుకునేందుకు ప్రయత్నం చేశారు. సూదన్‌పల్లి గ్రామంలో ఎమ్మెల్యే ఆరూరి రమేష్ కాన్వాయ్‌ను గ్రామస్తులు అడ్డుకున్నారు. సీతంపేట, పెంబర్తి గ్రామాల్లో ఎమ్మెల్యే అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్డుకుంటారన్న సమాచారంతో ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి ఆదేశాల మేరకు పోలీసులు అప్రమత్త మయ్యారు. సీతంపేట, పెంబర్తి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులను హౌజ్ అరెస్టు చేశారు. కాంగ్రెస్ నాయకులు ఇండ్ల నుంచి బయటకు రాకుండా పోలీసులు పహారాకాసారు. ఎమ్మెల్యేను అడ్డుకోకుండా పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. అయినప్పటికి ఆయా గ్రామాలలో ఎమ్మెల్యేను గ్రామస్తులు నిలదీసారు. ఎన్నికలు సమీపిస్తున్నాయనగానే అభివృద్ధి, సంక్షేమ పథకాలు గుర్తుకు వస్తాయా అని ఎమ్మెల్యేను నిలదీసారు.

ఎన్నికల సమయంలో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తూ ప్రజలను మోసం చేస్తే ఊరుకునేది లేదని ఆందోళన వ్యక్తం చేశారు. 9 ఏండ్ల పాలనలో గుర్తుకురాని అభివృద్ధి, సంక్షేమం ఎన్నికల సమయంలో గుర్తుకువచ్చిందా అంటూ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేను ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పర్యటన సందర్భంగా ఆయా గ్రామాలలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, పీఏసీఎస్ మాజీ చైర్మెన్ తోకల లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ నద్దునూరి చేరాలు, కాంగ్రెస్ నాయకులు గిన్నారపు రవి, జాడి రాజీవ్ గాంధీ, జంపాల యుగేందర్, ఓదెలు, రమేష్, కాంగ్రెస్ నాయకులు సౌరం చరణ్‌తేజ్, ఇల్లందుల మహెందర్, సౌరం సుదాకర్‌లను హౌస్‌అరెస్ట్ చేశారు. ప్రజాస్వామ్యంలో పని చేయని ప్రజాప్రతినిధులను, ప్రభుత్వాలను నిలదీసే అధికారం ప్రజలకు ఉందని పోలీసులు అణచివేత దోరణితో ప్రతిపక్షాలతో పాటు ప్రజల గొంతులను నొక్కేసే ప్రయత్నం సరికాదని, ప్రభుత్వ పనితీరును కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు పోరెడ్డి మహెందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగెళ్లపల్లి తిరుపతి ఖండించారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజల తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని వారు హెచ్చరించారు.

ఆభరణాల వ్యాపారంలో మలబార్ బ్రాండ్ అగ్రగామి

- మహారాష్ట్ర డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఆభరణాల వ్యాపారంలో మలబార్ బ్రాండ్ ప్రపంచంలోనే ఆగ్రగామని అని మహారాష్ట్ర డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ అన్నారు. ముంబై, అంధేరీ ఈస్ట్లోని మహారాష్ట్ర ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కాంప్లెక్స్ 'మలబార్ నేషనల్ హబ్' ఏర్పాటు చేయబడింది. ముంబైలో మలబార్ గోల్డెన్ డైమండ్స్ సెంట్రలైజ్డ్ బేస్ నేషనల్ హబ్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మలబార్ గోల్డ్ డైమండ్స్ వారి జాతీయ కార్యాచరణ స్థావరమైన 'మలబార్ నేషనల్ హబ్‌ను ముంబయిలో ప్రారంభించడం అనేది మహారాష్ట్రలో పెట్టుబడులు పెట్టడానికి, వ్యాపార అనుకూల పర్యావరణ వ్యవస్థకు బలమైన నిదర్శనం" అని మహారాష్ట్ర డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవిస్ వ్యాఖ్యానించారు. "ఆభరణాల వ్యాపారంలో సమూలమైన మార్పులు తీసుకురావడం, ఉపాధి అవకాశాలను కల్పించడం, సామాజిక అవసరాలను తీర్చడం వంటి మలబార్ బ్రాండ్ చక్కని సంప్రదాయాలతో, మలబార్ నేషనల్ హబ్ మన రాష్ట్ర అభివద్ధికి కీలకంగా మారుతుందన్నారు. మలబార్ గ్రూప్ చైర్మన్ ఎంపీ అహమ్మద్ మాట్లాడుతూ 2024 నాటికి ఇండియాలో 32 విదేశాల్లో 12 షోరూమ్‌లు నిర్వహించడం హర్షణీయమన్నారు. భారతదేశంలో మలబార్ బ్రాండ్ ప్రస్తుత భవిష్యత్తు వ్యాపార ప్రణాళికలకు కొత్త సదుపాయం వ్యూహాత్మక పునాది అవుతుందన్నారు. 2024 ఆర్థిక సంవత్సరం నాటికి భారతదేశంలో 32, విదేశాల్లో 12 షోరూములను 11 దేశాలలో 330కి పైగా షోరూములతో ప్రపంచ వ్యాప్తంగా 6వ అతి పెద్ద జ్యువెలరీ రిటైలర్‌గా పేరుగాంచనుందన్నారు. మలబార్ గోల్డ్ డైమండ్స్ 2025 ఆర్థిక సంవత్సరం నాటికి మహారాష్ట్రలో రూ.1,000 కోట్ల పెట్టుబడి పెట్టడం ద్వారా 4వేల ఉద్యోగాలను సృష్టిస్తుందన్నారు. ముంబై నగరంలోని అంధేరీ ఈస్ట్లో మలబార్ నేషనల్ హబ్ పేరుతో భారత వ్యాపార కార్యకలాపాలను కేంద్రీకరిస్తుందన్నారు. "30ఏళ్ల మా అద్భుతమైన ప్రస్థానపు వేడుకలు జరుపుకుంటున్న శుభసందర్భంలో మలబార్ నేషనల్ హబ్‌ను ప్రారంభించడం మాకు గర్వకారణంగా ఉందన్నారు. మలబారు చరిత్రలో ఇదొక గొప్ప మైలురాయిగా నిలుస్తుందన్నారు. ఇది మా అంతర్జాతీయ అభివృద్ధి ఆకాంక్షకు సరికొత్త ఇంధనం నింపుతుందన్నారు. దేశ వ్యాప్తంగా 190 కంటే ఎక్కువ రిటైల్ షోరూంలతో కూడిన మా నెట్‌వర్క్ మరింత విస్తృతం చేసుకోవడంపై దృష్టి సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంటు సభ్యుడు లోక్మత్ మీడియా గ్రూప్ చైర్మన్, విజయ్‌దర్గా, మలబార్ గ్రూప్ వైస్ చైర్మన్ కె.పి.అబ్దుల్ సలాం, మలబార్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు ఎకె.నిషాద్, అధికారిక ప్రముఖులు, మలబార్ గ్రూప్ మేనేజ్మెంట్ బందం సభ్యులు, పరిశ్రమ భాగస్వాములు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

రైతు దేశానికి వెన్నముక

నవతెలంగాణ-శాయంపేట

రైతు దేశానికి వెన్నెముక అని, అన్నం పెట్టే రైతన్నను ఎల్లవేళలా రైతుల మీద ఆధారపడినటువంటి వివిధ కంపెనీలు అభినందించాలని ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘంప్రాజెక్ట్ అసోసియేట్ మేనేజర్ అక్కల రమేష్ అన్నారు. మండలంలోని కాట్రపల్లి గ్రామంలో శనివారం ప్రజ్వల్ ఎఫ్‌పిసిఎల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ పత్తి దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దిడ్డిపాక రవిచందర్, ఎస్‌కె.గౌస్, తరాల తిరుపతి, పోతు సునీల్, పోరండ్ల భానుమ తి, బైక్ని ప్రశాంత్, కుక్కల కల్పన, మనోహర్, రైతులు ఒంటరి ప్రసాద్, మ హేందర్, రాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

హోం మంత్రి తక్షణమే క్షమాపణ చెప్పాలి

నవతెలంగాణ-పర్వతగిరి

పోలీస్ అధికారులకు హెూం మంత్రి తక్షణమే క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని దేవీలాల్ తండాలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ హోం మినిస్టర్ మహమ్మద్అలీ బే షరతుగా పోలీసు అధికారులకు ఆయనకు రక్షణగా ఉంటున్న గన్‌మేన్‌కు తక్షణమే క్షమాపణ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో గొడుగు రమేష్, వీరన్న, యాకూబ్ నాయక్, పోకల శంకర్ భాస్కర్ నాయక్ లచ్చు నాయక్, పంతులు నాయక్, దామెర సదయ్య , గడ్డం జనార్ధన్, నరుకుడు రవీందర్, భాస్కర్ నాయక్, ప్రశాంత్,వేంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చంద్రయ్యపల్లిలో హెల్త్ క్యాంప్

నవతెలంగాణ-గీసుగొండ

మండలంలోని చంద్రయ్యపల్లిలో దర్శన్ కంటి హాస్పటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్యశిబిరాన్ని 10శాతం గ్రామస్తులు వినియోగించుకున్నారని సర్పంచ్ ఆకుల స్రవంతి రుద్రప్రసాద్ తెలిపారు.

అరూరికి అండగా గౌడన్నలు

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అండగా మండలం లోని రోళ్లకల్ గ్రామానికి చెందిన గౌడ కులస్తులు రమేష్ విజయం కోసం కషి చేస్తాం అని ఏకగ్రీవంగా తీర్మానించుకున్నారు. ఈ క్రమంలో శనివారం గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పట్టా పురం ఏకాంతం ఆధ్వర్యంలో ఆయన స్వగృహానికి వెళ్లి ఎమ్మెల్యే రమేష్ చేతుల మీదుగా కండువాలు కప్పుకున్నారు.

బతుకమ్మ చీరలు పంపిణీ

నవతెలంగాణ-పర్వతగిరి

దసరా పండుగ కనుకగా ప్రభుత్వం అందిస్తున్న బతుకమ్మ చీరెలు మండల కేంద్రంలోని జీపీలో శనివారం సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్‌రావు మహిళలకు,ఆడపడుచులకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మాడుగుల రాజు, ఉప సర్పంచ్ రంగు జనార్ధన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రంగుకుమార్, పంచాయతీ కార్యదర్శి రఘు, వార్డుసభ్యులు నీరటి బుచ్చమ్మ, చిదురు రజిత, బోట్ల గౌరమ్మ, నాగుల బాబు, సిసి కాంతయ్య, వి వో ఏ లు ఉమ, కరుణ, సుబ్రమహణ్యం తదితరులు పాల్గొన్నారు.

నిజాయితీగా పని చేస్తా ఆశీర్వదించండి : కడియం



నవతెలంగాణ-ధర్మసాగర్

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి నా శాయశక్తుల నిజాయితీగా పని చేస్తాను, నిండు మనసుతో నన్ను ఆశీర్వదించండని స్టేషన్ ఘన్ పూర్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. శనివారం ధర్మసాగర్ మండలం లోని పెద్దపెండ్యాల, నారాయణగిరి,ముప్పారం, సోమదేవరపల్లి, దేవునూర్, రాపాకపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తత స్థాయి సమావేశానికి కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు.కడియం శ్రీహరికి గ్రామ గ్రామాన బీఆర్ఎస్ శ్రేణులు డప్పు చప్పుళ్లు, బోనాలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాకు రాజకీయ జన్మనిచ్చిన స్టేషన్ ఘన్ పూర్ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు. దళిత బంధు, గహలక్ష్మీ పథకాలకు ఎవరికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వద్దని, ఎవరైనా లంచం తీసుకున్నట్లు తెలిస్తే వారిని నడిరోడ్డుపై బట్టలిప్పించి నిలబెడుతానని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ నిమ్మ కవితారెడ్డి, జడ్పీటీసీ పిట్టల శ్రీలత సత్యనారాయణ, పీఏసీఎస్ చైర్మన్ గుండ్రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునిగెల రాజు, సర్పంచ్ లు ఆకారపు అన్నమ్మ శరత్ చంద్రప్రసాద్, పెసరురమేష్, గొనేల సమ్మక్క, తోట నాగరాజు, నారాయణగిరి ఎంపీటీసీ వల్లపురెడ్డి రమాదేవి,మడికంటి రాజయ్య, వక్కల కరుణాకర్, ఉపసర్పంచ్ వెంకట్రాజం, ఎన్ఆర్ఐ వల్లపురెడ్డి రాం రెడ్డి, రైతు కో ఆర్డినేటర్ రమేష్, గంటే బాలకుమార్, మాజీ ఉపసర్పంచ్ పుట్ట కుమార్, కడియం సోషల్ మీడియా, రామన్న యువసేన అధ్యక్షుడు గంటే కష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం: కాకుల మర్రి లక్ష్మణబాబు



నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రజల సంక్షేమమే బి.ఆర్.ఎస్ ప్రభుత్వ లక్ష్యమని టిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు అన్నారు. శనివారం మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సాయికుమార్ అధ్యక్షతన పార్టీ విస్తతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి టిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు తో పాటు జడ్పీ చైర్పర్సన్ బడే నాగజ్యోతి హాజరై మాట్లాడారు. కార్యకరకార్యకర్తల సమిష్టి కషితోనే బి.ఆర్.ఎస్. పార్టీ ఈ స్థాయిలో వద్ధి చెందిందన్నారు. కార్యకర్తల కుటుంబాలకు పార్టీ ఎల్లప్పుడూ అండంగా ఉంటుంది. దేశంలో మరే రాజకీయ పార్టీ చేయని విధంగా కార్యకర్తల కోసం పార్టీ తరపున సంక్షేమ కార్యక్రమాలని నిర్వహించడం ఒక్క బి ఆర్ఎస్ కు మాత్రమే సాధ్యం కార్యకర్తలందరినీ సీఎం కేసీఆర్ కడుపులో పెట్టుకొని చూసుకుంటున్నారన్నారు.

దాదాపు 60 లక్షల మంది ఉన్న కుటుంబం మన బి ఆర్ ఎస్ వారికి ఆపద సమయాల్లో తోడుగా ఉండాలనే మంచి ఆలోచనతో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా 60 లక్షల మంది కోసం భీమా సదుపాయాన్ని కల్పించిన ఘనత కేవలం బి .ఆర్. ఎస్ పార్టీ అని దాదాపు 45 కోట్ల రూపాయలను ఇప్పటివరకు భీమా కోసం వెచ్చించడం జరిగిందన్నారు. దేశ రాజకీయాలను బి ఆర్ఎస్ ప్రభావితం చేయడం తథ్యం . ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పథకాలు కార్యక్రమాలు పరోక్షంగా ప్రభావం చూపిస్తున్నాయి.తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన వినూత్న కార్యక్రమాలు , పథకాలను కేంద్ర ప్రభుత్వం మరియు వివిధ రాష్ట్రాలు స్ఫూర్తిగా తీసుకుని ఆయా రాష్ట్రాల్లో అమలు చేస్తున్న విషయం మీకు తెలిసిందేనన్నారు.బి ఆర్ఎస్ పార్టీ ముద్ర భారతదేశ రాజకీయ యవనికపై స్పష్టంగా కనిపిస్తుంది. కేవలం ప్రత్యేక తెలంగాణ సాధన అనే ఒకే లక్ష్యంతో ఉద్యమం చేసి , ఆ లక్ష్యాన్ని సాధించి, ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర సర్వతోముఖాభివద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ఘనత బి ఆర్ఎస్ పార్టీది అని వారన్నారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండల ఇన్చార్జి ఎస్ సామారావు, ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద నాయక్, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పల్లా బుచ్చయ్య, ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి, జడ్పిటిసి తుమ్మల హరిబాబు, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పిన్నింటి మధుసూదన్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు రమేష్ ప్రధాన కార్యదర్శి లకావత్ నరసింహ నాయక్ పథ్వీరాజ్ ఉట్ల గోవిందరావుపేట మీడియా అండ్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎంపీటీసీలు వెలిశాల స్వరూప, ఆలూరి శ్రీనివాసరావు, ఎండి బాబర్ మండల కో ఆప్షన్ సభ్యుడు, రైతు మండల అధ్యక్షులు సూరనేని రవీందర్రావు, మచ్చాపూర్ సర్పంచ్ రేగూరి రవీందర్,పిఎసిఎస్ సూది రెడ్డి లక్ష్మణ్ రెడ్డి, సర్పంచులు ఈసం సమ్మయ్య, ఇక అంజి బాబు, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గోవిందరావుపేట మోహన్ రాథోడ్, సింగం శ్రీలత, మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ చందూలాల్,వట్టం నాగరాజు, బత్తుల రాణి,మండల ఉపాధ్యక్షులు చుక్కగట్టయ్య, గ్రామ రైతు కోఆర్డినేటర్లు కొలసాని శ్రీనివాసరావు,పి శ్రీ రామ్ రెడ్డి,బొల్లం ప్రసాద్, మండల బీసీ సెల్ అధ్యక్షులు నాగాచారి, గోవిందరావుపేట మహిళ అధ్యక్షురాలు బత్తుల రాణి, తదితరులు పాల్గొన్నారు.

అడిగిన వెంటనే డివిజన్ ఇవ్వడం చాలా సంతోషం

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా పైన ముఖ్యమంత్రి కేసీఆర్ వరాల జల్లులు కురిపిస్తున్నారని ఎటురునాగారం డివిజన్ ప్రకటించడం ములుగు జిల్లా పైన కేసిఆర్ కు ఉన్న ప్రేమకు తార్కానమని,ప్రజా బీష్టం మేరకు జిల్లా ఇచ్చిన మల్లం పల్లి మండలం యిచ్చిన,జిల్లా కు మెడికల్ కళాశాల యిచ్చిన శనివారం ఏటూరు నాగారం డివిజన్ ఏర్పాటు చేసినా అది ముఖ్య మంత్రి కెసిఆర్ కే చెల్లిందని, ములుగు జిల్లా పర్యటనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆర్థిక శాఖ మాత్యులు తన్నీరు హరీష్ రావు ని నిండు సభలో ప్రజా బీష్టం మేరకు ఎటూరునాగారం డివిజన్ కావాలని తాను కోరగా కేవలం 10 రోజులలో మంజూరు చేయడం చాలా సంతోషంగా వుందని జడ్పీ చైర్ పర్సన్ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగ జ్యోతి అన్నారు.

ఏపీఆర్ఓ, పబ్లిసిటీ అసిస్టెంట్,

ఆఫీస్ సబార్డినేట్ పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ- ములుగు

డిపిఆర్ఓ కార్యాలయంలో ఏపీఆర్ఓ,పబ్లిసిటీ అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినేట్ పోస్టులకు ఈనెల తొమ్మిది సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు స్వీకరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పౌరసంబంధాల అధికారి, ములుగు కార్యాలయంలో ఏపిఆర్ఓ పోస్టునకు బ్యాచిలర్స్ డిగ్రీ ఇన్ ఎనీ సబ్జెక్ట్ లేదా డిప్లొమా ఇన్ జర్నలిజం, పబ్లిసిటీ అసిస్టెంట్ (ఫోటోగ్రాఫర్) పదవతరగతి ఉత్తీర్ణత, ఫోటోగ్రఫీలో 5 సంవత్సరాల అనుభవం, పబ్లిసిటీ అసిస్టెంట్ (వీడియో కెమెరామెన్) పోస్టునకు ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణ బోర్డు ద్వారా సినిమాటోగ్రఫీ లో డిప్లొమా లేదా తత్సమాన ఆమోదిత అర్హతలు, ఆఫీస్ సభార్డినేట్ 7 వ తరగతి ఉత్తీర్ణత, పోస్టులలో 31 మార్చి, 2024 వరకు పనిచేయడానికి ఔట్ సోర్సింగ్ పద్ధతిన నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఎంపిక కాబడిన ఏపిఆర్ఓకు నెలకు రూ. 36 వేల 750 రూపాయలు, పబ్లిసిటీ అసిస్టంట్ , ఫోటోగ్రాఫర్, వీడియో కెమెరామెన్ కి 27 వేల 130 రూపాయలు, ఆఫీస్ సభార్డినేట్ 15 వేల 600 వేతనము చెల్లించబడుతుందని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు నేరుగా జిల్లా పౌర సంబంధాల అధికారి, ములుగు కార్యాలయంలో గాని, జిల్లా వెబ్ సైట్ https://mulugu.telangana.gov.inద్వారా ఆన్లైన్ లో ఈ నెల 9 సాయంత్రం 5 గంటల లోగా దరఖాస్తు చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

రెవిన్యూ డివిజన్ గా ఏటూర్ నాగారం

ఆరు మండలాలు జనాభా 2,46000

హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ

ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలాన్ని రెవెన్యూ డివిజన్ గా ప్రకటిస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులను జారీ చేసింది. కొన్ని సంవత్సరాలుగా ప్రజలు ఏటూరునాగారాన్ని రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. కాగా ప్రభుత్వం ఎట్టకేలకు రెవెన్యూ డివిజన్ గా ప్రకటించింది. ఏటూరునాగారం, మంగపేట ,కన్నయ్ గూడెం, తాడ్వాయి, వాజేడు, వెంకటాపురం మండలాలను కలుపుకొని ఏటూరునాగారం రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటయింది. ఇటీవల నూతనంగా ఏటూరునాగారం నివాసి అయిన కాకుల మర్రి లక్ష్మీ నరసింహారావు ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా ఎంపికైన విషయం తెలిసిందే, అయితే లక్ష్మణ్ బాబు మంత్రులు హరీష్ రావు, సత్యవతి రాథోడ్, ఎంపీ కవితల దష్టికి తీసుకెళ్లి ఏటూరు నాగారం అభివద్ధిపై వివరించారు. ఈ మేరకు మంత్రులు సీఎం దష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన ముఖ్యమంత్రి కెసిఆర్ ఆరు మండలాల ను కలుపుకొని 2,46,000 జనాభాతో ఏటూరునాగారాన్ని రెవెన్యూ డివిజన్ గా ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు టిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఆయా మండలాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ములుగు జిల్లాలో మరో రెవెన్యూ డివిజన్ గా ఏటూర్ నాగారం ఏర్పాటు

ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లాలో ప్రస్తుతం ఒకే ఒక రెవెన్యూ డివిజన్ ఉండగా రాష్ట్ర ప్రభుత్వం ఏటూరు నగరం మండల కేంద్రంగా మరో రెవెన్యూ డివిజన్ ను ఏర్పాటు చేసేందుకు శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఏటూరు నాగారం కేంద్రంగా వాజేడు, వెంకటాపురం నూగూరు, కన్నాయిగూడెం, మంగపేట, ఏటూరునాగారం మండలాలు ఉండనున్నాయి. ములుగు రెవెన్యూ డివిజన్ పరిధిలో ములుగు, వెంకటాపూర్, గోవిందరావుపేట, సమ్మక్క సారక్క మండలం తాడ్వాయి తో పాటు నూతనంగా ఏర్పాటయ్యే మల్లంపల్లి మండలం ఉండనున్నది.

నేడు విద్యుత్ సరఫరాకు ంతరాయం

నవతెలంగాణ- ములుగు

మండలంలోని ములుగు ,పతిపల్లి, కాశిందేవి పేట సబ్ స్టేషన్ ల పరిధిలోని గ్రామాల్లో ఆదివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ సాయికష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ 33కేవీ విద్యుత్ లైన్, సబ్ స్టేషన్ లో మరమ్మతు పనులు జరుగనున్న నేపథ్యంలో ఈ అంతరాయం ఏర్పడుతుందని, ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1-00 గంటల వరకు సరఫరా నిలిపివే యబడుతుందని తెలిపారు. ఆ సబ్ స్టేషన్ ల పరిధిలోని గ్రామాల విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

అక్రమ మద్యం నిల్వలో ఇద్దరిపై కేసు

నవతెలంగాణ-మంగపేట

నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా మద్యం నిల్వచేసిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గోదరి రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రానికి చెందిన మధురావు, పాపారావులు నిబంధనలను తుంగలో తొక్కి మండలంలోని కొత్తపేట గ్రామంలోని ఓ ఇంట్లో భారీగా మద్యం నిల్వలను ఉంచి విక్రయిస్తున్నారు. ఈ విషయం తెలిసిన అధికారులు మద్యం నిల్వలపై దాడులు చేసి సీజ్ చేసినట్లు తెలిపారు. సీజ్ చేసిన మొత్తం 413 లీటర్ల మద్యం బాటిళ్లను ఏటూరు నాగారం ఎక్సైజ్ స్టేషన్ కు తరలించినట్లు వెల్లడించారు.

సేవారత్న నేషనల్ అవార్డుకి ఎంపికైన కొయ్యడ కుమారస్వామి



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ప్రతి ఏటా బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో సామాజిక సేవ సంఘసంస్కర్తలకు అందిస్తున్న అవార్డులలో భాగంగా భారత జాగతి వికలాంగుల సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు కొయ్యడ కుమారస్వామి గౌడ్ నేషనల్ సేవారత్న అవార్డుకు ఎంపికయ్యారు. ఈ మేరకు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకష్ణ శనివారం హైదరాబాదులో ఆహ్వాన పత్రికను అందజేశారు. కొయ్యడ కుమార స్వామి తాను సంఘ సేవ ద్వారా జిల్లాలోనీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, దివ్యంగులకు చేస్తున్న సేవలను గుర్తించి సేవా రత్న నేషనల్ అవార్డుకు ఎంపిక చేయడం జరిగిందని బి.ఎస్.ఏ. జాతి అధ్యక్షులు రాధాకష్ణ తెలిపారు. సేవా రత్న నేషనల్ అవార్డుకి ఎంపికైన కొయ్యడ కుమారస్వామి ఈనెల 15వ తేదీన ఢిల్లీలో నిర్వహించే ఆల్ ఇండియా బహుజన రైటర్స్ నేషనల్ కాన్ఫరెన్స్ అవార్డున అందుకానున్నారు.

ఏఐటీయూసీ పోరాట ఫలితమే

మధ్యాహ్నా భోజన కార్మికులకు పెంచిన వేతనం

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



ప్రభుత్వ పాఠశాలల్లో వంట కార్మికుల బిల్లులు, వేతనాలు పెంచడం మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ పోరాట ఫలితమే నని సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అన్నారు. శనివారం మధ్యాహ్నా భోజన వంట కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరవేదిక సమ్మె కొనసాగుతుంది. ఈ సమ్మె సుమారు 17 రోజుల పాటు నిరవధికంగా కొనసాగింది. రాష్ట్ర మధ్యాహ్నా భోజన పథకం డిప్యూటీ డైరెక్టర్ ఎన్ ఎస్ ఎస్ ప్రసాద్, జిల్లా అధికారులు మధ్యాహ్నా భోజన కార్మికుల బిల్లులు చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో సమ్మె విరమించారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి కొరిమి రాజ్ కుమార్ మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన కార్మికులు వారి న్యాయమైన డిమాండ్ల కోసం సుమారు 17 రోజులపాటు సమ్మె చేయడంతో ప్రభుత్వం దిగివచ్చి వారి డిమాండ్లను పరిష్కరించడం జరిగిందని ఇంకా రాబోవు రోజుల్లో మిగిలిన సమస్యలను పరిష్కరించే అంతవరకు సిపిఐ ఏఐటీయూసీ మధ్యాహ్న భోజన వంట కార్మికులకు అండగా ఉంటుందని తెలిపారు.

ప్రభుత్వ హామీతో సమ్మె విరమణ :

మధ్యాహ్నా భోజన పథకం రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్ ఎన్ ఎస్ ఎస్ ప్రసాద్, డీఈవో రామ్ కుమార్ మధ్యాహ్నా భోజన కార్మికులకు పెంచిన 3000 గౌరవ వేతనం తో పాటు పెండింగ్ బిల్లులు వంట కార్మికుల ఖాతాల్లో వేస్తామని, అట్లాగే గ్యాస్ సప్లై లాంటి అనేక సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో సమ్మెను విరమిస్తున్నట్లు మధ్యాహ్నా భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొరిమి సుగుణ తెలిపారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి కలెక్టరేట్ కార్యాలయం ముందు కొనసాగుతున్న మధ్యాహ్నా భోజన కార్మికుల సమ్మె విషయంపై జిల్లాకు చేరుకొని డిప్యూటీ డైరెక్టర్ ఎన్ ఎస్ ఎస్ ప్రసాద్ హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. సోమవారం నుండి యధావిధిగా స్కూల్లలో పిల్లలకు భోజనం వంట కార్మికులు వండి పెడతారని, మిగిలిన డిమాండ్లను దశలవారీగా సాధించుకుంటామని కొరిమి సుగుణ తెలిపారు.ఈ కార్యక్రమంలో మధ్యాహ్నా భోజన వర్కర్స్ యూనియన్ జిల్లా అధికార ప్రతినిధి మెరుగు రమేష్, వంట కార్మికులు వరలక్ష్మి, స్వర్ణలత, మల్లమ్మ రాజేశ్వరి, భవాని, భాగ్య రజిని, రజిత, సరస్వతి, సుగుణమ్మ పుష్ప, పద్మ, సరోజన తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్ లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి: సీఆర్పీఎఫ్ డీఎస్పీ

నవతెలంగాణ-వెంకటాపురం

స్వచ్ఛ భారత్ లో ప్రజలు భాగస్వాములు కావాలని సిఆర్పిఎఫ్ ఎఫ్39 బెటాలియన్ డిఎస్పి ప్రశస్త పిలుపునిచ్చారు. వెంకటాపురం మండల కేంద్రంలో సీఆర్పీఎఫ్ ఎఫ్ 39 బెటాలియన్ ఆధ్వర్యంలో మహాత్మగాంధి జయంతి వేడుకలు పురష్కరించుకోని స్వచ్ఛత దినాల లో భాగంగా శనివారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. గ్రామస్తులకు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, స్వచ్ఛ భారత్ పై అవగాహన కల్పించారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో వైద్యులు సిబ్బంది సీఆర్పీఎఫ్ సిబ్బంది అందరూ కలిసి ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలతో పాటు చెత్త చెదారాన్ని తోలగించి స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ప్రశస్థ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరి అని అన్నారు స్వచ్ఛభారత్ పక్వాడ లో భాగంగా మండల కేంద్రంలోని శివాలయం తో పాటు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో సి ఆర్ పి ఎఫ్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ సీఆర్పీఎఫ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

రేషన్ కార్డులు వెంటనే మంజూరు చేయాలి

- సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మోహన్

నవతెలంగాణ-నరసింహులపేట

నూతన ఆహార భద్రత కార్డులను వెంటనే మంజూరు చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గునుగంటి మోహన్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 ఏళ్లు గడుస్తున్నా ఇప్పటికి నూతన రేషన్ కార్డులు ఇవ్వలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను దూరం చేస్తుందని మండిపడ్డారు. గృహలక్ష్మీ పథకానికి అర్హతగా రేషన్ కార్డు పెట్టడం వల్ల చాలా మంది అర్హులు, అర్హత కోల్పోయారన్నారు. అలాగే కొత్తగా పెళ్లిళ్లు అయిన వారు వారి కుటుంబం రేషన్ కార్డు నుంచి వారి పేర్లను తొలగించుకొని కొత్త కార్డు అప్లికేషన్ కొరకు దరఖాస్తు చేసుకోలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. మహిళ సంఘం గ్రూప్‌లో ఉండాలన్న, డబుల్ బెడ్ రూమ్‌కు, ఆరోగ్య శ్రీ పథకాలకు రేషన్ కార్డు తప్పనిసరి చేయడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎన్నికల కోడ్ వస్తున్న క్రమంలో వెంటనే నూతన రేషన్ కార్డు దరఖాస్తులను వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి : ఎస్ఐ

నవతెలంగాణ-తొర్రూరు



ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని స్థానిక ఎస్సై కే.జగదీష్ పిలుపు నిచ్చారు. శనివారం తొర్రుర్ పట్టణ కేంద్రంలోని సమత డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రక్తదానం మరొకరికి ప్రాణ దానంతో సమానమని అభినందించారు. సామాజిక సేవ చేయడం, ప్రతి విద్యార్థి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ క్యాంపులో 60 యూనిట్ల రక్తాన్ని సేకరించి రెడ్ క్రాస్ సొసైటీకి అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు డాక్టర్ రాజేందర్ రెడ్డి, చైర్మెన్ డాక్టర్ యాదగిరి రెడ్డి, రామిరెడ్డి, నర్సింహారెడ్డి, కళాశాల కరెస్పాండెంట్ కోట రఘునాథరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ వెంకన్న, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ రామకృష్ణ, కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై మంత్రి సత్యవతికి వినతి

నవతెలంగాణ-గార్ల



మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రభుత్వం రెండు వేల రూపాయల గౌరవ వేతనాన్ని ఇస్తామని సీఎం కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ప్రకటించి ఇంత వరకు అమలు చేయడం లేదని వెంటనే పెంచిన వేతనాన్ని తక్షణమే అమలు చేసేలా కృషి చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ మంత్రి సత్యవతి రాథోడ్‌ను కోరారు. మండల కేంద్రానికి అభివృద్ధి పనులు శంకుస్థాపనకు వచ్చిన మంత్రి సత్యవతి రాథోడ్‌కు మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని శనివారం అందజేశారు. ఈ సందర్భంగా కార్మికులు మంత్రి సత్యవతి రాథోడ్‌తో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రస్తుతం ఇస్తున్న 1000 రూపాయలు సరిపోవడం లేదని కోడిగుడ్డు ధర, ఇతర నిత్యవసర వస్తువులు, గ్యాస్ ధరలు పెరిగిపోవడం వలన మధ్యాహ్న భోజన నిర్వహణ భారంగా మారిందని ఆవేదన ఆవేదన వెలిబుచ్చారు. ప్రభుత్వం గ్యాస్‌కు సబ్సిడీ ఇచ్చి, కోడిగుడ్డుకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మంత్రి సత్యవతి రాథోడ్‌కు అందించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ కార్మికులు ఇచ్చిన పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.వినతి పత్రం అందజేసిన వారిలో నాయకులు పద్మ, విజయలక్ష్మి, భూతమ్మ, ముత్తమ్మ,రమా, రేణుక, సరిత, భారతమ్మ, ఉమా తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాల్లో సౌకర్యాలు మెరుగుపర్చాలి

- ఎస్ఎఫ్ఐ నేత వీరబాబు

నవతెలంగాణ-మరిపెడ



మరిపెడ మండల కేంద్రంలో ఉన్న సీతారాంపురం, రాంపురం, మరిపెడ, గుండెపూడి, ఎల్లంపేట, తదితర ప్రభుత్వ హై స్కూల్, అండ్ ప్రైమరీ స్కూల్‌లు ఆసౌకర్యాల మధ్య పాఠశాల కొనసాగుతున్నాయని వాటిని పూర్తిస్థాయిలో మెరుగుపరిచి సౌకర్యాలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పెద్ద బోయిన వీరబాబు అన్నారు. శనివారం హైస్కూల్ హెడ్మాస్టర్ రామచంద్రు, ఉపాధ్యాయుడు రామ్మోహన్, ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ రమణ టీచర్‌లు, జిల్లా తనిఖీ బృందం పరిశీలించింది. పాఠశాలలో ఉన్న సమస్యలను జిల్లా ఆఫీసర్ సీఎంఓ సెక్టోరియల్ చంద్రశేఖర్ ఆజాద్ తెలుసుకున్నారు. పరిశీలన చేసి స్కూల్‌కు కావలసిన అవసరాలను రాష్ట్ర ప్రభుత్వానికి రిపోర్ట్ పంపిస్తానని చంద్రశేఖర్ ఆజాద్ అన్నారు. బృందంతో ఉన్న ఎస్ఎఫ్ఐ నాయకులు వీరబాబు మాట్లాడుతూ శిథిలావస్థలో ఉన్న వాటికి బిల్డింగ్ శాంక్షన్ చేయాలని ఎస్ఎఫ్ఐ వీరబాబు అధికారుల ముందు సమస్యలను మొరపెట్టుకున్నారు. ఈ సమస్యలన్నీ ప్రభుత్వానికి నివేదిస్తామని త్వరలో పరిష్కారం అవుతాయని అధికారులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

అసలైన లబ్ధిదారులకు దక్కని గృహలక్ష్మి పథకం

నవతెలంగాణ-నర్సింహులపేట



మండలంలోనిరామన్నగూడెం గ్రామంలో జోగి అగండమ్మ కొడుకు, కోడలు చనిపోయి ఆరు సంవత్సరాలు అవుతుంది. అనాథలైన కొడుకు పిల్లలను అన్ని తానై చూసుకుంటుంది. కానీ కొన్ని రోజుల క్రితం ఆమెకు పక్షవాతం రావడంతో ఆమె మంచాల పడింది. ఇల్లు లేని పరిస్థితి ఏం చేయాలో అర్థం కాక జోగి సందీప్ గృహ లక్ష్మీ పథకంలో ఇల్లు పెట్టుకుందామని స్థానిక సర్పంచ్ బోడపట్ల నరసయ్యను వేడుకున్నాడు. అయినా కూడా కనికరించలేదు. ఈ మధ్యకాలంలో అడుగుతే ఫస్ట్ లిస్టులో నీ పేరు రాలేదు రెండో విడతలో వస్తుందని అనడంతో జోగి సందీప్ శోకసంద్రంలో మునిగిపోయాడు. రామన్నగూడెం గ్రామంలో 18 మందికి గృహలక్ష్మి పథకంలో ఇల్లు మంజూరయ్యాయి. అందులో కొంతమందికి ఇండ్లు ఉన్నప్పటికీ మళ్లీ మంజూరయ్యాయి. ఎన్నో ఆశలు పెట్టుకున్న సందీప్ ఆశలు నెరవేరలేదు. తల్లిదండ్రులు లేకపోయినా సరే ఆటో నడుపుకుంటూ నానమ్మను, తమ్ముని చూసుకుంటున్నాడు. ఇల్లు కట్టుకుందాం అంటే చేతిలో చిల్లి గవ్వ లేదు. మా యందు దయవుంచి మాకు గృహలక్ష్మి పథకంలో ఇల్లు మంజూరు అయ్యేవిధంగా చూడాలని కలెక్టర్‌ను కోరుతున్నాను. రామన్నగూడెంలో తల్లిదండ్రులు లేని అనాథలకు ఇల్లు ఇవ్వకపోవడం పై గ్రామప్రజలు,ప్రతిపక్ష పార్టీలు సర్పంచ్‌తీరుపై విమర్శలు వెలువెత్తుతున్నాయి.

తట్టుపల్లిలో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలి

- జిల్లా వైద్యాధికారికి వినతి పత్రం అందజేత
- ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి నక్క సైదులు

నవతెలంగాణ-కురవి

మండలంలోని తట్టుపల్లి గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి సీజనల్ వ్యాధులనుండి ప్రజలను రక్షించాలని ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నక్క సైదులు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా వైద్యాధికారి వినతి పత్రం అందజేశారు. అనంతరం తట్టుపల్లి గ్రామంలోఏర్పాటు చేసిన సమావేశంలో సైదులు మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల రిత్యా గ్రామంలో డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా వంటి రోగాల బారిన పడి ఎన్నో కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని స్థానిక హాస్పిటల్లో సరైన మౌలిక సదుపాయాలు లేక ప్రైవేటు దవాఖానాలను ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోతున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వ దవాఖానాల్లో రోగ నిర్ధారణ పరీక్షలకు సకాలంలో నివేదికలు రాక ప్రజలు తీవ్ర అస్వస్థలకు గురై ప్రాణాలు కాపాడుకునేందుకు నగరాలకు పరుగులెత్తాల్సిన పరిస్థితి నెలకొందని ఇప్పటికైనా వైద్యాధికారులు గ్రామ పాలకులు స్పందించి గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి రక్త నమూనాలు సేకరించి తగిన చికిత్సలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు మండల కన్వీనర్ పోతుగంటి మల్లయ్య, యాతం బిక్షం, సైదులు, నక్క ఉప్పలయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-గార్ల



మండలంలోని గుంపెళ్ళ గూడెం గ్రామం బుడగ జంగాల కాలనీకి చెందిన యం.జ్యోతి ఇటీవల అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి సహకారంతో మంజూరైన పది వేల రూపాయల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బాధిత కుటుంబానికి శనివారం సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, సీఐటీయూ ఖమ్మం జిల్లా నాయకులు చింత కొండల్ రావులు అందజేశారు. సీఎం కేసీఆర్, ఎమ్మెల్సీ నర్సిరెడ్డిలకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. చెక్కు పంపిణి చేసిన వారిలో సీపీఎం నాయకులు నాగేంద్ర పవన్ కుమార్, అశోక్, నవీన్, రాజేష్ తదితరులు ఉన్నారు.

దళిత బంధులో అక్రమాలు

- చిన్ననాగారంలో రోడ్డు ఎక్కిన దళితులు
- బీఆర్ఎస్ నేతలకే ఇస్తున్నారని ఆగ్రహం
- చిన్ననాగారంలో దళితుల ఆందోళన

నవతెలంగాణ-ఇనుగుర్తి

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దళిత బంధు పథకాన్ని అర్హులైన నిరుపేదలకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ చిన్ననాగారం గ్రామంలోని దళితుల కుటుంబాలు కలిసి రహదారి పైన శనివారం సుమారు రెండు గంటలపాటు రాస్తారోకో చేపట్టారు. చిన్న నాగారం గ్రామంలో రెండవ విడత దళిత బంధు పథకం కోసం అనేక మంది దరఖాస్తు చేసుకున్న గ్రామంలోని అధికార పార్టీ నాయకులకు మాత్రమే ఈ పథకాన్ని వర్తింప చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ అధికార పార్టీ లబ్ధిదారులు ఉన్నత స్థాయిలో ఉండి ఆర్థికంగా నిలదుక్కుకొని ఉన్నారని ఆరోపించారు. సీఎం కేసీఆర్ దళితల ఆర్థిక అభివృద్ధి కోసమే దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టినట్లు చెబుతున్నప్పటికీ స్థానిక పాలకులు, అధికారులు అర్హులైన నిరుపేద దళితులను ఎందుకు ఎంపిక చేయడం లేదని ప్రశ్నించారు. దళిత బంధు పథకం ఎంపికలో అవతవకాలు జరిగాయని గ్రామ సభలు నిర్వహించి అర్హులైన దళితులను పథకానికి ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. ఆందోళన సమాచారం తెలుసుకున్న తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కసరబోయిన విజయ్ యాదవ్ సంఘటన స్థలానికి చేరుకొని దళిత బంధులో ఉన్న అవకతవకలను సరిచేసి గ్రామానికి ఇంకా 10 యూనిట్లను కేటాయించమని ఎమ్మెల్యే శంకర్ నాయక్ ప్రత్యేక అనుమతితో తీసుకువచ్చి ప్రతి నిరుపేద వారికి ఇస్తామని గ్రామ ప్రజలతో దళితులతో మాట్లాడి సమస్యను పరిష్కారిస్తామని తెలుపడంతో వారు ఆందోళన విరమించారు.



జిల్లాకు చేరిన దళిత బంధు లొల్లి...

మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలంలో దళిత బంధు రెండో విడతలో భాగంగా యూనిట్ల ఎంపికలో అధికార పార్టీకి చెందిన వారికే కేటాయిస్తున్నట్లు ఆరోపిస్తూ దళిత కుటుంబాలు రోడ్డెక్కి ఆందోళన చేసిన విషయం తెలిసిందే. తమకు జరుగుతున్న అన్యాయంపై శనివారం ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన దళితులు జిల్లా కేంద్రానికి చేరుకొని కలెక్టరేట్ జిల్లా అడిషనల్ కలెక్టర్ డేవిడ్ ని కలిసి స్థానికంగా జరుగుతున్న దళిత బంధు ఎంపిక విషయాన్ని వివరించి వినతిపత్రం సమర్పించారు.

అనంతరం మాట్లాడుతూ పార్టీలు చూడకుండా అర్హులైన దళితులకు దళిత బంధు వర్తించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరేట్ కి గ్రామస్తులు విజ్ఞప్తి చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎర్రం ఉప్పలయ్య, నాగేల్లి సుధీర్, పగిడిపల్లి ప్రభుదాస్, యాకయ్య, పప్పుల చెంచు, ఉబ్బని సాంబయ్య, పప్పుల కుమారస్వామి, అంజి ఎర్రం సాగర్, చిదురు అనిల్ దళితులు తదితరులు పాల్గొన్నారు.

డైరెక్టర్ కార్యాలయం ముట్టడి జయప్రదం చేయాలి

- జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్

నవతెలంగాణ-తొర్రూరు

రెండో విడత గొర్రెల పంపిణీకి సరిపడా నిధులు కేటాయించి, నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 9న రాష్ట్ర పశుసంవర్ధక శాఖ కార్యాలయాన్ని ముట్టడికి వేలాది మంది గొల్ల కురుమలు తరలి రావాలని గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్‌లు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బొల్లం అశోక్ మాట్లాడుతూ జూన్ 9వ తేదీన రెండో విడుత గొర్రెల పంపిణీ ప్రారంభించినట్లు హడావిడి చేసి అందరికీ గొర్రెలిస్తామని నమ్మించి మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా 12,100 మందికి ఇవ్వాల్సి ఉండగా 5000 మంది డీడీలు తీయగా ఐదు నెలల్లో కేవలం 900 మందికి మాత్రమే పంపిణీ చేశారని అన్నారు. జిల్లాలో గొల్ల, కురమలు 43750 రూపాయల చొప్పున డీడీలు తీసి ప్రభుత్వ ఖాతాలో జమ చేసి ఎదురుచూస్తున్నారని తెలిపారు.ఎన్నికల నోటిఫికేషన్ వస్తే నిధులు విడుదల చేసే అవకాశం లేనందున మిగిలిన 11వేల మంది తమ పరిస్థితి ఏంటని ఆందోళన చెందుతున్నారన్నారు. పక్క రాష్ట్రాలకు తీసుకుపోయి అక్కడ గొర్రెలు లేకుండానే తిప్పి తిప్పి ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ముందు డి.డి.లు కట్టిన వాళ్లను కాకుండా ఎమ్మెల్యేలు సూచించిన లబ్దదారులను పంపిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే సంఘం ఆధ్వర్యంలో దశలవారిగా అనేకసార్లు ఆందోళనలు చేపట్టినా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడం వల్ల తప్పని స్థితిలో హైదరాబాదులో అక్టోబర్ 9న రాష్ట్ర పశుసంవర్ధక శాఖ కార్యాలయాన్ని ముట్టడి చేయాలని నిర్ణయించామని బొల్లం అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమానికి గొల్లకురుమలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొమ్మనబోయిన యాకయ్య, చేను రామకృష్ణ, జమ్ముల శ్రీను, రవి, వెంకన్న, రాము, ఐలయ్య, చేరాలు తదితరులు పాల్గొన్నారు.



బయ్యారం : రెండో విడత గొర్రెల పంపిణీకి సరిపడా నిధులు కేటాయించి, నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 9నరాష్ట్ర పశుసంవర్ధక శాఖ కార్యాలయాన్ని ముట్టడికి వేలాది మంది గొల్ల కురుమలు తరలి రావాలని గొర్రెలు మేకల పెంపకందారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దూదిమెట్ల మోహన్ రావు యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికే సంఘం ఆధ్వర్యంలో దశల వారిగా అనేకసార్లు ఆందోళనలు చేపట్టినా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడం వల్ల తప్పని స్థితిలో హైదరాబాదు పశుసంవర్ధక శాఖ కార్యాలయాన్ని ముట్టడి చేయాలని నిర్ణయించించామని తెలిపారు. ఈ కార్యక్రమానికి గొల్ల కురుమలు యాదవ సోదరులు జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

- పలు గ్రామాల్లో బుల్లెట్ బండిపై సుడిగాలి పర్యటన

నవతెలంగాణ-గూడూరు





మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ మండలంలో పలు గ్రామాలలో శనివారం విస్తృత పర్యటన చేస్తూ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఉదయం నుండి సాయంకాలం వరకు మండలంలో పర్యటన కొనసాగింది. మండలంలో బుల్లెట్ బండి నడుపుతూ కార్యకర్తలను పలకరిస్తూ కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నింపుతూ పర్యటన కొనసాగింది.పాటిమీద తండా గ్రామపంచాయతీ భవనానికి 20 లక్షల, నాయకపల్లి గ్రామంలో సిసి రోడ్ ఐదు లక్షలు, గౌడ కమ్యూనిటీ హాల్‌కు లక్ష, దామరవంచ గ్రామం నుండి లక్ష్మీ తండ వరకు బిటి రోడ్డు 69 లక్షలు, మర్రిమిట్ట గ్రామం నుండి బంధాల గడ్డ తండకు బిటి రోడ్డు కోటి 20లక్షలు, వెంగంపేట గ్రామంలో 80 లక్షలతో బీటీ రోడ్డు చక్ర తండా వరకు, భూపతి పేట గ్రామంలో 72 లక్షలతో కారంపూడి తండా వరకు బీటీ రోడ్, సీతానాగారం గ్రామంలో నలభై లక్షలతో బీటీ రోడ్డు ఆకుల బండ తండ వరకు, గాజుల గ్రామంలో మూడు రోడ్లకు రెండు కోట్ల 70 లక్షలు, గుండెంగ గ్రామంలో రెండు రోడ్లకు కోటి 20 లక్షలు, టిఆర్ఎస్ తండా గ్రామపంచాయతీలో నాలుగు రోడ్లకు రెండు కోట్ల 76 లక్షలు, రాములు తండా గ్రామపంచాయతీలో ఒక్క రోడ్డుకు 24 లక్షలు, అడ్మిట్ తండా గ్రామపంచాయతీలో ఒక రోడ్డుకు 24 లక్షలు, చిర్రకుంట తండా గ్రామపంచాయతీలో ఒక్క రోడ్డుకు 72 లక్షలు ఐటీడీ నిధులతో రోడ్ల పనులను శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయా గ్రామాలలో బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పి కోఆప్షన్ నెంబర్ ఎండి కాసిం, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వేం వెంకటకృష్ణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్, వైస్ ఎంపీపీ ఆరే వీరన్న, సర్పంచుల ఫోరంమండల అధ్యక్షులు ముక్క లక్ష్మణరావు, గుండెంగా ఎంపీటీసీ బోడ కిషన్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరవధిక సమ్మెలపై ప్రభుత్వం స్పందించాలి

- సీఐటీయూ మండల కన్వీనర్ పోతుగంటి మల్లయ్య

నవతెలంగాణ-కురవి

న్యాయపరమైన సమస్యలు పరిష్కారం కోసం గత కొన్ని రోజులుగా చేపడుతున్న అంగన్వాడి, మధ్యాహ్న భోజన కార్మికుల నిరవధికల సమ్మెలపై ప్రభుత్వం స్పందించాలని సిఐటియు మండల కన్వీనర్ పోతుగంటి మల్లయ్య అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం సమీపంలో మధ్యాహ్న భోజన కార్మికుల నిరవధిక సమ్మె శనివారంకు 10 రోజుకు చేరుకుంది. నిరవధిక సమ్మెకు మద్దతు గా పోతుగంటి మల్లయ్య పాల్గొని సంఘీభావం తెలిపి మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన కార్మికులు పది రోజులుగా వారి డిమాండ్లకై శాంతియుతంగా నిరవధికా సమ్మెలు చేస్తున్నప్పటికీ పాలకులు, అధికారులు స్పందించ కపోవడం విచారకరమని ఆయన అన్నారు. ఏండ్లుగా పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని, పంపిణీ చేస్తున్న కోడిగుడ్ల కు బిల్లులు పెంచి అందించాలని అవసరమైన గ్యాస్‌ను సబ్సిడీ ద్వారా అందించి, రాజకీయ పార్టీల నాయకుల ఒత్తిడి లేకుండా కార్మికులను అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాధిక, సువర్ణ, లక్ష్మీ, గోపమ్మ, జయమ్మ, వనజా, తార, రమణ తదితరులు పాల్గొన్నారు.



ముదిరాజుల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి

- జిల్లా ఉపాధ్యక్షులు చిల్ల నిరంజన్ ముదిరాజ్

నవతెలంగాణ-దంతాలపల్లి



ముదిరాజుల ఆత్మగౌరవ సభకు మహబూబాద్ జిల్లాలోని 16 మండలాల్లోని అన్ని గ్రామాల ముదిరాజ్ సోదరులు తెలంగాణ మెపా రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అక్టోబర్ 8న పారేడ్ గ్రౌండ్ హైదరాబాద్ మైదానంలో సాయంత్రం 3:30లకు ప్రారంభం కానున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు చిల్ల నిరంజన్ ముదిరాజ్ తెలిపారు.

మంత్రి మహబూబ్ అలీని బహిష్కరించాలి

నవతెలంగాణ-బయ్యారం

ప్రభుత్వ ఉద్యోగి అయిన లంబాడి బిడ్డ బాబు నాయక్‌ను చంప పై కొట్టిన హోం మంత్రి మహముద్ అలీని వెంటనే మంత్రివర్గం నుంచి బహిష్కరించాలి, వారి పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని సేవాలాల్ సేన మహబూబాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రవి నాయక్ అన్నారు. శనివారం మండలంలోని సేవాలాల్ సేన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర హోం మంత్రి మహముద్ అలీ తన గన్ మెన్ అయినా లంబాడి బిడ్డ బాబు నాయక్ పై అకారణంగా ఒక ప్రభుత్వ ఉద్యోగి అని చూడకుండా ఆయన ఒక మంత్రి అని సోయి మర్చిపోయి బాబు నాయక్ పై చెంప పైన కొట్టడాన్ని సేవాలాల్ సేన తీవ్రంగా ఖండిస్తుందని, వెంటనే హోం మంత్రి మహమ్మద్ అలీని మంత్రివర్గం నుంచి బహిష్కరించి ఆయన పైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, ఈ సంఘటన పైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ స్పందించి ఇలాంటి వ్యక్తుల పైన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన నాయకులు బోడ వినోద్ నాయక్, భూక్య వినోద్ నాయక్, అజ్మీర కళ్యాణ్ నాయక్, బానోతు మంగీలాల్ నాయక్, చిరంజీవి నాయక్, భాస్కర్ నాయక్, రాజు నాయక్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర హోం మంత్రి మహముద్ అలీ ఒక కార్యక్రమంలో తన గన్ మెన్ అయినా లంబాడి బిడ్డ బాబు నాయక్ చెంప పైన కొట్టడాన్ని టీఎస్ టిటిఎఫ్ తీవ్రంగా ఖండిస్తుందని టీఎస్ టిటిఎఫ్ మండల ప్రెసిడెంట్ భావుసింగ్ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి. శ్రీనివాస్, బోడ భాస్కర్ నాయక్, కరణ్ సింగ్ నాయక్, మోహన్, శంకర్, భావుసింగ్, జితేందర్, బిక్కు, రామారావు, సురేష్, సక్రు, బిచ్చు, వసంత పాల్గొన్నారు.

కేటీఆర్ సభకు భారీ ఏర్పాట్లు

నవతెలంగాణ-తొర్రూరు

ఐటీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ నెల 9వ తేదీన పాలకుర్తి నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఆయన రాక సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నారు. కొడకండ్లలో మినీ టెక్స్ టైల్ పార్క్‌కు శంకుస్థాపన, పాలకుర్తిలో 17 కోట్ల 50 లక్షల వ్యయంతో నిర్మించనున్న 50 పడకల వైద్యశాలకు శంకుస్థాపనలు కెటిఆర్ చేతుల మీదుగా జరగనున్నాయి. ఇదే సందర్భంగా తొర్రూరులో 20వేల మందితో భారీగా బహిరంగ సభ నిర్వహించనున్నారు. అంతకు ముందు 12వేల మందితో తొర్రూరులో భారీగా బైకు ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించారు. ఈ మేరకు శనివారం మంత్రి, తొర్రూరులో గల ఖమ్మం హై వే రోడ్డు పక్కన, పాలకేంద్రం సమీప స్థలాన్ని కలెక్టర్ శశాంక్‌తో పరిశీలించారు. అలాగే తొర్రూరు, పెద్ద వంగర, రాయపర్తి మండలాల్లో ముఖ్య నేతలు, పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో మంత్రి సమీక్ష సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ 9వ తేదీన మంత్రి కేటీఆర్ రావడానికి అంగీకరించారు.

ఆయిల్ ఫామ్ తోటలు పెంపొందించాలి

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

కేసముద్రం మండల కేంద్రంలోని ఉప్పరపల్లి గ్రామంలో వ్యవసాయ పంట క్షేత్రంలో నిర్వహించిన అధిక సాంద్రతతో పంట సాగు విధానంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కృషి విజ్ఞాన కేంద్రం మల్యాల, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అధిక సాంద్రతలో పత్తి సాగు విధానము ద్వారా అధిక దిగుబడి పొందవచ్చునని వరంగలల్ రీజినల్ వ్యవసాయ పరిశోధన, వరంగల్ ప్రధాన శాస్త్రవేత్త పత్తి విభాగం డాక్టర్ జి.వీరన్న వివరించారు. సాధారణ పద్ధతిలో పత్తి వేసినప్పుడు ఎకరాకు 5000 నుండి 6 వేల మొక్కలు మాత్రమే వేసుకునే అవకాశం ఉందని పంట కాలము కూడా ఎక్కువగా ఉంటుందని వారు వివరించారు. అధిక సాంద్రత గల పద్ధతిలో పత్తి సాగు చేసినట్లయితే ఎకరాకు 20వేల మొక్కల నుంచి 25 వేల మొక్కలు వస్తాయని వారు వివరించారు అదేవిధంగా సాధారణ పద్ధతిలో పత్తిలో 6 నుంచి 8 క్వింటాల దిగుబడి వస్తే అధిక సాంద్రత విధానంలో సాగు చేసినట్లయితే ఎకరాకు 12 నుంచి 14 క్వింటాల దిగుబడి వస్తుందని వారు తెలిపారు. అదేవిధంగా ఏకకాలంలో పంట చేతికి రావడం వలన హార్వెస్టర్ విధానం ద్వారా కూడా పంటను ఏకకాలంలో హార్వెస్టింగ్ చేసుకోవచ్చని వారు వివరించారు. మల్యాల కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ మాలతి మాట్లాడుతూ ప్రస్తుతం మిరపలో వైరస్ తెగులు వ్యాపిస్తునందున మిరపలో తెగులు నివారణ చర్యల మీద పలు సూచనలు చేశారు. ప్రస్తుతము వరి, పత్తిలో పురుగుల, తెగుళ్ల నివారణ చర్ల గురించి వారు రైతులకు సలహాలు సూచనలు ఇచ్చారు. మహబూబాద్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులుచ ఇన్చార్జి జిల్లా వ్యవసాయ అధికారి ఎం.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మండలంలో కోతుల బాధ ఎక్కువగా ఉన్నందున రైతు సోదరులు కోతుల బాధలేని ఆయిల్ ఫామ్ పంటల వైపు దృష్టి మళ్లించాలని అదేవిధంగా మొక్కలకు డ్రిప్పు పరికరాలకు, అంతర పంటల సాగుకు, ఎరువులకు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తున్నందున రైతు సోదరులు మూస పద్ధతులను విడనాడి మంచి దిగుబడినిచ్చే ఆయిల్ ఫామ్ పంట వైపు మగ్గు చూపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కెవికె మల్యాల శాస్త్రవేత్తలు డాక్టర్ కిషోర్ కుమార్, డాక్టర్ క్రాంతి కుమార్, మండల వ్యవసాయ అధికారి, కేసముద్రం వెంకన్న, గ్రామ రైతు బంధు సమితి కోఆర్డినేటర్ సంకు శ్రీనివాస్ రెడ్డి, మండలంలోని వ్యవసాయ విస్తరణ అధికారులు, బి.సుమన్, ఎండి రహీం, డి.రాజేందర్, టి.మురళి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరల పంపిణీ

నవతెలంగాణ-ఇనుగుర్తి

ఆడబిడ్డల ఆత్మగౌరవం కోసమే బతుకమ్మ చీరలు సీఎం కేసీఆర్ పంపిణీ చేస్తున్నారని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ సతీమణి డాక్టర్ సీతామహాలక్ష్మి అన్నారు. ఇనుగుర్తి మండలం చిన్ననాగారం, మీట్య తండ గ్రామంలో బతుకమ్మ చీరలు, కేసీఆర్ స్పోర్ట్స్ కిడ్స్, పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ఆడబిడ్డల సంక్షేమ కోసం బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తుందని గత కొన్ని సంవత్సరాలుగా బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కసరబోయిన విజయ్ యాదవ్, ఆర్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ బాలాజీ, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు భీముడు నాయక్, ఎంపీటీసీ నెల్లికుదురు ఫోరం మండల అధ్యక్షులు బత్తిని అనిల్ గౌడ్, ఆత్మ డైరెక్టర్ మునిగంటి కుమార్, సర్పంచులు గాయపు జయపాల్ రెడ్డి, బానోత్ నరేష్, టిఆర్ఎస్ జిల్లా నాయకులు బానోత్ బాలు నాయక్, దాసరి ప్రకాష్, బైరు కొమురయ్య, వడ్డేపల్లి కొమురయ్య, సందీప్, ఉడుత అనిల్, వినయ్, బానోత్ రవి, జంగ వంశీ యాదవ్, కార్యదర్శులు వేద రాజేశ్వర్, లలిత, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు పథకాలు అందించాలి : సుధాకర్

నవతెలంగాణ-పెద్దవంగర

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అందించాలని బీజేపీ మండల అధ్యక్షుడు బొమ్మెరబోయిన సుధాకర్ యాదవ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలకు అర్హులైన వారిని ఎంపిక చేయాలన్నారు. కాంగ్రెస్ గొప్పగా చెప్పుతున్న హామీలన్నీ గ్యారెంటీ, వారంటీ లేని పథకాలని, ప్రజా సొమ్ము దోసుకొని, ప్రజలను ఇబ్బందులకు గురి చేయడమే తప్ప వాటివల్ల ఏమి ప్రయోజనం లేదన్నారు. బీజేపీ ఇస్తున్న హామీలు నిరుపేదలకు ఉపయోగపడే విదంగా ఉచిత విద్య, వైద్యం, న్యాయం అందరికీ చేరువయ్యే రీతిలో అమలు చేస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

చంద్రబాబు అరెస్ట్ ప్రతీకార రాజకీయాలకు పరాకాష్ట : బైన బిక్షపతి

చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు ఆంధ్రప్రదేశ్ ప్రతికార రాజకీయాలకు పరాకాష్ట అని టీడీపీ మండల అధ్యక్షుడు బైన బిక్షపతి అన్నారు. చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండిస్తూ, స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గానికి చెందిన ఎస్కే రాజు రఘునాథపల్లి నుండి సైకిల్ యాత్ర ప్రారంభించి, మండల పరిధిలోని అవుతాపురం మీదుగా ఆంధ్రప్రదేశ్ వరకు చేపట్టారు. కార్యక్రమంలో పాశం యాకయ్య, శనిగరం ఎల్లయ్య సోమయ్య పాల్గొన్నారు.